మహెలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Visakhapatnam,Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-6-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 130 పేజీలు: 12 వెల: 6.50


కాక్రోచ్ పార్టీకి పోటీగా 'ఇష్క్ కరో' పార్టీ

హెచ్-1బి వీసా ఫీజును రద్దుచేసిన బోస్టన్ కోర్టు

9లో

# విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఎన్నడూ చూడని విషాదం

## మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం, ఉద్యోగం: డి.సిఎం పవన్ కళ్యాణ్



మంగళవారం విశాఖలో మీడియాతో డి.సిఎం పవన్

**విశాఖపట్నం, జూన్9, ప్రభాతవార్త :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర పారిశ్రామిక ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందడం, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడడం రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించనున్నట్లు ప్రకటించారు.మంగళవారం ఉదయం ప్రమాదం జరిగిన స్టీల్ మెల్టింగ్ షాప్‌ను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. గాయపడిన వారి వైద్య ఖర్చులన్నింటినీ ప్లాంట్ యాజమాన్యమే భరిస్తుందని స్పష్టం చేశారు.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన శాశ్వత ఉద్యోగుల కుటుంబాలకు పదవీ విరమణ ప్రయోజనాల కింద సుమారు రూ.1.72 కోట్లు, >>4



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

## బాధితులను పూర్తిగా ఆదుకొంటాం

### మంత్రి లోకేష్ హామీ, విశాఖ చేరిన ముగ్గురు సభ్యుల కమిటీ

**విశాఖపట్నం, జూన్ 9 ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు..కేజిహెచ్ మార్చురీవద్ద మృతుల కుటుంబాలను, వివిధ ఆసుపత్రుల్లో >>4



మంగళవారం ఆర్టీజిఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రతి రోజు మంచినీటి శాంపిల్లు తీయాలి

రూరల్ అన్న క్యాంటీన్లు సమర్థంగా నిర్వహించాలి

ఆర్టీజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు

## ఆన్‌లైన్ ప్రభుత్వ సేవలకు ప్రత్యేక యాప్

**విజయవాడ,జూన్ 9, ప్రభాతవార్తప్రతినిధి:** మన మిత్ర ద్వారా ప్రభుత్వ సేవలన్నింటినీ ఆన్ లైన్‌లో వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని.. దీంతో పాటు ప్రత్యేకంగా ఓ యాప్ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్, క్షేత్ర స్థాయిలో వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షి ం చారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రభుత్వం అందించే అన్ని సేవలను ఆన్ లైన్ చేశాం. మన మిత్ర వాట్సాప్ ద్వారా ఆన్ లైన్లో ప్రభుత్వ సేవలను వినియోగించుకునేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి. ఇదే సందర్భంలో ఆన్ లైన్లో ప్రభుత్వ సేవలను వినియోగించుకునేలా యాప్ రూపొందించాలి. రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలి. అర్బన్ ప్రాంతాల్లో అన్న >>4

## నెహ్రూను దాటేసిన 'పుష్కర మోడీ'



### పన్నెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న ఎన్డీయే

### నేడు కేబినెట్ భేటీలో ప్రధానికి ఘనసత్కారం

**న్యూఢిల్లీ,జూన్ 9:** కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డీయే కూటమి 12 ఏళ్ల అధికారం పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బుధ, గురు వారాల్లో ఎన్డీయే పక్షాల కీలక భేటీ జరగనున్నది. 12 ఏళ్ల పూర్తైన సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకోవడంతోపాటు, భవిష్యత్‌లో ఎలా కలిసి ముందుకు వెళ్లాలి అనే అంశాలపై ఈ భేటీ జరగనుంది. ఇప్పటికే ఎన్డీయేకు చెందిన నేతలు సమావేశం కోసం ఢిల్లీ చేరుకున్నారు. ఇక గురువారం ప్రధాని మోడీ ఎన్డీయే పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంలతో కూడా భేటీ కానున్నారు. తమ పాలన ఉన్న రాష్ట్రాల్లో వికసిత్ భారత్ కోసం ఎలా పని చేయాలి, పశ్చిమాసియా సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలి వంటి అంశాలపై మోడీ వారితో చర్చించే అవకాశం ఉంది. ఎన్డీయే పాలనలోకి వచ్చి 12 ఏళ్లపూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధానిమోడీ సోషల్ మీడియాలో పోస్టుచేస్తూ 12 యేళ్లలో దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. దశాబ్దాలపాటు నిరాదరణకు గురైనవారికి అభివృద్ధి ఫలాలను చేరవేయడంపైనే తమ సర్కారు దృష్టిపెడుతుందన్నారు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలుచేపట్టి రెండేళ్లయిన నేపథ్యంలోసోమవారం ఆయన సోషల్‌మీడియాలో పోస్టుపెట్టారు. తమ ప్రభుత్వం తెచ్చిన ప్రత్యక్ష నగదు బదిలీ, స్వచ్ఛభారత్, పిఎం ఆవాస్‌యోజన ఆయుష్మాన్‌భారత్ వంటిపథకాలు ప్రత్యేకించి ప్రస్తావించారు. ప్రజలకు అవకాశాలు గౌరవం కల్పించడమే లక్ష్యంగా వాటిని >>4

## ఆక్వాకు అగ్రప్రాధాన్యం

### ఫీడ్ ధరలపై రైతులు, తయారీదారులు పరస్పర అంగీకారంతో ముందుకు రావాలి

### ఆక్వా విద్యుత్ కనెక్షన్లు యూనిట్‌కు రూ. 1.50 రాయితీ: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జూన్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆక్వాకల్చర్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రొయ్యల రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలోని మత్స్యశాఖ కమిషనర్ కార్యాలయంలో రొయ్యల రైతులు, ఫీడ్ తయారీ సంస్థలు, సముద్ర ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతిదారులు తదితర రంగ ప్రతినిధులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రొయ్యల ఫీడ్ ధరల పెరుగుదలపై రైతులు, పరిశ్రమ వర్గాలు తమ అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాయని మంత్రి తెలిపారు. ఫిష్‌మీల్, సోయాబీన్ తదితర ముడి పదార్థాల ధరలు పెరగడంతో ఉత్పత్తి వ్యయాలు అధికమయ్యాయని తయారీ సంస్థలు వివరించగా, ఇప్పటికే ఖర్చుల భారంపెరిగిన నేపథ్యంలో ధరల పెంపును నియంత్రించాలని రైతులు కోరినట్లు చెప్పారు. ఆక్వాకల్చర్ రంగ సమగ్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రైతులు, తయారీదారులు చర్చల ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి రావాలని ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. ఇరు వర్గాలు ఏకాభిప్రాయానికి వచ్చిన తర్వాత తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఫీడ్ ధరల నిర్ణయంలో శాస్త్రీయ విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమైనట్లు మంత్రి వెల్లడించారు. ముడి పదార్థాలధరలు, టోకు ధరలసూచీతో పాటు మార్కెట్ పరిస్థితులను పరిగణన లోకి తీసుకుని భవిష్యత్తులో పారదర్శక ధరల వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. ఆక్వాకల్చర్ రైతులకు విద్యుత్ రాయితీపై మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జూన్ 1 నుంచి అదనంగా 12 వేల ఆక్వాకల్చర్ విద్యుత్ కనెక్షన్లకు యూనిట్‌కు రూ.1.50 చొప్పున రాయితీ అందించే ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. ఉత్తర్వులు జారీ అయిన తర్వాత అర్హత కలిగిన అన్ని ఆక్వాకల్చర్ కనెక్షన్లు అవి చిన్న, పెద్ద ఫారాలు అయినా, ఆక్వా జోన్ లేదా నాన్‌ఆక్వా జోన్‌లో ఉన్నా ఈ పథకం పరిధిలోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందనితెలిపారు. మత్స్య, ఆక్వా కల్చర్ రంగాల్లో స్థిరమైన అభివృద్ధి, పోటీతత్వ సామర్థ్యాల పెంపు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పునరు ద్ఘాటించారు.

## నాలుగు రాజ్యసభ నామినేషన్లు సక్రమమే

### - రిటర్నింగ్ అధికారి వనితా రాణి

**విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎంపి ఎన్నికలకు సంబంధించి నలుగురు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు సక్రమంగా ఉండడంతో వాటిని ఆమోదించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి వెల్లడించారు.మంగళవారం అసెంబ్లీ కమిటీ హాల్లో రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరిగింది. రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా తెలుగుదేశం పార్టీ తరుపున చింతకాయల విజయ్, బాష్యం రామకృష్ణ, సానా సతీష్,జనసేన పార్టీ తరపున లింగమనేని రమేష్‌లు దాఖలు చేసిన నామినేషన్లను సమక్రమంగా ఉండడంతో పరిశీలన అనంతరం నలుగురు అభ్యర్దుల నామినేషన్లను ఆమోదించినట్టు ఆమె వెల్లడించారు. నాలుగు రాజ్యసభ స్థానాలకు నలుగురు అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికవుతారు. ఈ నామినేషన్ల పరిశీలనలో ఆయా అభ్యర్థుల తరుపున వారి ప్రతినిధులు పాల్గొన్నారు.



మంగళవారం ప్రధాని మోడీ ప్రభుత్వంపై పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

## పునరుత్పాదక ఇంధనంలో భారత్ టాప్

### 290 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో అమెరికాను దాటిన వైనం

### సౌరశక్తి, పవనశక్తిలో 3,4 స్థానాలు: కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

**తిరుపతి,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** పునరుత్పాదక ఇంధన రంగంలో 290 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో భారత్ అమెరికాను అధిగమించిందని, సౌరశక్తి పవనశక్తి రంగాల్లో ప్రపంచంలో వరుసగా మూడు, నాలుగో స్థానాల్లో భారత్ నిలిచిందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గత 12 సంవత్సరాల్లో ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చెందిందని, మౌలిక సదుపాయాల అభివృద్ధిద్వారా భారీ పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. గత 11 సంవత్సరాల్లో 60 వేల కిలో మీటర్లకు పైగా కొత్తరహదారులు, హైస్పీడ్ కారిడార్లు నిర్మించామని వెల్లడించారు. సెమీ కాన్ ఇండియా కార్యక్రమం ద్వారా 1.69 >>4



మంగళవారం కర్నూలులో రాస్తా రోకో చేస్తున్న వామపక్షాలు

## పెట్రోలు, డీజిల్ ధరల పెంపుపై కదంతొక్కిన వామపక్షాలు

### రాష్ట్ర వ్యాప్తంగా భారీ రాస్తారోకోలు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** పెట్రోల్, డీజిల్ గ్యాస్‌ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం పిలుపుమేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర రోకో నిర్వహించారు. పలు జిల్లాల్లో చేపట్టిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో ప్రజలపై అనేక భారాలు మోపిందని, తక్షణమే భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ రాణిగారితోట, నేతాజీవంతెన జంక్షన్ జాతీయరహదారిపై మంగళ వారం సిపిఎం, సిపిఐ, ఇతర >>4

## మౌలిక వసతుల కల్పనకు భారీ ప్రణాళికలు

### డ్రైనేజి వ్యవస్థ ఆధునీకరణకు రూ. 29 వేల కోట్లు

### ప్రజాధనం వృధాకానివ్వొద్దు: మంత్రి నారాయణ



మంగళవారం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ,జూన్9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో హడ్కో ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్ షాపులో భాగంగా తొలి రోజు వర్క్ షాపును పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పి.నారాయణ మాట్లాడుతూరాబోయే మూడేళ్లలో ప్రజల ప్రాథమిక అవసరాలైన ఐదు ప్రధాన అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన మంచినీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, వాడుక నీటి నిర్వహణ, అంతర్గత రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. హడ్కో దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా >>4

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కృతి

**భోపాల్,జూన్ 9:** రాజ్యసభ ఎన్నికలపై ఉత్కంఠ పెరుగుతోంది. ఈ నెల 18వ తేదీ జరిగే ఎన్నికల్లో గెలిస్తే రాజ్యసభలో మూడింటి రెండొంతుల మెజార్టీ సాధించే అవకాశం ఉండటంతో బిజెపి వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఇదే క్రమంలో మధ్యప్రదేశ్ నుంచి పోటీకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌ను ఓడించేందుకు ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తుండటంతో వారంతా బెంగళూరు క్యాంప్‌కు తరలివెళ్లారు. అయితే ఆ తర్వాత కూడా మీనాక్షి నటరాజన్‌కు షాక్ తప్పలేదు. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ సమర్పించిన నామినేషన్ అఫిడవిట్‌లో ఆమె తెలంగాణలో నమోదైన ఓ క్రిమినల్ కేసుకు సంబంధించిన సమాచారాన్ని దాచిపెట్టినట్లు నిర్ధారించి ఎన్నికల అధికారులు దాన్ని తిరస్కరించారు. నటరాజన్ అభ్యర్థిత్వాన్ని >>4

10-6Pg2exHMNWJQE.qxdo-pp:10-6Pg2exHMNWJQE.qxd 1/1/02 5:53 AM Page 1



## Format C-7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party : **TELUGU DESAM PARTY**
*Name of the Election : **BIENNIAL ELECTIONS TO COUNCIL OF STATES (RAJYA SABHA) 2026**
Name of State/UT: **ANDHRA PRADESH**

(1) Name of the Constituency - **Council of States (Rajya Sabha)**
Name of the candidate - **Vijay Chintakayala**

| Sl. No | | | |
|---|---|---|---|
| 1. | Criminal antecedents | | |
| | a. | Nature of the offences | 1. U/s Sec. 419, 469, 153(A) and 505(2), 120-B/ r/w.34 IPC and Sec.66-C of IT Act-2000.<br>Allegation is that there is a post in social media harming the reputation of a person.<br><br>2. U/S Sec. 66(C) IT Act 2000 and 465,469,471,153 (A), 505(2) r/w 120-B IPC<br>Allegation is that created a fake and morphed video and the same was circulated in social media and conspired to promote enmity between different groups on the basis of caste by spreading rumour/alarming news and there by create communal disharmony among the public.<br><br>3. U/S Sec. 324, 506 r/w, 34 IPC<br>Allegation is that the complainant lodged a report stating that in a village festival, the accused persons made altercation with De-facto complainant and beat him on 16th April, 2022.<br><br>4. U/S Sec. 188, 353, 153a, 505, 504, 269, 270 r/w, 34 IPC, 3 PA-1922, 3 EDA 1897, 51 (b) DMA-2005,30 PA-1861<br>Allegation is that while police officers were on bandobust duty, the accused persons conducted dharna on the road without following COVID norms and obstructed the police from discharging their duties by using insulting words and created fear to the public and disobeyed the orders promulgated by the police.<br><br>5. U/S Sec. 341, 186 r/w, 34 IPC<br>Allegation is that during municipal elections, the accused persons given loud slogans against distribution of cash in mobile dispensing unit by using loud speakers and obstructed the vehicle moments of Municipal Commissioner and Assistant Election Authority and thereby obstructed election related works.<br><br>6. U/S Sec. 448, 341, 509, 506 r/w, 109 IPC<br>Allegation is that the while De-Facto complainant was trying to erect YSRCP party flag on the top of their house, Rajana Harsha and others trespassed in to top of their house and restrained him and obstructed to not to launch the YSR flag and also scolded in filthy language and threatened him and his family with dire consequences. |
| | b | Case no. | 1. FIR No. 14/2022 of CCPS, CBCID Police Station, Mangalagiri, Guntur District<br>2. FIR No. 12/2022 of CCPS, CBCID Police Station, Mangalagiri, Guntur District.<br>3. FIR No. 81/2022, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural<br>4. FIR No. 293/2021, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhaptnam Rural.<br>5. FIR No. 83/2021, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural<br>6. FIR No. 528/2019, Narsipatnam Town Police Station, Visakhapatnam Rural. |
| | c | Name of the Court | Not Applicable |
| | d | Whether charges have been framed or not (Yes/No) | No |
| | e | Date of conviction, if any | Not Applicable |
| | f | Details of punishment undergone, if any | Not Applicable |
| | g | Any other information required to be given | NIL |
| 2. | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words) | | He has been actively involved in social service activities and has been great supporter of the marginalized sections of the society. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | No other suitable candidate was available. |

(2) Name of the Constituency- **Council of States (Rajya Sabha)**
Name of the candidate- **Chintakayala Vijay** and so on

* In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

**Signature of office bearer of the Political Party**
**Name and designation**
**P. Ashok Babu**
**State General Secretary, TDP**

## 18, 19 తేదీల్లో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ సమీక్షలు

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రజా రంగ సంస్థల కమిటీ(సిపియు) సమావేశాలు 18,19 తేదీలలో అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యాలయ కమిటీ హాల్-1లో నిర్వహించనున్నట్లు శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సమావేశంలో సంబంధిత అథారిటీలు, కార్పొరేషన్ల స్థాపన లక్ష్యాలు, ఆర్థిక పరిస్థితి, ఆస్తులు-అప్పులు, సంస్థల కార్యకలాపాలు, సాధించిన విజయాలు, సిబ్బంది వివరాలు, ఖాళీలు, రోస్టర్ అమలు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రైవేట్ భాగస్వామ్య విధానాలు, అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ, ఖాతాల నిర్వహణ, ఆడిట్ అభ్యంతరాల పరిష్కారం, పనితీరు, సామర్థ్య పెంపు చర్యలు, ఈఆఫీస్ అమలు పరిస్థితులపై కూడా కమిటీ పరిశీలన చేయనుంది. 18న వ్యవసాయం, పట్టు పరిశ్రమ, సహకార రంగం, రైతు సంక్షేమం, పశుసంవర్ధక, మత్స్య, వెటర్నరీ, సామాజిక సంక్షేమ రంగాలకు సంబంధించిన సంస్థలను సమీక్షించనున్నారు. వీటిలో ఎపి స్టేట్ సీడ్స్ సర్టిఫికేషన్ ఏజెన్సీ, రైతు సాధికార సంస్థ, స్టేట్ అగ్రికల్చర్ మేనేజ్‌మెంట్ అండ్ ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, ఎపి స్టేట్ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్, మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఎపి స్టేట్ ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్, ఎపి వెటర్నరీ కౌన్సిల్, ఎపి పారా వెటర్నరీ అండ్ అలైడ్ కౌన్సిల్ వంటి సంస్థలు ఉన్నాయి. 19న ఎపి కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్, ఎంజెపి ఎపిబిబిసిడబ్ల్యూ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఎపి స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్, ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపి మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆర్థిక, పరిపాలనా అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు.

## Format C-1

(for candidate to publish in Newspaper, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & ORS. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **VIJAY CHINTAKAYALA &**
D. No.14-40/2, Velama Veedhi, Narsipatnam, Anakapalli District, Andhra Pradesh - 531116.
Name of the political party : **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent" here)
Name of the Election: **ELECTION TO THE COUNCIL OF STATES (RAJYA SABHA)**
* Name of the constituency: **ANDHRA PRADESH (STATE)**

I **VIJAY CHINTAKAYALA** (name of candidate), a candidate for the above-mentioned election; declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal cases**

| Sl. No | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | FIR No. 14/2022 of CCPS, CBCID Police Station, Mangalgiri, Guntur District, AP Dated. 01-10-2022 | The FIR is under investigation | U/S Sec. 419, 469, 153(A) and 505(2), 120-B/ r/w.34 IPC and Sec.66-C of IT Act-2000 & Allegation is that there is a post in social media harming the reputation of Wife of Smt. Y.S.Bharathi Reddy, w/o Jagan Mohan Reddy. |
| 2 | NOT APPLICABLE | FIR No.12/2022 of CCPS, CBCID Police Station, Mangalagiri, Guntur District, AP Dated. 05-09-2022 | The FIR is under the stage of investigation | U/S Sec. 66(C) IT Act 2000 and 465, 469, 471, 153(A), 505(2) r/w 120-B IPC & Allegation is that created a fake and morphed video of Shri Kuruva Gorantla Madhav and the same was circulated in social media and conspired to promote enmity between different groups on the basis of caste by spreading rumour / alarming news and there by create communai disharmony among the public. |
| 3 | NOT APPLICABLE | FIR No. 81/2022, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural. Dated. 17-04-2022 | The FIR is under investigation | U/S Sec. 324, 506 r/w, 34 IPC & Allegation is that the complainant lodged a report stating that in a village festival, the accused persons made altercation with De-facto complainant and bet him on 16th April, 2022. |
| 4 | NOT APPLICABLE | FIR No. 293/2021, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural Dated. 24-11-2021 | The FIR is under investigation | U/S Sec. 188, 353, 153a, 505, 504, 269, 270 r/w, 34 IPC, 3 PA-1922, 3 EDA 1897, 51 (b) DMA-2005,30 PA-1861 & Allegation is that while police officers were on bandobust duty, the accused persons conducted dharna on the road without following covid norms and obstructed the police from discharging their duties by using insulting words and created fear to the public and disobeyed the orders promulgated by the police. |
| 5 | NOT APPLICABLE | FIR No. 83/2021, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural Dated. 07-03-2021 | The FIR is under investigation | U/S Sec. 341, 186 r/w, 34 IPC & Allegation is that during municipal elections, the accused persons given loud slogans against distribution of cash in MDU Rice vehicles by using loud speakers and obstructed the vehicle moments of Municipal Commissioner and Assistant Election Authority and thereby obstructed election related works. |
| 6 | NOT APPLICABLE | FIR No. 528/2019, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural. Dated. 12-12-2019 | The FIR is under investigation | U/S Sec. 448, 341, 509, 506 r/w, 109 IPC & Allegation is that the while De-Facto complainant was trying to erect YSRCP party flag on the top of their house, Rajana Harsha and others trespassed in to top of their house and restrained him and obstructed to not to launch the YSR flag and also scolded in filthy language and threatened him and his family with dire consequences. |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of court & date (s) of orders (s) | Description of offence (s) & punishment imposed | | Maximum Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

- In the case of election to Council of States or election to Legislative Councils by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- Vijay Chintakayala**

## Format C-2

**(for political party to publish website, newspapers, TV)**

**Declaration about criminal antecedents of candidates set up by the party**

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **BIENNIAL ELECTIONS TO COUNCIL OF STATES (RAJYA SABHA) 2026**

Name of State/ UT : **ANDHRA PRADESH**

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| **Sl. No** | **Name of constituency** | **Name of candidate** | **(A) Pending criminal cases** | | **(B) Details about cases of conviction for criminal offences** | | |
| | Council of States (Rajya Sabha) | Vijay Chintakayala | Name of Court, case No. & status of the case(s) | Section of the Acts concerned & brief description of offence(s) | Name of Court & date (s) of order(s) | Description of offence (s) & punishment imposed | **Maximum Punishment Imposed.** |
| 1 | Council of States (Rajya Sabha) | Vijay Chintakayala | FIR No. 14/2022 of CCPS, CBCID Police Station, Mangalagiri, Guntur District Chargesheet not filed. | U/s Sec. 419, 469, 153(A) and 505(2), 120-B/ r/w.34 IPC and Sec.66-C of IT Act-2000. Allegation is that there is a post in social media harming the reputation of a person. | Not Applicable | Not Applicable | Not Applicable |
| 2 | | | FIR No. 12/2022 of CCPS, CBCID Police Station, Mangalagiri, Guntur District. Chargesheet not filed | U/S Sec. 66(C) IT Act 2000 and 465,469,471,153 (A), 505(2) r/w 120-B IPC Allegation is that created a fake and morphed video and the same was circulated in social media and conspired to promote enmity between different groups on the basis of caste by spreading rumour /alarming news and there by create communal disharmony among the public. | | | |
| 3 | | | FIR No. 81/2022, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural Chargesheet not filed | U/S Sec. 324, 506 r/w, 34 IPC Allegation is that the complainant lodged a report stating that in a village festival, the accused persons made altercation with De-facto complainant and beat him on 16th April, 2022. | | | |
| 4 | | | FIR No. 293/2021, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhaptnam Rural. Chargesheet not filed | U/S Sec. 188, 353, 153a, 505, 504, 269, 270 r/w, 34 IPC, 3 PA-1922, 3 EDA 1897, 51 (b) DMA-2005,30 PA-1861 Allegation is that while police officers were on bandobust duty, the accused persons conducted dharna on the road without following COVID norms and obstructed the police from discharging their duties by using insulting words and created fear to the public and disobeyed the orders promulgated by the police. | | | |
| 5 | | | FIR No. 83/2021, Narsipatnam Town Police Station, Narsipatnam, Visakhapatnam Rural Chargesheet not filed | U/S Sec. 341, 186 r/w, 34 IPC Allegation is that during municipal elections, the accused persons given loud slogans against distribution of cash in mobile dispensing unit by using loud speakers and obstructed the vehicle moments of Municipal Commissioner and Assistant Election Authority and thereby obstructed election related works. | | | |
| 6 | | | FIR No. 528/2019, Narsipatnam Town Police Station, Visakhapatnam Rural. Charge sheet not filed | U/S Sec. 448, 341, 509, 506 r/w, 109 IPC Allegation is that the while De-Facto complainant was trying to erect YSRCP party flag on the top of their house, Rajana Harsha and others trespassed in to top of their house and restrained him and obstructed to not to launch the YSR flag and also scolded in filthy language and threatened him and his family with dire consequences. | | | |

**Signature of office bearer of the Political Party**
**Name and designation**
**P. Ashok Babu**
**State General Secretary, TDP**

## పారిశ్రామిక వికాసమే కీలక దిశ... విధ్వంసానికి స్వస్తి, విశ్వవిఖ్యాతమవుతున్న ఎపి ఖ్యాతి

**● రాష్ట్రానికి వరదలా పెట్టుబడులు ● చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎంఓయూల ఛేజింగ్. ● రెండేళ్లలో పెట్టుబడులు పెట్టడానికి 800 కంపెనీల ఆసక్తి ● పెట్టుబడుల సాకారానికి నిత్యం కేంద్రంతో సంప్రదింపులు ● ఎంఓయూల అమలుకు నోడల్ అధికారులు ● ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో మారుతోన్న ఎపి ముఖ చిత్రం ● ఎంఒయుల అమలును పర్యవేక్షిస్తోన్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్**

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. రెండేళ్లల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానంలో తన స్టైల్ మార్చారు. గతానికి భిన్నంగా వెళ్లడం మొదలు పెట్టారు. 201419 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభించింది. ఆ స్పీడుతోనే నాడు కొన్ని కీలక పెట్టుబడులు తెచ్చింది. కియా కార్ల కంపెనీని తెచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా.. ప్రత్యేకించి పెనుకొండ ప్రాంతం రూపు రేఖలు మార్చింది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. దీంట్లో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ స్థాయిలో ఎంఓయూలు కుదుర్చు కున్నారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 800 కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచాయి. ప్రస్తుతం రెండేళ్ల కాలంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ఆసక్తి కనబరిస్తే.. వీటి ద్వారా సుమారు 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. వీటిల్లో రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఒయూల ద్వారానే వస్తున్నాయి.

**రికార్డు స్థాయిలో పెట్టుబడులు... పర్ఫెక్ట్ మానిటరింగ్:** 'ఆంధ్రప్రదేశ్ ఈజ్ బ్యాక్' అనే నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగు తోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం వైపు చూడటానికే భయపడి, పెట్టుబడులు వెనక్కి తీసుకుని పారిపోయిన కంపెనీలు నేడు ఏపీ వైపు క్యూ కడుతున్నాయి. ఎంఓయూలు కుదుర్చు కోవడం, ఆ తర్వాత వాటిని పక్కన పెట్టేయడమనేది గతంలో జరిగిన వ్యవహారం. ఆ విధానానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంఓయూల విష యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కుదు ర్చుకున్న ఎంఓయూలను నిరంతరం మానిటర్ చేసేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా... కుదిరిన ప్రతి ఒప్పందాన్ని నిరంతరం పర్య వేక్షిస్తూ, కంపెనీలు క్షేత్రస్థాయిలోకి వచ్చేలా ప్రభుత్వం చేస్తున్న ఛేజింగ్ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో ఏపీ దేశానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. ఫలితంగానే దేశానికి వచ్చిన ఎఫ్‌డిఐల్లో 25.3శాతం ఎఫ్‌డిఐలు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. పెట్టుబడుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం అధికారులకు ప్రత్యేకంగా అప్పగించింది. ఎంఓయూల అమలుకు మూడు రీజి యన్లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియ మించడంతో పాటు, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించారు. ఎంఓయూల విషయం లో దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా ఛేజింగ్ చేస్తుండడం వల్లే వల్లే అతి తక్కువ కాలంలోనే కంపెనీలు సాకారమవుతున్నాయి.

## సమాజ మార్పుకు విద్యే ఆయుధం

**● విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సభలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్**



**నెల్లూరు(వైద్యం), జూన్ 9 ప్రభాత వార్త:** ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించ గల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని నెల్సన్ మండేలా చెప్పిన సందేశాన్ని గుర్తుచేస్తూ, విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యా లయాల ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. మంగళవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్‌లకు విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన గౌరవ డాక్టరేట్లపై అభినందనలు తెలిపారు. అలాగే డిగ్రీలు, పీజీ పట్టాలు, పీహెచ్‌డీలు, స్వర్ణ పతకాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం గత పదిహేడు సంవత్సరాలుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ ప్రశంసించారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం పెరుగుతోందని పేర్కొన్న గవర్నర్, ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్ (RACPC), డోర్ నెం.26-1-52, కన్నవారి తోట, గుంటూరు-522004.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీతల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీమతి తమతం విమల కుమారి, భర్త: తమతం ఏడుకొండలు, ఫ్లాట్ నెం.B-207, టెంపుల్ ట్రీ పార్క్, అంకిరెడ్డిపాలెం రోడ్, చల్లవారిపాలెం గ్రామం, నల్లపాడు, గుంటూరు-522005. 2) శ్రీ తమతం ఏడుకొండలు (సహ-ఋణగ్రహీత హోమ్ లోన్ అకౌంట్ కొరకు మాత్రమే), తండ్రి: సుబ్బారావు, ఫ్లాట్ నెం.B-207, టెంపుల్ ట్రీ పార్క్, అంకిరెడ్డిపాలెం రోడ్, చల్లవారిపాలెం గ్రామం, నల్లపాడు, గుంటూరు-522005.

NPA అకౌంట్ నెంలు: 1) హోమ్ లోన్ అకౌంట్ నెం.38041147332 & 2) హోమ్ టాప్ అప్ లోన్ అకౌంట్ నెం. 41785744699

(II) బకాయి మొత్తం : తేది.29.05.2026 నాటికి రూ.34,09,367/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల తొమ్మిది వేల మూడు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి వాటితో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది : 29.05.2026 NPA తేది : 28.05.2026

**తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు**

శ్రీమతి తమతం విమల కుమారి, భర్త: తమతం ఏడుకొండలు గారికి చెందిన ఆస్తి:

షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, చల్లావారిపాలెం గ్రామ పంచాయతీ పరిధి, అంకిరెడ్డిపాలెం గ్రామ డి నెం.37/B, రెవెన్యూ సబ్-డివిజన్ ప్రకారం అంకిరెడ్డిపాలెం గ్రామ డి నెం.37/B1 నందు విస్తీర్ణం ఎ. 1.76 సెంట్లులోని విస్తీర్ణం 4774.38 చ॥గ॥లు లేదా 3991.85 చ॥మీ॥ల స్థలం మరియు టెంపుల్ ట్రీ పార్క్ పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ కలదు. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: వణుకూరి చిన్న సుబ్బారెడ్డి గారికి చెందిన భూమి, పడమర: నల్లపాడు నుండి అంకిరెడ్డిపాలెం వెళ్ళు మెయిన్ రోడ్డు, ఉత్తరం: వణుకూరి రామిరెడ్డి గారికి చెందిన భూమి.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 4774.38 చ॥గ॥లు లేదా 3991.85 చ॥మీ॥ల స్థలం, దీనిలో షెడ్యూల్-బి: పైన పేర్కొన్న ఎ-షెడ్యూల్ ఆస్తిలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 44.73 చ॥గ॥లు లేదా 37.39 చ॥మీ॥లు స్థలం, "టెంపుల్ ట్రీ పార్క్" బి-బ్లాక్ యొక్క మొదటి అంతస్తులోని ఏరియా 1125 చ॥అ॥లు (ప్లింత్ ఏరియా 843.75 చ॥అ॥లు + కామన్ ఏరియా హక్కులు 281.25 చ॥అ॥లు)తో ఫ్లాట నెం.B-207 ఇందులో సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా ఈజిమెంట్స్ యొక్క హక్కులు మరియు పైన పేర్కొన్న స్థల వాటాకు కేటాయించబడిన స్టిల్ట్ ఫ్లోర్ లో ఒక కార్ పార్కింగ్ స్థలం కలదు. ఫ్లాట్ హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఖాళీ స్థలం, దక్షిణం: గ్రౌండ్‌లోని ఖాళీ స్థలం, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: గ్రౌండ్‌లోని ఖాళీ స్థలం మరియు లిఫ్ట్.

(తేది.31.10.2018 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7519/2018 ప్రకారం)

పైన చెప్పబడిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పట్టాభిపురం బ్రాంచ్ (10279), గుంటూరు వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలనుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున/ ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 29.05.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**పంచాయతీరాజ్ శాఖ**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

నెం.07/టి1/2026-27, నిట్ నెం. 26 నుండి 32, తేది: 01.06.2026

గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గములలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం బేసిక్ గ్రాంట్ క్రింద మరియు యం.పి.లాడ్స్ (యం.పి.ఆర్.యస్) శ్రీ అయోధ్య రామిరెడ్డి గారి నిధులు క్రింద మంజూరైన "7" (ఏడు) పనులకు అంచనా విలువ: రూ.42.50 లక్షలకు టెండర్లు తేది: 07.06.2026 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి..

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (పి.ఆర్) పి.ఐ.యు డివిజన్, గుంటూరు.

DIPR.NO. 20579/CL/ADVT/1/1/2022-23 తేది: 09.06.2026



VIJAYAWADA MUNICIPAL CORPORATION
**'E' Procurement Notice No.11/VMC/CDB/2026-27, Dt.09-06-2026**

Roads, Drain, repairs, maintenance works, Toilets, Street Light Maintenance,15th FCG works, Selection of Agency / Firm for Providing Voice Conference, SMS, Bulk WhatsApp and Voice Conference Broadcast Services to Vijayawada Municipal Corporation (Offline Tender) (Total 160 works)-Est. Amount Rs.2668.64 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER



**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం**
ఫారము నెం.VII

[చట్టం నెం.30/2013 లోని సెక్షన్ 19(1) మరియు రూలు 25(1)ప్రకారం]

**రూఢి ప్రకటన**

ఆర్.సి.నెం. 01/2026-సి.ఆర్.డి.ఎ.(అడ్మిన్.) తేది: 08.06.2026

క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాక గ్రామములో గల **0.65 ఎకరముల భూమి** ప్రజాహిత కార్యక్రమాల నిమిత్తం అనగా **"అమరావతి రాజధాని నగర ప్రాజెక్ట్ లో భాగముగా - E3 (సీడ్ ఆక్సెస్) రోడ్డు నిర్మాణం నిమిత్తము"** అవసరమని, గుంటూరు జిల్లా కలెక్టరు గారు భావించుచున్నందున, సదరు భూముల యందు ఆసక్తి గల వ్యక్తులు అభ్యంతరములను దాఖలు చేసినందున చట్టం 30/2013 లోని సెక్షన్ 15 ప్రకారము విచారణ మీదట మరియు ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, రాయపూడి వారు భూసేకరణకు అవసరమగు పైకమును జమ చేసి యున్నందున సంతృప్తి చెందినవారై గుంటూరు జిల్లా కలెక్టరు గారు చట్టం 30/2013 లోని సెక్షన్ 19(1) ప్రకారము ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

**రూఢి ప్రకటన**

దిగువ షెడ్యూలులో పేర్కొనిన **0.65 ఎకరముల భూమి**, చట్టం 30/2013 (కేంద్ర చట్టం) లోని సెక్షన్ 19(1) ప్రకారము ప్రజాహిత కార్యక్రమాలకు అనగా **"అమరావతి రాజధాని నగర ప్రాజెక్ట్ లో భాగముగా - E3 (సీడ్ ఆక్సెస్) రోడ్డు నిర్మాణం నిమిత్తము"** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, రాయపూడి వారు ఏర్పాటు చేయుటకు అవసరమని గుంటూరు జిల్లా కలెక్టరు గారు ధ్రువీకరించు చున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: గుంటూరు మండలము: తాడేపల్లి గ్రామము : పెనుమాక

| క్ర. సం | సర్వే నెం. | మొత్తము విస్తీర్ణము (ఎ.లలో) | సేకరించ వలసిన విస్తీర్ణము (ఎ.లలో) | వర్గీ కరణ | ఆసక్తి గల వ్యక్తుల పేర్లు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు / కట్టడ ములు / పంటలు మొదల గునవి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 39-2సి | 0.65 | 0.65 | మెట్ట | చోడిశెట్టి నిర్మలత, W/o మన్మథరావు | 21 | 39-2 (భాగము) | 39-2 (భాగము) | 39-2 (భాగము) | - |
| | మొత్తం | | 0.65 | | | | | | | |

స్పెషల్ డిప్యూటీ కలెక్టరు మరియు భూసేకరణ అధికారి, పెనుమాక వారి కార్యాలయము నందు సదరు భూముల ప్లాను ఉంచినందున పనిదినములలో కార్యాలయ వేళలందు పరిశీలించుకొనవచ్చును.

సదరు భూసేకరణ వలన ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబములు మరియు ప్రాజెక్టు వలన ప్రభావితము కాగల కుటుంబములు **ఏమియూ లేవు.**

ప్రాజెక్ట్ నిర్మాణ దశలో అవసరమైన భాగములో గనులు మరియు ఖనిజములు త్రవ్వుట, తొలగించుట, వినియోగించుట తప్ప భూసేకరణ షెడ్యూలు లో మిగిలిన భూములలో ఉన్న బొగ్గు గనులు, యినుప రాయి, పలకరాయి లేదా యితర ఖనిజములు అవసరము లేదు.

ప్రదేశం: గుంటూరు సం/- CM. సాయికాంత్ వర్మ, I.A.S.
తేది: 08.06.2026 జిల్లా కలెక్టర్, గుంటూరు

10-6pg7exHMNWJQE.qxd/p:10-6pg7exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1





దగ్ధమవుతున్న లారీలు

# ఘోర రోడ్డు ప్రమాదం

## డ్రైవర్ సజీవ దహనం

## అనంతపురం జిల్లా జాజరకల్లు టోల్ ప్లాజా వద్ద ఘటన

**డి.హీరేహాళ్, జూన్ 9 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా డి.హిరేహాళ్ మండలం జాజరకల్లు టోల్ ప్లాజా వద్ద 150 ఎ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో రెండు లారీలు పూర్తిగా దగ్ధమైన లారీ డ్రైవర్ సజీవ దహనమైన సంఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ బొమ్మనహాల్ ఎస్.ఐ. నబీ రసూల్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటన విషయమై సిఐ అందించిన వివరాల మేరకు ఈ ఘటనలో కంకర్ లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ దీక్షిత్ (32) మంటల్లో చిక్కుకుని సజీవ దహనం కాగా సిమెంట్ ట్యాంకర్ లారీ డ్రైవర్ ముత్తురాజ్ స్వల్ప గాయాలతో బయట పడ్డాడని సిఐ చెప్పారు. కర్ణాటక చిత్రదుర్గం నుండి బళ్లారి సమీపంలోని జిందాల్ పరిశ్రమకు కంకరతో వెళుతున్న లారీ, జిందాల్ నుండి బెంగళూరుకు సిమెంట్ ట్యాంకర్‌తో వెళ్తున్న లారీ డీజిల్ ట్యాంకును కంకర్ లారీ ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుందని సిఐ తెలిపారు. ప్రత్యక్ష సాక్షులు అందించిన కథనం మేరకు కంకర్ లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ నిద్దుర మత్తులో రాంగ్ రూట్‌లో వెళ్లి ఎదురుగా వస్తున్న సిమెంట్ ట్యాంకర్ లారీ డీజిల్ ట్యాంకును గుద్దడంతో ట్యాంకు పగిలి మంటలు చోటుచేసుకున్నాయని తెలిపారు.

ఈ ప్రమాదాన్ని గమనించిన సిమెంట్ ట్యాంకర్ లారీ డ్రైవర్ అప్రమత్తమై లారీ ఆపి దిగి పరిగెత్త డంతో ప్రాణాపాయంతప్పి స్వల్పగాయాలతో బయటపడడం జరిగిందని మంటల్లో సజీవదహనమైన మరణించిన లారీ డ్రైవర్‌కు భార్య, కూతురు ఉన్నారని సిఐ వివరించారు. కంకర్‌లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో లారీని నడపడమే ప్రమాదానికి కారణమైందని మంటల్లో సజీవ దహన మైన లారీ డ్రైవర్ కర్ణాటక హిరియూరు సమీపంలోని గౌడనహళ్లికి చెందినవ్యక్తని సిఐ చెప్పారు. రాయదుర్గం, బళ్లారి అగ్నిమా పక దళాలు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కృతి

>> రద్దు చేయాలని కోరుతూ బిజెపి నాయకులు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయడంతో ఆ మేరకు ఇసి అధికారులు వెంటనే నిర్ణయం తీసేసుకున్నారు. కాంగ్రెస్ ఈ అభ్యంతరాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అది నిరాధారమైనదని పేర్కొంది. నటరాజన్ ఎలాంటి క్రిమినల్ కేసును ఎదుర్కోవడం లేదని, అందువల్ల బిజెపి పేర్కొన్న విషయాన్ని వెల్లడించాల్సిన అవసరం ఆమెకు లేదని ప్రతిపక్ష నాయకుడు ఉమాంగ్ సింఘర్, ఇతర పార్టీ నాయకులు స్పష్టం చేశారు. తెలంగాణ విషయం కేవలం ఒక కోర్టు నోటీసుకు మాత్రమే సంబంధించింది కానీ, అధికారికంగా నమోదైన క్రిమినల్ కేసుకు కాదని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఇసి మార్గదర్శకాల ప్రకారం, అభ్యర్థులు అధికారికంగా నమోదై, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను మాత్రమే వెల్లడించాలి కానీ, సాధారణ న్యాయపరమైన నోటీసులను కాదని ఆ పార్టీ వాదిస్తోంది.

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**విజయవాడ జూన్ 9, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళుతున్నారు. జూన్ 10,11వ తేదీల్లో సిఎం ఢిల్లీలో ఉండనున్నారు. 10వ తేదీ బుధవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి సిఎం చంద్రబాబు హాజరవుతారు. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి రాత్రి 9.00 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు పాల్గొంటారు. 11వ తేదీ గురువారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఉదయం 9.15 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సీఎం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీనుంచి రాత్రి 9.00 గం.కు అమరావతి చేరుకుంటారు.

# భారీ ప్రణాళికలు

>> చేపట్టిన అర్బన్ ఇన్వెస్ట్‌మెంట్ విండ్లో వర్క్ షాపు వల్ల పట్టణ ప్రాంతాల అభివృద్ధికి హడ్కో అందిస్తున్న సాంకేతిక, ఆర్థిక మార్గదర్శకాలు ఎంతో దోహదపడతాయన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ అందించేందుకు రూ.17,394 కోట్ల అంచనాతో ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అమృత్ 1.0, అమృత్ 2.0, పథకాల ద్వారా ఇప్పటికే రూ.12,395 కోట్ల విలువైన పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కచ్చా డ్రైన్లను శాశ్వత డ్రైన్లుగా మార్చేందుకు దాదాపు రూ. 29,000 కోట్లు అవసరమవుతాయని తెలిపారు. జనసాంద్రత ఆధారంగా హై, మీడియం,లో డెన్సిటీ ప్రాంతాలుగా విభజించి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో హై, మీడియం డెన్సిటీ ప్రాంతాల్లో డ్రైనేజీ పనులను రూ.9,000 కోట్లతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అర్బన్ క్లియరెన్స్ ఫండ్‌లో రాష్ట్రానికి లభించే రూ.3,600 కోట్లతో పాటు, రాష్ట్ర వాటాగా రూ.10,800 కోట్లను హడ్కో మరియు ఇతర బ్యాంకుల ద్వారా సమీకరించేందుకు 72 మున్సిపాలిటీలకు రీపేమెంట్ సామర్థ్యం ఉందన్నారు. మిగిలిన మున్సిపాలిటీల్లో రూ.5,000 కోట్ల విలువైన పనులను యాన్యుటీ మోడల్‌ద్వారా చేపట్టేందుకు ఆర్థిక శాఖఅనుమతి లభించినట్లు వెల్లడించారు.ప్రజాప్రతినిధుల ఒత్తిళ్ల కారణంగాఅవసరం లేకుండా మంచి రోడ్లు, డ్రైన్లను తొలగించి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని ఇంజనీర్లు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. నిజంగా అవసరమైన ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్లు పట్టణాల్లోని డ్రైన్లలో పూడికతీత (సిల్ట్ క్లియరెన్స్) పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.



మంగళవారం విశాఖలోని ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# ఎన్నడూ చూడని విషాదం

>> కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాలకు రూ.45.75 లక్షలు అందజేస్తామని వెల్లడించారు. బాధిత కుటుంబాల పిల్లల విద్యాభ్యాసం నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.ప్రమాదంపై సమగ్ర విచారణ కోసం బొకరో స్టీల్ ప్లాంట్ కు చెందిన త్రిసభ్య కమిటీని నియమించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో జరిగిన లోపాలు, సాంకేతిక సమస్యలు వంటి అంశాలను అన్ని కోణాల్లో పరిశీలించి కమిటీ నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. ఆ నివేదిక ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు సక్రమంగా పాటించడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారని తెలిపారు. పాత యంత్రాలు, దశాబ్దాల నాటి పరికరాలను ఆధునీకరించకుండా వినియోగించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కార్మికులు ఆరోపించారని చెప్పారు."నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం గత 36 ఏళ్ల స్టీల్ ప్లాంట్ చరిత్రలో ద్రవ ఉక్కును మోసుకెళ్లే ల్యాడిల్ బకెట్ ఈ స్థాయిలో పేలిపోయి ఇంత మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఎప్పుడూ జరగలేదు. గతంలో కొన్ని చిన్నపాటి ప్రమాదాలు జరిగినా, ఈ తరహా పేలుడు ఇదే మొదటిసారి" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. చైనా, ఫ్రాన్స్ వంటి దేశాల్లో కూడా పారిశ్రామిక ప్రమాదాలు జరిగినప్పటికీ, ఈ స్థాయిలో ద్రవ ఉక్కు ల్యాడిల్ పేలిన ఘటనలు అరుదుగా నమోదయ్యాయని తెలిపారు.మృతుల కుటుంబాలకు మరో కీలక భరోసా ఇస్తూ, ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ క్వార్టర్లలో నివసిస్తున్న కుటుంబాలు ఉద్యోగి పదవీ విరమణ వయస్సు వచ్చే వరకు అదే నివాసంలో కొనసాగవచ్చని చెప్పారు. టౌన్‌షిప్ వెలుపల అద్దె ఇళ్లలో ఉంటున్న బాధిత కుటుంబాలు కోరుకుంటే వారికి ప్లాంట్ క్వార్టర్లను కేటాయించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు.స్టీల్ ప్లాంట్‌లో నెలకొన్న కార్మిక సమస్యలు, యాజమాన్య లోపాలు, భద్రతా ప్రమాణాల అమలుపై త్వరలోనే కార్మిక సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికుల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయమని ఆయన స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ విశాఖపట్నంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ ను సందర్శించి ప్రమాదంలో గాయపడిన కార్మికులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మరోసారి హామీ ఇచ్చారు.



మంగళవారం విశాఖలోని ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న మంత్రి లోకేష్

# బాధితులను పూర్తిగా ఆదుకొంటాం

>> చికిత్స పొందుతోన్న బాధితులను ఆయన మంగళవారం పరామర్శించారు.అనంతరం స్టీల్ ప్లాంట్‌లో ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.అనంతరం మంత్రి నారా లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించిందన్నారు. ఘటన జరిగిన కొద్ది సేపటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సమాచారం అందించడంతో పాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రకటించిన రూ.25 లక్షల ఆర్థిక సాయాన్ని త్వరితగతిన అందించే చర్యలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన కారణాలను నిర్ధారించేందుకు నిపుణుల కమిటీ సమగ్ర విచారణ నిర్వహిస్తోందని, కమిటీ నివేదిక వచ్చిన తర్వాతే తుది నిర్ణయాలు, వ్యాఖ్యలు చేయడం సముచితమని చెప్పారు. ప్రతి ఘటనను ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్నతస్థాయిలో సమీక్షి స్తున్నామని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మరింత బలోపేతం చేసి, గత వైభవాన్ని తిరిగి తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ అన్నారు. ఇప్పటికే కేంద్రం సహకారంతో భారీ ఆర్థిక ప్యాకేజీ, బకాయిల చెల్లింపులు, కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణ వంటి చర్యల ద్వారా కర్మాగారం స్థిరీకరణ దిశగా ముందుకు సాగుతోందని వివరించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోవడం మా ఉద్దేశంకాదు. "కేవలం ఆర్థిక సహాయం ప్రకటించి చేతులు దులుపుకోవడం తమ ఉద్దేశం కాదు అని తెలిపారు. బాధిత కుటుంబాలకు దీర్ఘకాలిక భరోసా కల్పించడం, వారి పిల్లల భవిష్యత్తును ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత" అని మంత్రి స్పష్టం చేశారు.ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించేందుకు ముగ్గురు సీనియర్ నిపుణులతో కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించిందన్నారు. కమిటీ ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కార్మికులతో మాట్లాడి, సాంకేతిక అంశాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. నివేదిక ఆధారంగా భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన కార్మికులను పరామర్శించిన సందర్భంగా, ఒక కార్మికుడు "మమ్మల్ని మాత్రమే కాదు, విశాఖ ఉక్కును కూడా కాపాడండి" అని కోరిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. విశాఖ ఉక్కుపై కార్మికులకు ఉన్న అనుబంధం, భావోద్వేగం తనను కదిలించిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావడం, కార్మికుల సంక్షేమాన్ని కాపాడడం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఎన్డీఏ ప్రభుత్వాల బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో కొనసాగుతున్న విభిన్న పరిస్థితులు

**విజయవాడ,జూన్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.మృగశిర కార్తె వచ్చినా ఎండల తీవ్రత తగ్గడంలేదు. రాష్ట్రమంతటా దాదాపు 40 డిగ్రీల సగటు ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. మంగళవారం అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 42.7 డిగ్రీలు, విజయనగరం జిల్లా దత్తిరాజేరులో 42.4, మన్యం జిల్లా భామినిలో 42.2, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో 42, ఏలూరు జిల్లా కక్కునూరు, పోలవరం జిల్లా కూనవరం, కాకినాడ జిల్లా పిఠాపురంలో 41.6, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, విశాఖ జిల్లా అక్కిరెడ్డిపాలెం 41.5 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రేపు అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు తగినజాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పరిస్థితులు రెండు రోజులు కొనసాగవచ్చునన్నారు. అంచనాల బట్టి బుధవారం అల్లూరి, పశ్చిమగోదావరి, ఏలూరు, గుంటూరు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ..పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. ఆకస్మికంగా ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, విద్యుత్ స్తంబాలు, హోర్డింగ్స్ క్రింద నిలబడొద్దని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ, వాటికి వీలైనంత దూరంగా ఉండాలన్నారు. మరోవైపు విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ..41 42 డిగ్రీల.. మధ్య ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ..40 41 డిగ్రీల..మధ్య ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు.

# వామపక్షాలు

>> వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.

ఈ నిరసన కార్యక్రమంలో వామపక్షాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రోడ్డుపై బైఠాయించారు. ఆందో ళన కారణంగా జాతీయ రహదారికి ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సంద ర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు రూ. కోట్ల లాభాలు చేకూరుస్తూ, సామాన్య ప్రజలపై మాత్రం మోయలేని భారాలు మోపుతోందని మండిపడ్డారు. పెంచిన ఇంధన ధరలను తగ్గించేంత వరకు తమ ఉద్యమం ఆగేది లేదని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలను అదనంగా పెంచేసి ప్రజలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ధ్వజమె త్తారు. ప్రజల నడ్డి విరుస్తున్న పాలకులకు పరిపాలించే అర్హతలేదని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, రాష్ట్ర నాయకులు వి. వెంకటేశ్వర్లు, కె. శ్రీదేవి, ఆంధ్ర మాల్యాద్రి, సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వర రావుతో పాటు సిపిఐ ఎంఎల్ ,ఇతర వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గుంటూరు. విజయ నగరం, పల్నాడు,ఏలూరు,శ్రీకాకుళం తదితర జిల్లాల్లో పెట్రోలు ధరల పెంపుకు నిరసనగా వామపక్షాలు ఆందోళన చేసాయి.

# 'పుష్కర మోడీ'

>> తెచ్చామని, వికసిత్ భారత్ లక్ష్యసాధనలో మరింత ముందుకు పోయేందుకు ప్రజాదీవెనలే మరింత ముందుకు నడిపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయే 12ఏళ్ల పాలన వేడుకలతోపాటు ప్రధాని మోడీ ప్రధానిగా రికార్డుకాలం పూర్తిచేసుకున్నారు. మొత్తం 4399 రోజులు ప్రధానిగా పదవిలోకొనసాగి ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును కూడా అధిగమించారు. జవహర్‌లాల్‌నెహ్రూ 1952 మే 13నుంచి 1964 మే 27వరకూ నిరాఘాటంగా పదవిలో కొనసాగి 4398 రోజులు గడిపారు. ఇపుడు ప్రధానిగామోడీ నెహ్రూ రికార్డును కూడా అధిగమించారు. అత్యధికకాలం ప్రధానిగా కొనసాగిన నేతల జాబితాలో మూడోస్థానంలో ఇందిరాగాంధీ నిలిచారు. ఆమె 1966 జనవరి 24నుంచి 1977 మార్చి 24వరకూ వరుసగా 4077 రోజులుపదవిలో ఉన్నారు. అలాగే దేశ చరిత్రలో అత్యధికకాలం పాలన కొనసాగించిన ఎన్నికైన ప్రభుత్వ అధినేతగా కూడా మోడీ రికార్డుసాధించారు. సిక్కిం సీఎంగా పవన్‌కుమార్ చామ్లింగ్ 8930 రోజులు పనిచేస్తే ప్రధాని మోడీ ఈ ఏడాది మార్చిలోనే ముఖ్యమంత్రి, ప్రధానిగా మొత్తం ఆరికార్డును అధిగమించారు. 2001 నుంచి 2014వరకూ గుజరాత్ సిఎంగా మోడీ పనిచేసిన సంగతి తెలిసిందే. ఇక ఎన్డీయే పాలన వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహించేందుకు ప్రధాన పక్షం బిజెపి నిర్ణయించింది. నియోజకవర్గాల్లో ప్రత్యేకకార్యక్రమాలనిర్వహణకు కార్యాచరణ ప్రకటించింది. దేశ రాజధాని ఢిల్లీలోకూడా ప్రధాని మోడీ రికార్డు పాలనతో ఆయన్ను సత్కరించేందుకనిర్ణయించింది. ప్రధానిమోడీ అధ్యక్షతన కేబినెట్‌సమావేశం కూడా జరుగుతోంది. ఆ భేటీలోనే ప్రధానిని మంత్రివర్గం మొత్తం సత్కరించనున్నది. అలాగే బిజెపి కేంద్ర కార్యాలయంలో కూడా 12 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అధ్యక్షుడు నితిన్‌నబీన్‌సింగ్, జెపినడ్డా, రక్షణ, హోంమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షాలతోపాటు ఇతర కేంద్రమంత్రులు, ఎంపిలు పార్టీ సీనియర్లు ఈ వేడుకలకు హాజరుకానున్నారు.

## వారం - వర్జ్యం

10-06-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, మృగశిర కార్తె
దశమి రా.12.54
ఉత్తరాభాద్ర ఉ.9.18
వర్జ్యం : రా.8.46-రా.10.17
దు. ఉ.11.40-మ.12.32
శుభసమయం: ఉ.8.00-9.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా ధైర్యంతో ముందుకు సాగుతారు.

**వృషభం:** క్రయ విక్రయాలలో ఆచితూచి వ్యవహరించండి. లాభనష్టాలు అనుకూల ప్రతికూల వ్యవహారాలు రెండు సమానంగా ఉంటాయి.

**మిథునం:** కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహన సౌఖ్యం.

**కర్కాటకం:** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి. వాహనయోగం కలదు.

**సింహం:** సంతాన విద్యావిషయంలో ఎక్కువ ప్రాముఖ్యత కనబరుస్తారు. పేరు ప్రఖ్యాతల కోసం విశేషంగా శ్రమిస్తారు.

**కన్య :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. వస్త్రలాభం.

**తుల :** సెంటిమెంట్లు వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. బంధువుల కలయిక.

**వృశ్చికం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సంఘ సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆభరణాలుకొనుగోలు.

**మకరం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి. కొత్త పరిచయాలు.

**కుంభం:** ఇళ్లకు సంబంధించిన నూతన ఒప్పందాలు కుదురుతాయి. వ్యాపారాలలో పట్టుదలతో ముందుకు సాగుతాయి.

**మీనం:** బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. పరిచయాలు పెరుగుతాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వ సేవలకు ప్రత్యేక యాప్

>> క్యాంటీన్ల సేవలను ఏ విధంగా అందిస్తున్నారో... రూరల్ ప్రాంతాల్లోని అన్న క్యాంటీన్లల్లోనూ అదే స్థాయిలో సేవలు అందించాలి. ప్రజలకు అందే తాగునీటి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగునీటి కాలుష్యం అనేది ఉండకూడదు. తాగునీటిలో ఎలాంటి మలినాలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి రోజూ తాగునీటి శాంపిళ్లు తీయాలి. తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి నిరక్ష్యం చూపొద్దు. పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. ప్రజల్లో అవగాహన వస్తేనే క్లీన్ అండ్ గ్రీన్ తరహా కార్యక్రమాలను విజయవంతం చేయగలం. ప్రకృతి పట్ల, పరిసరాల శుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి. జలధార కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆ కార్యక్రమం ఫలితాలు కన్పించాలి. చెరువులను సిద్ధం చేసుకోవాలి. వర్షాకాలంలో చెరువులన్నీ నిండేలా చూడాలి. వర్షపు నీటిని ఒడిసి పట్టాలి. ప్రతి కుంటనూ, ప్రతి చెరువునూ ఆన్ లైన్లో పెట్టేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించేలా ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షించుకునేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. దీని కోసం టెక్నాలజీని వినియోగించాలి. ఈ మేరకు అనంతపురం జిల్లాలో అమలు చేస్తున్న పైలెట్ ప్రాజెక్టును పరిశీలించాలి. గంజాయిని అరికట్టేందుకు మూలాల్లోకి వెళ్లాలి. గంజాయి సాగు, రవాణ, అమ్మకం, వినియోగం అనేది ఎక్కడా కన్పించకూడదు. మహిళలపైనేరాలను అరికట్టేలా చర్యలుతీసుకోవాలి... వివిధనేరాలకు పాల్పడితే ఎలాంటి శిక్షలు పడతాయి.. శిక్షలు పడిన వారికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలి అన్నారు. ఈ సమీక్షలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**'ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్‌ఫోర్స్**

ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిం చారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా డ్రివెన్ గవర్నెన్సుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలు, కీపెర్ఫార్మెన్సు ఇండికేటర్లపై సీఎం సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో సమీక్షకు ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, ఉద్యాన, రవాణా, పర్యాటకశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివిధ ప్రభుత్వ శాఖలకు పెర్ఫార్మెన్సు ఇండికేటర్లను సిఎం నిర్దేశించారు. జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న సూచికలను మెరుగు పరచడం, అగ్రశ్రేణి రాష్ట్రాలతో సమానంగా లక్ష్యాలను చేరుకోవటమే లక్ష్యంగా పని చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.నిర్దేశించుకున్న లక్ష్యాలతో పాటు రియల్ గ్రోత్ ఆధారంగా పనితీరును అంచనా వేసేలా స్కోరింగ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర క్షేత్రస్థాయి ఆర్థిక స్థితిగతులను విశ్లేషించేందుకు ప్రతి నెలా 12వ తేదీన ఆర్థిక నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాలపై చేసే వ్యయం 3.5 రెట్ల మేర ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించేలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రియల్ టైమ్‌లో ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలన్నారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు.

# పునరుత్పాదక ఇంధనంలో భారత్ టాప్

>> లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు ఆకర్షించామని, ఎలక్ట్రానిక్స్ తయారీ 28 రెట్లు పెరిగిందని, మొబైల్ ఫోన్ ఎగుమతులు 163 రెట్లు వృద్ధిచెంది దేశ ఎగుమతుల్లో కొత్త రికార్డులు సృష్టించాయని వివరించారు. మంగళవారం మధ్యాహ్నం తిరుపతిలో మీడియా ప్రతినిధులతో కేంద్రమంత్రి జోషి మాట్లాడారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారత్ చీకటి నుంచి విద్యుత్ మిగులు దేశంగా మారిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనలో దేశం విద్యుత్ కొరత నుంచి విద్యుత్ మిగులు దేశంగా ఖ్యాతి గడించిందని కేంద్ర మంత్రి జోషి అన్నారు. విశ్వాసానికి, అభివృద్ధికి, జనకళ్యాణానికి 12 సంవత్సరాలు కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించారు.

2014కు ముందు దేశంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 123 గిగావాట్లు ఉన్న సమయంలో ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాలు విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడ్డాయని, ఆ తరువాత మోడీ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది మే 23న నమోదైన 280 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ప్రస్తుతం దేశ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 538 గిగావాట్లకు చేరుకోగా, అందులో 33 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచే వస్తోందని చెప్పారు. మోదీ ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరేలా పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, అంతర్జాతీయ ద్రవ్య నిధి , ప్రపంచ బ్యాంకు అధ్యయనాల ప్రకారం దేశంలో బహుముఖ పేదరికం 2013-14లో 29.17 శాతం ఉండగా, ప్రస్తుతం 11.28 శాతానికి తగ్గిందన్నారు. ఫలితంగా 25 కోట్లకు పైగా ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని జోషి తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో ప్రతి రాష్ట్ర అభివృద్ధి కీలకమని కేంద్ర ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, దక్షిణ తీర రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులకు కేంద్రం గణనీయమైన సహాయం అందించిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

అంతకుముందు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు సంతాపం ప్రకటించిన కేంద్ర మంత్రి, బాధిత కుటుంబాలకు గాయపడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బి జె పి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కోలా ఆనంద్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రచురించిన ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వ 12 సంవత్సరాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పుస్తకాలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆవిష్కరించారు.

# క్షేత్ర స్థాయిలో విజిబుల్ పోలీసింగ్

## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు క్రైమ్, జూన్9, ప్రభాతవార్త: జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ సామాన్య ప్రజలకు భద్రతా, భరోసా కల్పించడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన కూడళ్లు, వ్యాపార సముదాయాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, ఆసుపత్రులు, బ్యాంకులు, ఇతర సున్నిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది నియమించి ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. ప్రజల స్వేచ్ఛ, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, సామాన్యులలో భద్రతపట్ల నమ్మకం పెంచేలా పగలు, రాత్రి సమయాల్లో ప్రత్యేక బృందాలతో పెట్రోలింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బ్యాంకులు, వ్యాపార సముదాయాల వద్ద దొంగతనాలు, దోపిడీలు జరగకుండా, విద్యాసంస్థల పరిసరాల్లో ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులను నివారించేందుకు, అలాగే అనవసరమైన అల్లర్లు, గొడవలు, అక్రమ నిర్బంధాలు, కిడ్నాప్‌లు, మానవ అక్రమ రవాణా వంటి నేరాలను అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా కీలక ప్రాంతాల్లో ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించి, వాహనాల దొంగతనాలు, గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించే దిశగా టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేసి వాహనదారుల వివరాలను సేకరించి సాంకేతిక పరికరాల ద్వారా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు పేర్లు గుర్తించి సీసీటిఎన్ఎస్ ద్వారా, పోలీస్ శాఖ డేటాబేస్ ద్వారా పూర్వ నేర చరిత్ర ఉందేమోనని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ గుంటూరులోని అన్ని ప్రాంతాలను పరిశీలించారు. అవసరమైన చోట నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లాలోని పలువురు రౌడీషీటర్లు, గంజాయి కేసుల నిందితుల కదలికలపై ఆర్టిజియస్ ఏఐ సీసీటీవీ 360 యాప్ ద్వారా నిఘా కొనసాగుతోందని, డ్రగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## ఏఎన్‌యు దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్9, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని దూరవిద్యా కేంద్రం జనవరి/ఫిబ్రవరిలలో నిర్వహించిన పలు పీజీ కోర్సుల ఫలితాలను మంగళవారం వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ జి.సింహాచలంలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ పీజీ ఆర్ట్స్‌లో ఎంఏ సోషియాలజీ, సోషల్‌వర్క్, ఎకనామిక్స్, ఎంకాం కోర్సుల 1 నుంచి 4 సెమిస్టర్‌ల రెగ్యులర్, సప్లమెంటరీ, ఎంఎస్సీలో కెమిస్ట్రీ, సైకాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రీషన్, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, బిఎల్ఐఎస్సీ కోర్సుల 1 నుంచి సెమిస్టర్‌ల రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రీవాల్యూయేషన్‌కు ఈనెల 21లోగా ఒక్కో పేపర్‌కు రూ.1400 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో దూరవిద్య ఐసిటి డైరెక్టర్ ప్రభాకర్, డిప్యూటీ రిజిస్ట్రార్ సయిాద్ జైనులాబ్దిన్, ఏఆర్‌లు కోదండపాణి, వై.వెంకటప్పారెడ్డి, సూపరింటెండెంట్ జె.శ్రీనివాసరావు, ఫలితాల ప్రోగ్రామర్ వలి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిఏ, ఫైన్‌ఆర్ట్స్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్9, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో ఎంబిఏ హాస్పటల్ మేనేజ్‌మెంట్ కోర్సు మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఎ.వెంకటేశ్వర్లు మంగళవారం విడుదల చేశారు. 44మంది పరీక్షలకు హాజరుకాగా వారిలో 28మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. రీవాల్యూయేషన్‌కు ఈనెల 13లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190లను చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ 4/4 2వ సెమిస్టర్ ఫలితాలు కూడా విడుదల చేసినట్లు వివరించారు. 13మందికి 13మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి పోషకాహారం ప్రధానం

గుంటూరు కల్చరల్, జూన్ 9, ప్రభాతవార్త : ఆహార భద్రత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పోషకాహార లోపాలను తగ్గించి సమాజ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన ఆహార భద్రతాదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయంలో ఆహార భద్రత--ప్రతి ఒక్కరి బాధ్యత అన్న




అంశంపై చర్చ జరిగింది. చర్చలో మంచి ఆరోగ్యం ప్రచారకులు శివశంకరరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితానికి పోషకాహారం ఎంతముఖ్యమో ఆహారం సురక్షితంగా ఉండడం కూడా అంతకంటే ముఖ్యమన్నారు. హానికరమైన బాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు, రసాయనాలు, విష పదార్థాలతో కూడిన ఆహారం వలన ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది కోట్లాది మంది వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారన్నారు. సీనియర్ వైద్యులు డాక్టర్ పి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ సురక్షితమైన నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించవచ్చన్నారు. ఆహార సంబంధిత వ్యాధుల భారాన్ని తగ్గించాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత అధికారి మురళీకృష్ణ, సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, న్యాయవాది అవధానుల హరి, విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివమ్ తదితరులు ప్రసంగించారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్, నిత్యవసరాల ధరలు తగ్గించాలి...సిపిఐ, న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టి యు

కంచికచర్ల జూన్ 9 , ప్రభాతవార్త: పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్, నిత్యవసరాల ధరలు తగ్గించాలని కేజీ బేసిన్ గ్యాస్ 50 శాతం ఆంధ్రాకు కేటాయించాలని పెట్రోల్ డీజిల్ గ్యాస్‌పై జిఎస్టి వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ 10 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో పిలుపులో భాగంగా కంచికచర్లలో సిపిఐ న్యూడెమోక్రసీ ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జి.హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్మాస్ ధరలు 50% పెరిగాయని ఆటిపై జిఎస్టి మినహాయించడం కార్పొరేట్ ప్రయోజనాలు కొరకేనని




విమర్శించారు. నరేంద్ర మోడీ అమెరికా సామ్రాజ్యవాదం పెంచి పోషిస్తున్నారు అని విమర్శించారు. ఈ నెల రోజులులోనే అమెరికా, ఇరాన్ యుద్ధం సాకుతో ఐదు సార్లు పెంచారని ఈ పెంపు ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. కెజి బేసిన్‌నలో రోజుకి 21 వలే టన్నుల సహజ వాయువులు ఉత్పత్తి అవుతుంటే ఆంధ్రకి 4వేల టన్నులు అవసరం అవుతున్న కేటాయించడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ధరల భారాలపెంపు అసంఘటిత రంగ కార్మికులపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం వేసే టాక్స్‌ను తగ్గించాలని మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువులను 50% వాటా ఆంధ్రకి కేటాయించాలని డిమాండ్లలో మోడీ ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని రిలయన్స్ కంపెనీపూ కోర్టు వేసిన పెనాల్టీ 30 వేల కోట్లు చెల్లించానలి రిలయన్స్ ఆయిల్ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ సంస్థలైన ఓఎన్జిసి గేల్ అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టియు మండల నాయకులు బడేటి దాసు, మర్రిపూడి, చిన్న, కడియాల సత్యనారాయణ, ఒంటిపులి సువర్ణరాజు, ఉప్పుతల శ్రీను సాంబశివరావు, ప్రభు, పల్లె రాయప్ప కాకుమాని రామారావు, జీనేపల్లి స్వామి శ్రీను, వీరులపాడు మండల నాయకులు తిరుమల శెట్టి సత్యనారాయణ్, విజయరావు, కాజా పీరా, జయరాజు, మధ్యాహ్నాం భోజనం పథకం జిల్లా నాయకులు వనజాక్షి, మహిళా మండల నాయకులు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



## ప్రజల జీవనశైలిలో యోగా ఒక భాగం

### ..కమిషనర్ ఆదేశాలతో యోగా రంగంలో నిపుణులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ

గుంటూరు కార్పొరేషన్, జూన్ 9 ( ప్రభాత వార్త ) : నగర ప్రజల శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్య రక్షణ కోసం ప్రతీ ఒక్కరి జీవనశైలిలో ఖి యోగా ఖి ఒక భాగంగా మారిందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2026 కార్యక్రమాలను గుంటూరు నగరంలో మరింత వేగవంతం చేసినట్లు తెలిపారు. కమిషనర్ ఆదేశాలతో యోగా రంగంలో నిపుణులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు



క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేశామని, ఇందులో భాగంగా ఒక్కో సచివాలయంకు 17 మంది చొప్పున మొత్తం 3518 శిక్షకులకు (ట్రైనర్స్) ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ పొందిన వారు సచివాలయాల పరిధిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ యోగాపై అవగాహన కల్పించడానికి 1849 కేంద్రాలను గుర్తించామని పేర్కొన్నారు. దీనితో పాటు నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలోనూ ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను యువతను భాగస్వామ్యం చేస్తూ విభిన్నమైన పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు నగరాన్ని ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఈ పోటీలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

## పెరిగిన పెట్రోల్ ,డీజిల్ , గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

పెడన, జూన్9 ప్రభాతవార్త : పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం గూడూరు లో గల సర్వోదయ సొసైటీ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ సెంటర్ చేరుకుని తిరిగి మహాత్మా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. తొలుత సిపిఐ సిపిఎం నాయకులు గూడూరులో రాస్తారోకోకు సన్నద్ధం అవగా పోలీసులు అడ్డుకోవడంతో ప్రదర్శనలతో సరిపెట్టారు.




ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మే నెలలో కేవలం 11 రోజుల్లో మోడీ ప్రభుత్వం నాలుగు సార్లు డీజిల్ పెట్రోల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందని ఎద్దేవా చేశారు. అంతేగాక వాణిజ్య గ్యాస్ ధరను భారీగా పెంచి చిన్న వ్యాపారుల జీవితాలను వీధుల్లోకి నెట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోరు రాజు పంచల నరసింహారావు, వాసా గంగాధర్ రావు, పేరు శెట్టి విశ్వనాథం, ఒట్ల వీరాయ లింగం, సిపిఐ నాయకులు తుమ్మ చిన్న కొండయ్య, భూసం బాలసుబ్రమణ్యం, పేరు శెట్టి విగ్నేశ్వర రావు, పడవల కోటిలింగం తదితరులు పాల్గొన్నారు

## అక్రమ పొగాకు నెట్వర్క్ నిర్మూలనకు పటిష్ట ఎన్‌ఫోర్స్‌మెంట్ అవసరం

విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త : అక్రమ పొగాకు పర్యావరణ వ్యవస్థను ఛేదించేందుకు పటిష్టమైన ఎన్‌ఫోర్స్‌మెంట్, పరిశ్రమఅమలు సంస్థల మధ్య సమన్వయం అత్యవసరమని ఫిలిప్ మోరిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్ కర్ పేర్కొన్నారు. ప్రపంచ నకిలీ నిరోధక దినోత్సవం సందర్భంగా టొబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం, దేశీయ మార్కెట్‌లో దాదాపు నాలుగో వంతు అక్రమ సిగరెట్ల వల్ల ఏటా సుమారు రూ.23వేల కోట్ల నష్టం వాటిల్లుతోందన్నారు.

## అందుబాటులోకి యెజ్డీ స్క్రాంబ్లర్ 350, బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650

విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త : తమ సరికొత్త యెజ్డీ స్క్రాంబ్లర్ 350, బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650 మోటార్‌సైకిళ్లను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు యెజ్డీ, బీఎస్ఏ సంస్థల ప్రతినిధులు తెలిపారు. దేశవ్యాప్తంగా 400కుపైగా విక్రయ, సేవా కేంద్రాలతో పాటు హైదరాబాద్, విజయవాడలోని అధీకృత డీలర్ కేంద్రాల్లో కూడా లభిస్తాయన్నారు.

## హిమాలయ బేబీ కేర్ సమ్మర్ కేర్ క్యాంపెయిన్ ప్రారంభం

విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త : వేసవి కాలంలో శిశువుల సున్నిత చర్మానికి అవసరమైన ప్రత్యేక సంరక్షణపై అవగాహన కల్పించేందుకు చిన్నారులు తమ అసౌకర్యాలపై నిరసన తెలుపుతున్నట్లు రూపొందించిన ఒక ఆసక్తికరమైన డిజిటల్ ఫిల్మ్ ద్వారా వినూత్న క్యాంపెయిన్ హిమాలయ బేబీ కేర్ ప్రారంభించినట్లు హిమాలయ వెల్‌నెస్, బేబీ కేర్ డైరెక్టర్ చక్రవర్తి ఎన్వీ తెలిపారు. ఎప్పుడూ తల్లిదండ్రుల అవసరాలను ముందుగా గుర్తించి, ఉత్పత్తులనే కాకుండా సమగ్రమైన పరిష్కారాలు అందించడం తమ లక్ష్యమన్నారు.

## మత మార్పిడి నిరోధక చట్టాలను రద్దుచేయాలి

విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త : దళిత క్రిస్టియన్ బిల్లును ఆమోదించాలని జస్టిస్ కె.బాలకృష్ణన్ కమిషన్ మీద తనకు ఏమాత్రం నమ్మకం లేదని క్రైస్తవులందరూ ఉద్యమాలకు సిద్ధపడి ఉండాలని, క్రైస్తవ సమాజం అందరికీ మాజీ ఎంపి జి.వి హర్షకుమార్ పిలుపునిచ్చారు. క్రైస్తవులు ఇతర మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టే ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో మతమార్పిడి నిరోధక చట్టాలు క్రైస్తవ ఇతర మైనార్టీలపై దాడులకు నిరసన సదస్సు నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్టియన్ డెమోక్రటిక్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.ఎ మెల్కి సెదెక్‌తో కలిసి మాట్లాడుతూ 13 రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన మత మార్పిడి నిరోధక చట్టాలు పూర్తిగా భారత రాజ్యాంగానికి అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయని ఈ చట్టాలను ఆసరాగా చేసుకుని అమాయకులైన సువార్తికులను పాస్టర్లను అక్రమంగా జైల్లో పెడుతూ వేధిస్తున్నారని ఇప్పటికే దీనిపై సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఈ చట్టాలను వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్, ఐ.సీ.ఎం చర్చ్ బిషప్ జాన్, యం .రాజేశ్వరరావు (ఏఐసీసీ), ప్రసాద్ రవికాంత్, మహమ్మద్ కరీముద్దీన్ (జమాత్ ఇస్లామిక్ హిందూ ప్రధాన కార్యదర్శి), శ్యామ్ సుందర్, శ్యాముల్ రాజు, రూత్ భారతి ,ఆర్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## విక్రయాలకు ముందే బహిరంగ సమీక్షలకు ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్లు

విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త : భారతీయ స్మార్ట్‌ఫోన్ రంగంలో తొలిసారిగా, ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ తన రాబోయే నోవా2 నియో, నోవా2 ప్రో స్మార్ట్‌ఫోన్లను విక్రయాలకు ముందే సమీక్షకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి, ఎన్ఎక్స్‌టీక్యువాంటమ్ షిఫ్ట్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు మాధవ్ శేఠ్ ప్రకటించారు. పారదర్శకత, జవాబుదారీతనం, వినియోగదారుల విశ్వాసమే తమ లక్ష్యంగా, వినియోగదారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తు పరిమితులు లేకుండా పరికరాలను విమర్శించి, సమీక్షించే అవకాశాన్ని కల్పిస్తూన్నామన్నారు.

## సెబీ వద్ద ఐపీఓ పత్రాలు దాఖలు చేసిన జెప్టో

విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త :తమ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) కోసం భారతీయ మూలధన మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వద్ద యూడీఆర్‌హెచ్‌పీఐ పత్రాలను దాఖలు చేశామని జెప్టో లిమిటెడ్ ప్రతినిధులు తెలిపారు.

## నగరంలో పారిశుద్ధ్య రంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 9 ( ప్రభాత వార్త ) : "పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ మన అందరి బాధ్యత" అనే నినాదంతో నగరంలో పారిశుద్ధ్య రంగాన్ని పటిష్టం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం విజయవంతంగా 3వ వారంలోకి అడుగుపెట్టిందని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ మంగళవారం తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే ఈ మూడవ వారపు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో భాగంగా నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఒక ప్రత్యేక రోజువారీ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆయన




పేర్కొన్నారు. నగరంలోని ప్రతి ఒక్కరూ నగర స్వచ్ఛతకు సహకరించాలని, ముఖ్యంగా ఇళ్లు, వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి సేకరించే వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగించే ముందే తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ మరియు ప్రత్యేక వ్యర్థాలుగా విడివిడిగా వేరు చేసి అందించాలని స్పష్టం చేశారు. సోర్స్ దగ్గరే వ్యర్థాల విభజన జరగడం ద్వారా నగర పారిశుద్ధ్య నిర్వహణ మరింత తేలికవుతుందాని తెలిపారు. నగరంలోని హోటళ్లు, కళాశాలలు, విద్యాసంస్థలు, పెద్ద అపార్ట్‌మెంట్లు తప్పనిసరిగా ఖిబల్క్ వేస్ట్ జనరేటర్ఖి నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు.

## నేడు హిందూ ఫార్మసీ కళాశాలలో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం కోర్సుల స్పాట్ కౌన్సిలింగ్

గుంటూరు విద్య జూన్ 9 ప్రభాతవార్త : నేడు హిందూ ఫార్మసీ కళాశాలలో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం కోర్సుల స్పాట్ కౌన్సిలింగ్ జరగనున్నట్లు హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు తెలిపారు. కళాశాలలో మంగళవారం జరిగిన విలేకరుల



సమావేశంలో రంగరాజు మాట్లాడారు. విద్యార్థులు స్పాట్ కౌన్సిలింగ్ ను ఉపయోగించుకోవాలని రంగరాజు కోరారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య తరువాత ఉన్నత విద్యను ఆయా కోర్సులలో చదవాలనుకున్న ఆసక్తి గల విద్యార్థులు బుధవారం సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు జరిగే స్పాట్ కౌన్సిలింగ్ కు విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. కంచి కామకోటి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డీమ్డ్ యూనివర్సిటీ హోదాలో ఈ విశ్వ మహా విద్యాలయం విద్యార్థులకు ఆయా కోర్సులలో విద్యను అందిస్తుందన్నారు. ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి వి పాండురంగ విఠల్ మాట్లాడుతూ ఈ మహా విశ్వవిద్యాలయ నిర్వాహకులు వచ్చి బుధవారం స్పాట్ కౌన్సిలింగ్ విద్యార్థులకు నిర్వహించి అర్హులను ఎంపిక చేసి ఆయా కోర్సుల ప్రవేశం కల్పించడానికి రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇలాంటి సదవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కౌన్సిలింగ్ కు వచ్చేటప్పుడు విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఆధార్ కార్డు తదితర ధ్రువ పత్రాలను వెంట తీసుకుని రావాలని పాండురంగ విఠల్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి నాగభూషణం మాట్లాడుతూ ఈ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులకు డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం వలన ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం విశ్వ మహా విద్యాలయం కోర్సుల బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ ఓ డి పి సీతారామయ్య, కొప్పర్తి సీతా రమేష్, మాచిరాజు మురళీకృష్ణ, బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు ఎన్నికైన భాష్యం రామకృష్ణను కలిసిన రాజా మాస్టర్

గుంటూరు విద్య జూన్ 9 ప్రభాతవార్త: తన మిత్రులు, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ ను చంద్రమౌళి నగర్లోని భాష్యం విద్యాసంస్థల మెయిన్ క్యాంపస్ లోని రామకృష్ణ చాంబర్ నందు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్, శ్రీవికాస్ విద్యా సంస్థల అధినేత దాసరి రాజా మాష్టారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుత్యాన్ని అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజా మాష్టారు మాట్లాడుతూ భాష్యం రామకృష్ణ లాంటి కష్టం తెలిసిన, కష్టపడి పైకి వచ్చి వ్యక్తికి ఉన్నత అవకాశం ఇచ్చిన చంద్ర బాబు కి, లోకేష్ గ కి అభినందనలు తెలిపారు.



## 13 నుండి శ్రీ సద్గురు కళానిలయం నాటకోత్సవాలు

గుంటూరు కల్చరల్, జూన్ 9, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర నాటక అకాడమి సౌజన్యంతో శ్రీ సద్గురు కళానిలయం రజతోత్సవాల సందర్భంగా ఈనెల 13నుంచి 17వరకు నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి బసవరాజు జయశంకర్ తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 13న ఆకెళ్ళ సత్యనారాయణ రచనకు



బసవరాజు జయశంకర్ దర్శకత్వం వహించిన సహప్రయాణం నాటిక ప్రదర్శన, 14న మాడభూషి దివాకర్ బాబు రచనకు బసవరాజు జయశంకర్ దర్శకత్వం వహించిన నాన్న నాటిక ప్రదర్శన, 15న విద్యాధర్ మునిపల్లె రచనకు బసవరాజు జయశంకర్ దర్శకత్వం వహించిన కమనీయం నాటక ప్రదర్శన, 16న భాగవతుల రమాదేవి మూలకథకు మునిపల్లె విద్యాదర్ రచన, దర్శకత్వం వహించిన కెరటాలు నాటిక ప్రదర్శన, 17న శిష్టా చంద్రశేఖర్ రచనకు కె.వి.ప్రసాద్ దర్శకత్వం వహించిన బహురూపి ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రతిరోజు జరిగే సాంప్రదాయ సభలో ప్రముఖ రంగస్థల కళాకారులను సత్కరించనున్నట్లు తెలిపారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య నాటకోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.వి.దుర్గాప్రసాద్, దూరదర్శన్ న్యూస్ కరస్పాండెంట్ యం.రవిశంకర్, బండి రామకృష్ణారావు, డి.వేణుగోపాలరెడ్డి, కావూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌తో ఎరువుల పంపిణీపై అవగాహన కార్యక్రమం

తిరువూరు, జూన్ 9, ప్రభాతవార్త : తిరువూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మరియు వావిలాల పిఏసిఎస్ వద్ద మండల వ్యవసాయ అధికారి పి.పద్మ రైతులకు నూతనంగా ప్రారంభించబడిన ఏపీ ఏఐఎంఎస్ యాప్‌తో ఎరువుల పంపిణీపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ విధానం ద్వారా డీలరు లేదా పిఏసిఎస్ లేదా ఆర్ఎస్కే ద్వారా ఎరువుల అమ్మకాలు జరుగుతున్నప్పుడు రైతు యొక్క ఆధార్ నమోదు చేసి ఓటిపి ఎంటర్ చేసి ఎరువుల పంపిణీ జరుగుతుంది. రైతు ఆధార్ ఎంటర్ చేయగానే రైతుకి వెబ్‌లాండ్ నందు నమోదు చేయడం విస్తీర్ణం మరియు ఈ పంటలో నమోదు చేయబడిన పంట వివరాలను బట్టి ఆ పంటకు శాస్త్రవేత్తలు సూచించిన యూరియా మరియు డిఏపి మోతాదు వస్తుంది. ఈ విధానం ద్వారా ఒకే రైతు వేరువేరు ప్రదేశాలలో యూరియా డిఏపి కొనుగోలు చేయకుండా చేయవచ్చును. ఒకే రైతు ఎక్కువ బస్తాలు యూరియా కొనుగోలు చేసే వీలు లేదు. కనుక రసాయనిక ఎరువుల వినియోగాన్ని కూడా తగ్గించవచ్చు. దీనివల్ల వచ్చిన యూరియాను సులభతరంగా ఎటువంటి డైవర్షన్ లేకుండా పంట సాగు చేసిన రైతులందరికీ అందేలా చూడవచ్చు. కౌలు రైతులు కౌలు కార్డు తీసుకున్న తర్వాత ఆ వివరాలను సంబంధిత విఏఏ దగ్గర అప్‌డేట్ చేయించుకోగలరు. అప్డేట్ చేసిన వివరాలను బట్టి యూరియా సిఫారసు వస్తుంది. వెబ్ ల్యాండ్ నందు లేని రైతులు సంబంధిత భూమి పత్రాలను వీఆర్వో, విఏఏ సంతకంతో సమర్పించినట్లయితే వెరిఫై చేసి వారికి కూడా ఏవో లాగిన్ నందు ఎంటర్ చేసి యూరియా ఇచ్చే వెసులుబాటు కూడా ఉంది. కావున రైతులందరూ ఏపీ ఏఎంఎస్ యాప్ ద్వారా యూరియా యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# వీఆర్‌ఏ పై చర్యలు తీసు కోవాలని ఆర్డీవోకు వినతి

రొంపిచర్ల, జూన్ 9 ప్రభాతవార్త : చిలకలూరిపేట మండలం దండమూడి గ్రామ వీఆర్‌ఏ. తుమ్మలగుంట ఆనంద్ ఏలూరు గ్రామానికి చెందిన బొంత సలోమి స్థలము ఆక్రమించా రని ఎం ఆర్ పి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతరాల మీరయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీఓ కు బాధి తురాలు బొంత సలోమీ తో కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆర్డీఓ చిలకలూరిపేట తాహసిల్దార్ తో మాట్లాడి దండమూడి గ్రామ వీఆర్‌ఏ పై ఆనంద పై విచారణ జరపాలనే ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్ ని అడ్డుపెట్టుకొని దండమూడి గ్రామానికి వీఆర్‌ఏ ఆనంద్ స్థలాలు కబ్జా చేయటం,దాడులు చేయటం, డిపార్ట్మెంట్ అడ్డుపెట్టుకొని అక్రమాలు పాలు పడుతున్నాడన్నారు. వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చేస్తామని వీఆర్‌ఏ ఆనంద్ పై విచారణ జరిపి శాఖ పరమైన చర్య తీసుకుంటామని ఆర్డీవో హామీ ఇవ్వడం సంతోషం అన్నారు. కార్యక్రమంలో బొంత సలోమి, బొంత వేణు పాల్గొన్నారు.



# ఏరియా హాస్పిటల్ లోని గర్భిణులకు అన్నదానం

నరసరావుపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో గర్భిణీ స్త్రీలు, బాలింతల కోసం ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ నాగసరపు సుబ్బరాయగుప్త తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి, సుబ్బరాయగుప్త సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడిన వారవుతారని కొనియాడారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమకు తోచిన స్థాయిలో సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. లింగంగుంట్లలోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలోని ఏరియా వైద్యశాలలో సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఇలాంటి కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, ఎంఎం కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బి.ఆర్ సుశీల్ కుమార్‌కు ఎస్పీ బాలసుబ్రమణ్యం ఐకాన్ అవార్డు

నరసరావుపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త : గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 81 జయంతి పురస్కరించుకుని గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిర్లో ప్రత్యేక కార్యక్రమంనిర్వహించారు.కార్యక్రమంలో కళాదర్బార్ వ్యవస్థాపకులు పొత్తూరి రంగారావుఆధ్వర్యంలో




నిర్వహించిగా వివిధ రంగాలలో సేవ చేసిన అవార్డులు అందించారు. ప్రముఖ వ్యక్తులకు ఎంపిక చేసి ఎస్పీ బాలసుబ్రమణ్యం ఐకాన్ అవార్డులను అందించడం జరిగింది.అందులో కళారంగానికి సంబంధించిన ఎస్పీ బాలసుబ్రమణ్యం ఐకాన్ అవార్డును సంరక్ష సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ అధినేత డా.బి.ఆర్ సుశీల్ కుమార్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్పీ శైలజ చేతుల మీదుగా అందించడం జరిగింది. బిఆర్ సుశీల్ కుమార్ కి ఈ అవార్డు అందించడం పట్ల కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులందరూ అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ నటులు సంగీత దర్శకులు కుంచే రఘు, ప్రముఖ గాయకులు వినోద్ కుమార్, సింగర్ విజయలక్ష్మి, రసూల్ బాబు అనేక మంది పుర ప్రముఖులు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, జూన్ 9 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సా పాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సందర్శిం చారు.ఉదయం 9 గంటల ప్రాంతంలో ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ



సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే అమ్మవారిని పూజించారు. దర్శనం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఆలయ చరిత్ర, అభివృద్ధి పనుల గురించి అర్చకులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు వివరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ అయిన భాష్యం రామకృష్ణకు అభినందనలు తెలిపిన కంచర్ల శ్రీనివాసరావు

చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ అయిన ప్రముఖ విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల వ్యవస్థాపకులు భాష్యం రామకృష్ణను ప్రత్తిపాటి ఫౌండేషన్ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి ఫౌండేషన్తో కూడా భాష్యం రామకృష్ణకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. సాధారణ స్థాయి నుంచి విద్యా రంగంలో అడుగుపెట్టి, భాష్యం విద్యాసంస్థలను స్థాపించి అంచెలంచెలుగా ఎదుగుతూ వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన భాష్యం రామకృష్ణ ఈరోజు రాజ్యసభ సభ్యునిగా నామినేట్ కావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు.అలాగే 1983 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన నాయకుడిగా భాష్యం రామకృష్ణ గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యునిగా నామినేట్ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యా రంగంలో విశేష సేవలు అందించిన భాష్యం రామకృష్ణ రాజ్యసభలో కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో ఆటోనగర్ కీలక పాత్ర పోషించాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించేలా స్థానిక ఆటోనగర్ ను తీర్చిదిద్దుతామని, రవాణా వ్యవస్థలో ప్రధాన భాగస్వామ్యమైన కార్మికుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 11న పరిశ్రమల శాఖా మంత్రి టీ.జీ.భరత్ ఆటోనగర్ ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అదే విధంగా అర్హులైన కార్మికులకు తొలిదశ పట్టాల పంపిణీతో పాటు, నూతన షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. మంగళవారం స్థానిక ఆటోనగర్ లో 11న (రేపు) జరిగే కార్యక్రమ ఏర్పాట్లను ప్రత్తిపాటి, స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు.



జరుగుతున్న అభివృద్ధి పనుల్ని పరిశీలించిన ప్రత్తిపాటి, కార్మికులతో మాట్లాడి, ఆటోనగర్ లో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.విజయవాడ, హిందూపురం ఆటోనగర్ లకు ధీటుగా చిలకలూరిపేట ఆటోనగర్ అభివృద్ధి చెందాలి ఆటోనగర్ లో అర్హులకు మాత్రమే ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తైన వారికి 11న తేదీన (రేపు) పరిశ్రమల శాఖా మంత్రి టీ.జీ.భరత్ చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేయబోతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు.

# పల్నాడు జిల్లా వార్త



## పల్నాడులో నకిలీ రూ.500 నోట్లు చలామణి !..

నరసరావుపేట క్రైమ్, జూన్ 9 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో రూ.500 నకిలీ నోట్లు చలామణి అవుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికంగా ఓ సినిమా థియేటర్లో టికెట్ల కొనుగోలు సమయంలో అందిన రూ.500 నోటుపై అనుమానం వ్యక్తం కావడంతో విషయం బయటపడింది. సిబ్బంది నోటును పరిశీలించగా మూడు 500.రూపాయలు అది నకిలీ నోట్లు గా గుర్తించినట్లు సమాచారం. ఈ ఘటనతో వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. నకిలీ నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి, వాటిని ఎవరు చలామణి చేస్తున్నారనే విషయంపై విచారణ కొనసాగుతోంది. ప్రజలు నగదు లావాదేవీల సమయంలో నోట్ల భద్రతా లక్షణాలను పరిశీలించాలని, అనుమానాస్పద నోట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రధాన వీధుల్లో సరుకుల లోడింగ్ అన్‌లోడింగ్ వాహనాల కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు

సత్తెనపల్లి, జూన్ 9, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ కోసం వచ్చే భారీ వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా జనసంచారం అధికంగా ఉండే ప్రధాన వీధులు, వ్యాపార సముదాయాల వద్ద నిత్యం



ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియమాల ప్రకారం రాత్రి వేళల్లో నిర్వహించాల్సిన లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాలు కొన్ని ప్రాంతాల్లో పట్టపగలు జరుగుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో రిక్షాలు, కార్లు మరియు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ లారీలు, ట్రక్కులు రోడ్డుపైనే నిలిపివేసి సరుకులు దిగుమతి, ఎగుమతి చేయడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయి. వ్యాపార సముదాయాల ముందు వాహనాలను గంటల తరబడి నిలిపివేయడం వల్ల నడకదారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలలు, కార్యాలయాలు ప్రారంభమయ్యే సమయాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. వాహనాల రద్దీ పెరగడంతో అత్యవసర సేవల వాహనాలు కూడా సకాలంలో వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో లోడింగ్, అన్‌లోడింగ్ సమయాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు అధికారులను కోరుతున్నారు. రాత్రి వేళల్లో మాత్రమే సరుకుల అన్‌లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రధాన రహదారులపై భారీ వాహనాల నిలుపుదలను నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. "పట్టణ అభివృద్ధికి వ్యాపార కార్యకలాపాలు అవసరమే అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమయపాలనతో నిర్వహిస్తే ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది" అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల ధరల పెరుగుదలపై సీపీఎం నిరసన

సత్తెనపల్లి, జూన్ 9, ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌తో పాటు నిత్యావసర వస్తువులు మరియు ఎరువుల ధరలు నిరంతరం పెరుగుతూ ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని నిరసిస్తూ సీపీఎం సత్తెనపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ల గ్రామంలో అచ్చంపేట ప్రధాన రహదారిపై ట్రాక్టర్‌కు తాడు కట్టి కార్యకర్తలు లాగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల



మహేష్ మాట్లాడుతూ, పెరుగుతున్న ఇంధన ధరలు రవాణా ఖర్చులను పెంచి నిత్యావసర వస్తువుల ధరలపై ప్రభావం చూపుతున్నాయని, ఎరువుల ధరల పెరుగుదలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై భారాన్ని తగ్గించేలా ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రోగులకు పండ్లు పంపిణీ

సత్తెనపల్లి, జూన్ 9, ప్రభాతవార్త: రెవ. డా. విలియం కేరి గారి(ఆధునిక ప్రేశిత ఉద్యమ పితామహుడు 192 వ జ్ఞాపకార్థం సందర్భంగా రెవ. డా. విలియం కేరి మెమోరియల్ స్వచ్ఛంద సేవా సంస్థ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, సత్తెనపల్లి నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేసినందులకు ఎంతో సంతోషిస్తున్నాము. అనంతరం రక్తధాన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో పాస్టర్ సుధీర్ కుమార్,పెద్దలురాజేంద్ర జయన్ ప్రసాద్,సంస్థ అధ్యక్షులు బంకా బాబురావు, కార్యదర్శి గుజ్జర్లపూడి భానుప్రకాష్, కోశాధికారి గుజ్జర్లపూడి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి యోహాను,



కమిటీ సభ్యులు గుజ్జర్లపూడి కృపాధానం, గుజ్జర్లపూడి దినేష్,బుల్లా , అనిల్, గంధం లోకేష్,గుజ్జర్లపూడి శేఖర్,పెద్దలు గుజ్జర్లపూడి చిన్న కృపారావు,గుజ్జర్లపూడి విజయ్ కుమార్,చుక్కా మోసెస్, గుజ్జర్లపూడి నాగరాజు ,గంధం యోహాను,అమర్తలూరి డేవిడ్ రాజు ,బండారు పుష్పరాజు,మీసాల అనిల్ కుమార్,మేకల విజయ్ కుమార్, బత్తిన రాంబాబు, పాలేటి రామస్వామి, గుజ్జర్లపూడి ఆశీర్వాదము,బుల్లా నాగరాజు, గుజ్జర్లపూడి చంటి, చౌటపల్లి దయాసాగర్,కలపాల ప్రేమ్ కుమార్, లక్ష్మి,పోలె కోటేశ్వరరావు,డాక్టర్ కృష్ణమూర్తి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, బంగారు పాపా, ల్యాబ్ టెక్నీషియన్ సుభాని, శ్రీను , అనిల్, స్టాఫ్ నర్స్ నాగరాజ, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో యువకుల వీరంగం.. మహిళతో వాగ్వాదం

### వలస కూలీపై విచక్షణారహితంగా దాడి



సత్తెనపల్లి, జూన్ 9, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడుగ్రామం లో దారుణ ఘటరామాలయ నిర్మాణ పనుల కోసం వచ్చామని చెప్పినా వినిపించుకోకుండా కార్మికుడిపై యువకులు దాడిచేశారు.

## బైక్ ఢీ కొట్టిన లారీ . మహిళ మృతి



సత్తెనపల్లి, జూన్ 9, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ బైకును వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భృగుబండకు చెందిన పద్మ(40) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బైక్పై ఉన్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన లారీ, డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## ఘనంగా రెవ. డా. విలియం కేరి వర్ధంతి

సత్తెనపల్లి టౌన్ జూన్ 9ప్రభాతవార్త :ఆధునిక ప్రేషిత ఉద్యమ పితామహుడు రెవ. డా. విలియం కేరి 192వ జ్ఞాపకార్థ దినాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రెవ. డా. విలియం కేరి మెమోరియల్ స్వచ్ఛంద సేవా




సంస్థ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుధీర్ కుమార్, పెద్దలు కే.బి. రాజేంద్ర జయన్ ప్రసాద్, సంస్థ అధ్యక్షులు బంకా బాబురావు, కార్యదర్శి గుజ్జర్లపూడి భానుప్రకాష్, కోశాధికారి గుజ్జర్లపూడి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి యోహాను, ల్యాబ్ టెక్నీషియన్ సుభాని పాల్గొన్నారు.

# ప్రాణాంతకమైన, భయంకరమైన వైరస్‌లను మించిన ప్రమాదకారి వైసీపీ

### -ఏలూరు పార్లమెంట్ కూటమినేతల సమావేశంలో టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: ప్రపంచ వైద్యరంగానికే సవాల్ గా మారిన అనేక ప్రాణాంతక, భయంకరమైన వైరస్ లను మించిన రాజకీయ వైరస్ వైసీపీ అని, ప్రజల మధ్య విద్వేషాలు రేపి, తన రాజకీయ ఎత్తుగడలు అమలు చేయాలన్న దురాలోచనలో జగన్ ఉన్నాడని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. గొడ్డలిపార్టీ కుట్రలు.. కుతంత్రాలు.. దుష్ప్రచారాన్ని కూటమి శ్రేణులు ఎప్పటికప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆయన కూటమిశ్రేణులకు పిలుపునిచ్చారు. ఏలూరు, రాజమహేంద్రవరం, నరసాపురం జోన్ల కో ఆర్డినేటర్ హోదాలో ఆయన ఏలూరు పార్లమెంట్ పరిధిలోని కూటమినేతలు, కార్యకర్తలతో



సోమవారం సమావేశమయ్యారు. కో ఆర్డినేటర్ హోదాలో తొలిసారి జిల్లాకు విచ్చేసిన ప్రత్తిపాటికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రత్తిపాటి పార్టీ కేడర్ ను ఉద్దేశించి ప్రసంగించారు. మంచిని ప్రజలకు చేరువచేస్తే.. ప్రతి ఎన్నికలో విజయం మనదే మూడుపార్టీల ఐక్యత, సమన్వయమే రాష్ట్రానికి, ప్రజలకు మేలు చేస్తుందని, తద్వారా కూటమినేతలకు, కార్యకర్తలకు కూడా మంచి జరుగుతుందని ప్రత్తిపాటి సూచించారు. భిన్నమతాలు, భిన్నప్రాంతాలకు వేదికైన భారతదేశం మాదిరిగానే. విభిన్న ఆలోచనలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ కూటమిపార్టీలన్నీ ప్రజాక్షేమాన్ని, రాష్ట్రాబివృద్ధిని దృష్టిలో పెట్టుకొనే పనిచేయాలని ప్రత్తిపాటి హితవుపలికారు. రాజకీయాల్లో మునుపెన్నడూ చూడని ఒక ప్రమాదకర గొడ్డలిపార్టీతో మనం పోరాడుతున్నామనే విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. కూటమిప్రభుత్వం చేస్తోన్న మంచిని, సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో మూడు పార్టీల శ్రేణులు పోటీపడాలని, అప్పుడే ప్రతి ఎన్నికలోనూ విజయం మననే వరిస్తుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. హింసను ప్రేరేపించి.. విధ్వంసం సృష్టించాలన్నదే జగన్ ఎత్తుగ డప్రధాని మోదీ సహకారంతో, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లు రాష్ట్రాభివృద్ధికోసం నిరంతరం తీవ్రంగా శ్రమిస్తున్నారని, వారి కష్టాన్ని ప్రజలు గుర్తించేలా చేస్తే, మనం విజయం సాధించినట్టేనని ప్రత్తిపాటి తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మాణం సహా జాతీయ రహదారులు, పోర్టులు, రైల్వేజోన్, విమానాశ్రయాలు, పెట్టుబడులు, భారీ పరిశ్రమల స్థాపనతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒకపక్క కనివినీ ఎరుగని అభివృద్ధి జరుగుతుంటే, మరోపక్క వైసీపీ అధినేత జగన్.. ఆ పార్టీ నాయకులు నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారంతో ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై బురదజల్లడాన్నే లక్ష్యంగా పెట్టుకున్నాడని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏదో ఒక విధంగా రాష్ట్రంలో హింసను ప్రేరేపించి, కుల..మతాల విద్వేషాలు రేపి, విధ్వంసం సృష్టించడమే జగన్ ఎత్తుగడని చెప్పారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి ప్రజల దృష్టిలో పడకూడదన్న ఏకైక ఎజెండాతో జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు."సర్ పై అవగాహన ఉంటేనే.. ఓట్ల దొంగలను గుర్తించగలం "సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం విడుదలయ్యే తుదిజాబితాలో అర్హులందరికీ ఓట్లు ఉండేలా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమగ్ర ఓటర్ల జాబితా సిద్ధమైతేనే ఎన్నికల్లో దొంగఓట్లను అరికట్టగటమన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికలను ఎంత అప్రజాస్వామికంగా నిర్వహించిందో చూశామని, ఆ ఎన్నికల నుంచి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు ఎన్నో ఉన్నాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నేడు తిరుపతిలో జరిగే కూటమిప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయోత్సవ సభకు ఏలూరు పార్లమెంట్ పరిధినుంచి మూడుపార్టీల శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రత్తిపాటి సూచించారు.

## టిడిపి రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసిన నేతలకు ప్రత్తిపాటి సత్కారం





చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ తరపున రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేసిన సానా సతీష్ , భాష్యం రామకృష్ణ , చింతకాయల విజయ్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఘనంగా సత్కరించారు ఈసందర్భంగా దుశ్శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత



చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం, యడ్లపాడు మండలం, కారుచోల గ్రామానికి చెందిన నల్లజం వీరాంజనేయులు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,00,013 విలువైన చెక్కు ఎమ్మెల్యే ప్రత్తిపాటి అందజేశారు. ఈమేరకు బాధిత కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు.

## చిలకలూరిపేటలో 16న మెగా జాబ్ మేళా

### -నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్

చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 16వ తేదీ మంగళవారం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు.ప్రత్తిపాటి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మార్గదర్శకత్వంలో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఈ భారీ ఉద్యోగ మేళా నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.



నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం వేలాది మంది యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, పదో తరగతి పాస్ ఆర్ ఫెయిల్, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కెరీర్‌కు మంచి ప్రారంభం ఇవ్వాలని కోరారు.ఈ మెగా జాబ్ మేళాలో దేశంలోని ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు. జోయాలుక్కాస్, డీమార్ట్, రిలయన్స్ జియో, టాటా క్యాపిటల్, కియా, ఇసుజు, ఎస్‌బీఐ కార్డ్, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, క్వెస్, మహీంద్రా సీఐఈ, ఎంఆర్ఎఫ్‌తో పాటు 50కు పైగా ప్రముఖ కంపెనీలు నియామక ప్రక్రియలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. వివిధ రంగాలకు చెందిన 2,000కు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో పాటు మిషన్ ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సేల్స్, మార్కెటింగ్, టెక్నికల్, మాన్యుఫ్యాక్చరింగ్ తదితర విభాగాల్లో కూడా విస్తృత అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని సూచించారు.జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ https://naipunyam.ap.gov.in లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఒకవేళ ముందస్తు నమోదు చేసుకోని అభ్యర్థులు జూన్ 16న ప్రత్తిపాటి గార్డెన్స్ వద్ద ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్లలో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు.చిలకలూరిపేట నియోజకవర్గ యువత కోసం ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్న ప్రత్తిపాటి శరత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్, యువత ఉపాధి కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు.మెగా జాబ్ మేళాకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 7779858789, 7842747682, 9848793357, 7702921219 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తహసిల్దార్ పిలుపునిచ్చారు.

## పెరిగిన పెట్రో, గ్యాస్ ధరలు తగ్గించాలి: వామపక్షాలు, ప్రజాసంఘాల రాస్తారోకో

చిలకలూరిపేట, జూన్ 9, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతోందని సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం



చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన "రాస్తారోకో" భాగంగా పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, సీపీఎం జిల్లా నాయకులు వై రాధాకృష్ణమూర్తి, డివిజన్ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సీపీఐ పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, సిపిఐ నాయకులు ఏలిక శ్రీనివాసరావు, చంద్ర కొండలరావు,బొంత నాసర్, రాంకురి ఆదం, సిపిఎం నాయకులు బాబురావు,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కె .మల్లికార్జున్ , బొంత పృధ్వి, దుర్గ, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థి లింగమనేని రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, జూన్ 9, ప్రభాతవార్త : జనసేన పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేష్ పేరును ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం రోజున శ్రీ లింగమనేని రమేష్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ మంగళవారం విజయవాడలో, ఏపీ ఎంఎస్ఐడిసి ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు జనసేన రాజ్యసభ అభ్యర్థి



లింగమనేని రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభలో రాష్ట్ర ప్రయోజనాలను బలంగా వినిపిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

మంగళగిరి, జూన్ 9, ప్రభాతవార్త: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా వైసీపీ మంగళగిరి నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల పేరుతో టౌన్ హాల్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని చిల్లపల్లి కళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశానికి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ పరిశీలకులు యార్లగడ్డ మదనమోహన్, మాజీ ఆప్కో ఛైర్మన్ చిల్లపల్లి మోహన్ రావుతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ, నియోజకవర్గ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, సీనియర్ నేతలు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ



చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్ల పాలన ప్రజలకు "వెన్నుపోటు"గా మారిందని విమర్శించారు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఖచంద్రబాబు రెండు సంవత్సరాల వెన్నుపోటుఖ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవని, రైతులకు సబ్సిడీలు, సహాయం అందడం లేదని, మహిళలను ఏ విధంగా మోసం చేశాడో, వెన్నుపోటు పొడిచాడో రాష్ట్రంలోని ప్రతి మహిళకు తెలుసన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేసేందుకు 12వ తారీఖున పార్టీ పిలుపు మేరకు నిరసన దినంగా పాటిస్తున్నామని వేమారెడ్డి ప్రకటించారు. సూపర్ సిక్స్ హామీలపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ, ఒక పెన్షన్ తప్ప మిగతా ఏ హామీనీ అమలు చేయడం లేదని ఆరోపించారు. రెండేళ్ల పాలన పూర్తయిన నేపథ్యంలో వైఎస్ఆర్‌సీపీ ఈ నిర్ణయం తీసుకుందని, ఇటీవల మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించామని, నేడు నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ హనుమంతరావు వెల్లడించారు. ఈ కార్యక్రంలో మంగళగిరి పట్టాణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, తాడేపల్లి టౌన్ అధ్యక్షులు బుర్రముక్క వేణుగోపాల స్వామి రెడ్డి, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య, తదితరులు పాల్గొనారు.

## నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కి ఘన సత్కారం

మంగళగిరి జూన్ 9, ప్రభాతవార్త : కాజలో టీడీపీ రూరల్ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు కార్యాలయంలో మంగళవారం ఇటీవల నూతనంగా నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులుగా నియమితులైన సింహాద్రి భాస్కరరెడ్డిని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్, నాయకులు అభినందించారు. భాస్కరరెడ్డిని దానబోయిన, నాయకులు శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం సుందరరావు యాదవ్ మాట్లాడారు. రైతుగా ఉన్న వ్యక్తికే రైతుల సమస్యలు తెలుస్తాయని మంత్రి లోకేష్ భావించి, వ్యవసాయం వృత్తిగా చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న భాస్కరరెడ్డిని రైతు సంఘం అధ్యక్షునిగా నియమించడం అభినందనీయమన్నారు.



నియోజకవర్గంలో రైతు సమస్యలను గుర్తించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు. మంగళగిరి పీఏసీఎస్ ఛైర్మన్ గాదె పిచ్చిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, రైతు సంక్షేమ పథకాలను రైతు కుటుంబాల్లోకి తీసుకెళ్లి భాస్కరరెడ్డి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పదవికి వన్నె తెచ్చే విధంగా ఆయన పని చేయాలన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను పొందాలని గాదె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ఛైర్మన్ చింకా కోటేశ్వరరావు, గుంటూరు ఛానల్ నీటి సంఘాల ఛైర్మన్ మాణిక్యాల రవి, టీడీపీ నాయకులు దానబోయిన రామరాజు, రుద్రు శ్రీను, మాజేటి సూర్య వేణు గోపాలకృష్ణ, కుక్కమళ్ల దానియేలు, బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, తాడిబోయిన గోపి, దొడ్డక గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుగులకు ఉచిత కార్పోరేట్ విద్య దక్కేనా?: కేసన శంకరరావు

తాడేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ తరువాత నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ పొందేందుకు పేదలుబడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ విద్య అందుబాటులోకి ఇంకెప్పుడు వస్తుందోనంటూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక రాష్ట్ర కార్యాలయంలో" బీసీ విద్యార్థులు కార్పొరేట్ విద్య" అనే అంశంపై జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు తెలియజేశారు. ఇంకా వాస్తవంగా ప్రైవేటు విద్యాలయాల్లో 25 శాతం సీట్లు పేదలు బడుగులకు ఉచితంగా కేటాయించి ఉచిత విద్య నందించాలని విద్యా హక్కు చట్టం చెబుతున్నప్పటికీ, ఏ ఒక్క విద్యాసంస్థలోనైనా అమలు జరుపుతున్నారా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని గురుకులాలలో చదివే ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ లకు శిక్షణ ఇప్పించడంతో



మంచి ఫలితాలు సాధించడం ముదవాహమన్నారు. ఈ స్ఫూర్తితో బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలలో ఉచితంగా శిక్షణ నిప్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పేదలు బడుగుల్లో కూడా మేధావులైన విద్యార్థులు ఉన్నారని, వారి ప్రతిభ మేరకు పేరొందిన కార్పోరేట్ కళాశాలలో ఉచితంగా ప్రవేశాలు కల్పించి, నీట్ జేఈఈ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించాలని కోరారు. పదవ తరగతి ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన రిజర్వేషన్ వర్గాలకు చెందిన విద్యార్థుల డేటాను విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు సేకరించాలన్నారు. ఆ మేరకు ఇంటర్ లోను, ఆపై పోటీ పరీక్షలకు పేరొందిన కార్పోరేట్ కళాశాలలో ఉచితంగా శిక్షణ ఇప్పించి, రిజర్వేషన్లతోనే కాకుండా ఓపెన్ క్యాటగిరిలో కూడా పేదలు బడుగులకు చెందిన విద్యార్థులు సీట్లు పొందేలా ప్రభుత్వ కృషి ఉండాలన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శివరాం బాబాజీ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు, దా నా గౌడ్ పాల్గొని ప్రసంగించారు.

## ఎస్ఆర్ఎంలో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్

మంగళగిరి, జూన్ 9, ప్రభాతవార్త : పర్యావరణ సమతుల్యత కోసం పచ్చదనం ఎంతో అవసరమని భావించిన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ యాజమాన్యం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎన్ సీసీ విద్యార్థుల సహకారంతో సోమ, మంగళవారాల్లో వర్సిటీ ప్రాంగణంలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటించింది. యూనివర్సిటీ స్టూడెంట్స్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్లాంటేషన్ ప్రోగ్రామ్ ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూరి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. యూనివర్సిటీ బస్ యార్డు ప్రాంగణంలోని విశాలమైన స్థలంలో ఎన్సీసీ విద్యార్థులు వివిధ రకాల నీడనిచ్చే మొక్కలతో పాటు పండ్ల జాతి మొక్కలను పెద్ద ఎత్తున నాటారు. ఖఏక్ పేడ్ మా కే నామ్ఖ (అమ్మ పేరిట ఒక చెట్టు) నినాదంతో విద్యార్థులంతా ఉత్సాహంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటిన మొక్కలన్నింటినీ జాగ్రత్తగా పెంచాలనీ, క్రమం తప్పకుండా రోజూ నీళ్లుపోసి మొక్కలను కాపాడాలని రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ విద్యార్థులకు సూచించారు. ఈ తరహా ప్లాంటేషన్ ప్రోగ్రామ్ను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని విద్యార్థి వ్యవహారాల విభాగం ఇన్చార్జి డైరెక్టర్ రేవతీ బాలకృష్ణన్ పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ విక్రేజీ కౌల్, విద్యార్థుల క్రమశిక్షణ, వసతి గృహాల సమన్వయ డైరెక్టర్ మేజర్ జనరల్ గురుదీప్ సింగ్, 22 ఎన్సీసీ ఆంధ్రా బెటాలియన్ కల్నల్ ఉదయ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ మహేశ్, యూనివర్సిటీ ఎన్సీసీ ఆఫీసర్ హరినాగేంద్ర, వివిధ స్కూళ్ల నుంచి విచ్చేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలి

వట్టిచెరుకూరు, జూన్ 9, ప్రభాతవార్త : చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సాహించాలని కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. దివ్యశ్రీ పేర్కొన్నారు. మండలంలోని కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి సురక్షిత అభియాన్ కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గర్భిణీలకు ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి, పౌష్టికాహారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యురాలు దివ్యశ్రీ, ప్రత్తిపాడు సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పోషక ఆహార భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం



అడుగులు వేస్తుందని, అందులో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అంగనవాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. రక్త హీనతతో ఉన్న మహిళలకు బలహీనంగా, అనారోగ్యంతో జన్మించి శిశువులు చనిపోతారని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. మహిళల్లో రక్తహీనత కారణంగా చిన్నారులు పౌష్టికాహారం లోపాన్ని అధిగమించేందుకు గర్భిణులు, బాలింతలు ఏ సమయంలో ఎలాంటి అహారం తీసుకోవాలి, ఏ రకమైన భోజనం తీసుకోవాలనే అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు తప్పనిసరిగా అనుబంధ ఆహారం ఇవ్వాలని సూచించారు. తృణధాన్యాలు, మునగాకు, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడం వలన పోషణ కలుగుతుందని వివరించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎనుముల పోతురాజు 37 మంది గర్భిణీలకు పాయసం, మజ్జిగ, స్వీట్ హాట్ మరియు వాటర్ బాటిల్స్ అందించారు. కార్యక్రమంలో గైకాలజిస్ట్ డాక్టర్ హిమబిందు, సి హెచ్ ఓ కె. విజయ సుశీల, పిహెచ్ఎన్ ఎం. లక్ష్మికుమారి మరియు సూపర్వైజర్స్ లు రత్నప్రియ, వెంకటేశ్వరరావు, స్టాఫ్ భాగ్యలక్ష్మి, ఎల్టి అంకేష్, ఎం.ఎల్ హెచ్పి లు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఆషా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వద్దు పచ్చిరొట్ట ఎరువులు వాడండి

వట్టిచెరుకూరు( ప్రత్తిపాడు), జూన్ 9, ప్రభాతవార్త: రసాయన ఎరువులు వాడొద్దు, పచ్చిరొట్టె ఎరువులు వాడండని రైతులకు ఆత్మ పిడి జివెంకటేశ్వరరావు తెలియజేశారు. మండలంలోని గొట్టిపాడు గ్రామంలో మంగళవారం కేత్ మాత భాచావో అభియాన్ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆత్మ పిడి పాల్గొని మాట్లాడుతూ.. అధిక మోతాదులో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల మట్టిలోని సహజమైన బ్యాక్టీరియా మరియు వానపాములు నశిస్తున్నాయన్నారు. వీటిని తగ్గించి, భూమికి ప్రాణం పోయడమే కేత్ మాత బచావో అభియాన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. భూమిని రక్షించుకోవాలంటే సేంద్రియ ఎరువులైనా పశువుల ఎరువు, వర్మీ కంపోస్ట్ (వానపాముల ఎరువు), పచ్చిరొట్ట ఎరువులను, జీవన



ఎరువులు వాడటం వల్ల భూమికి సహజమైన పోషకాలు అందుతాయని చెప్పారు. జీవామృతం, నీటి యాజమాన్యం, బిందు సేద్యం, తదితర వాటి గురించి రైతులకు వివరించారు. ఏడీఏ యన్. మోహన్రావు మాట్లాడుతూ వర్షపు నీటి నిల్వలు, రైతులు తమ భూమికి ఖసాయిల్ హెల్త్ కార్డ్ఖ తీసుకోవడం ముఖ్యమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం, రైతులు, ఏఈవోలు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న నివాసితులు

గురజాల, జూన్ 9 ప్రభాతవార్త : పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల పాత సాంబశివ రైస్ మిల్లు





స్థలంలో సెల్ టవర్ నిర్మాణాన్ని ఆ ప్రాంత వాసులు మంగళవారం అడ్డుకున్నారు. గృహాల మధ్య సెల్ టవర్ నిర్మాణం జరుపవద్దంటూ గత నెలలో ఆ ప్రాంత వాసులు ర్యాలీ జరిపి మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఆతరువాత కొద్ది రోజులు నిర్మాణం ఆగిపోయి మరలా పనులు ప్రారంభం కావడంతో సుమారు 400 మంది స్థానికులు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. టవర్ నిర్మాణం వలన రేడియేషన్‌తో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్థానికులు జేసీబీల సాయంతో టవర్ నిర్మాణం కోసం తీసిన గుంతను పూడ్చివేశారు.

## వైసీపీ మైనార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నాసర్ సైదా



గురజాల, జూన్ 9 ప్రభాతవార్త : వైసీపీ గురజాల మండల మైనార్టీ సీనియర్ నేత షేక్ నాసర్ సైదా వైసీపీ రాష్ట్ర మైనార్టీ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి తనకు పదవిని అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడం పట్ల పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకుడు యెనుముల మురళీధరరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తెనాలిలో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన కమిషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్9(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మంగళవారం పట్టణం లోని ఎడ్ల లింగయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను, కాలువలను పరిశీలించారు. కాలనీలోని ప్రతి వీధి తిరిగి కాలువలను పరిశీలించారు. కాలువలలో చెత్త ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని, కాలువలలో నీటిపారుదులకు ఆటంకం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరిగే విధంగా చూడాలని, తడి చెత్త ,పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొందరు తమకు ఆధార్



కార్డులు, ఇతర గుర్తింపు పత్రాలు లేవని చెప్పడంతో, ఎడ్ల లింగయ్య నగర్ కాలనీలో నివసించే పేద ప్రజలకు ఎవరికైతే ఆధార్ కార్డులు, ఇతర గుర్తింపు కార్డులు , లేకుండా ఉన్నారో వారిని గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బంది ద్వారా సర్వే చేయించి పూర్తి వివరాలను తో కూడిన నివేదికను సమర్పించాలని ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. కమీషనర్ వెంట ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ధారా రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంధన ధరలు తగ్గించాలంటూ వామపక్షాల రాస్తారోకో

తెనాలి జూన్9(ప్రభాతవార్త): ఇటీవల కేంద్రప్రభుత్వం పెంచిన ఇంధన ధరలు తగ్గించాలంటూ, వామపక్ష పార్టీల పిలుపు మేరకు, మంగళవారం పట్టణం లోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిపిఎం పట్టణ కార్యదర్శి కే.బాబు ప్రసాద్ మాట్లాడుతూ, పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగటం మన పాలకుల పుణ్యమేనని చెప్పారు. ఇజ్రాయిల్ దేశం వెళ్లి మన ప్రధాని ఆ దేశ అధ్యక్షుడు ఒక ఫాసిస్ట్ ను పాలస్తీనాకు వ్యతిరేకంగా, ఇరాన్కు వ్యతిరేకంగా ఇరాన్ అధ్యక్షుడుని చంపిన ఆయన ను కౌగిలించుకుని ఆయన మన దేశానికి గాడ్ ఫాదర్ అని వర్ణించినారని, ఆ విధంగా గల్ఫ్ దేశాలకు మనం దూరం అయినామని చెప్పారు. అమెరికా మరియు ఇరాన్ మధ్య యుద్ధము వలన మనకు



సంబంధం లేకపోయినా ముడి చమురు కొరత, మరియు పెట్రోలు, డీజిల్ సిఎన్జి, ఎల్పిజి గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో అన్ని రకాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి కుండా చౌకగా ముడి చమురు అమ్మే దేశాల నుండి కొనుగోళ్లు చేయాలని అన్ని రకాల పన్నులను తగ్గించాలని మన దేశ సామర్థం పెంచు కోవాలని, ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్జిసి కెపాసిటీ పెంచాలని దానికి నిధులు కేటాయించాలని కేజీ బేసిన్ లో మనకు రావాల్సిన వాటా గ్యాస్ రాబట్టాలని ,ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా రాస్తారోకో చేపట్టాలని 8 వామపక్షాలు నిర్ణయించారు అని అందులో భాగంగానే తెనాలి లో రాస్తారోకో చేపట్టామని చెప్పారు. సిపిఐ నాయకులు కే.బెన హర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి భారాలు వేస్తున్నది అని చెప్పారు మన దేశ అలీన విధానం విడనాడుట వలన అమెరికా తో అంత కాగుతున్న వలన ప్రజల కు ఈ అనవసర ఇబ్బందులు వచ్చి పడ్డాయి అని చెప్పారు. పోరాటాలు ఉధృతం చేయాలని అప్పుడే పాలకులు దిగి వస్తాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొల్లి ముంత కృష్ణ, గోపి, సిపిఎం నాయకులు షేక్.హుస్సేన్ వలి ,ఎస్..సుబ్రహ్మణ్యం , పి రాజశేఖర్, ఈశ్వరయ్య, ప్రజా సంఘాల నాయకులు, షేక్ అహ్మద్ హుస్సేన్ , మాగంటి యలమందయ్యా , కే కృష్ణ ,ఉమామహేశ్వరరావు, శెట్టి ఏసోబు, బాల కోటేశ్వరరావు, జి. వెంకట సుబ్బయ్య, కే. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని వామపక్షాల డిమాండ్

క్రోసూరు, జూన్ 9 ప్రభాతవార్త: పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని వామపక్షాలు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గం మండల కేంద్రమైన క్రోసూరులోని అందుకూరు రోడ్డు సెంటర్లో మంగళ వారం జరిగిన రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. రవిబాబు మాట్లాడుతూ యుద్ధం పేరుతో పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ ధరలను బిజెపి మోడీ ప్రభుత్వం పెంచడం దుర్మార్గమని సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రవిబాబు అన్నారు. వామపక్షాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా క్రోసూరు లోని అందుకురు రోడ్డు సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ యుద్ధం పేరుతో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచిందని ఆయన ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రజల మీద భారాలు వెయ్యమని ఎన్నికల ప్రచారం సందర్భంగా మాట్లాడిన మోడీ ఎన్నికల ఫలితాలు విలువడిన వెంటనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను పెంచడం ప్రజలను వంచించటమే అని ఆయన ప్రశ్నించారు. వాణిజ్య గ్యాస్ ధరను పెంచటం వలన ప్రజలు టిఫిన్ చేయాలన్న జేబు కాలి అవుతుందని ఈ ధరలు పెరగటం వలన నిత్యవసర వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెరిగాయని తెలిపారు. భవిష్యత్తులో ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా జరగనున్నటువంటి ఆందోళన పోరాటాలలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. అలాగే సిపిఐ క్రోసూరు మండల కార్యదర్శి పోతగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజల మీద వేస్తున్న భారాలను రాష్ట్రంలో ఉన్న పార్టీలు వ్యతిరేకించకుండా పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని ప్రజలు యువకులు ఆలోచించాలని భవిష్యత్తు ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు అధ్యక్షత వహించగా నాయకులు రావెళ్ల వెంకటేశ్వర్లు, ఏపూరి వెంకటేశ్వర్లు, జడ పేతురు నాగేశ్వరరావు, కంచేటి పెద్దబ్బాయి ,యాదగిరి, నాగరాజు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల పుణ్యక్షేత్ర శంఖుస్థాపనను జయప్రదం చేయండి:

### ఎంఆర్పిఎస్ జాతీయ అధికారప్రతినిధి ధర్మారావు మాదిగ

తెనాలి జూన్9(ప్రభాతవార్త): జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడిలో జరిగే మాదిగల పుణ్యక్షేత్ర శంఖుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి ఉన్నం ధర్మారావు మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ, మాదిగల పుణ్యక్షేత్రంలో ఆదిజాంబ



వంతుడు, అరుంధతి, కక్కయ్య విగ్రహాలతో పాటు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులుబాసిన అమరుల విగ్రహాలు కూడా ప్రతిష్ఠిస్థామని పేర్కొన్నారు. జులై 7న ఈదుమూడిలో జరిగే శంఖుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, కవులు, కళాకారులు, మేధావులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15న దుగ్గిరాల మండలంలోని చిలువూరులో జరిగే రాష్ట్ర అధ్యక్షులు షాలేం రాజు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు చిలువూరి నాగరాజు మాదిగ, జిల్లా ఇన్చార్జ్ కొమరాల శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ, ఉన్నం భరత్ మాదిగ, ఉన్నం ఇమ్మానియేలు మాదిగ, ఉన్నం ప్రసాద్ మాదిగ, బళ్ళా వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో తెనాలి యువతికి రజత పతకం



తెనాలి జూన్9(ప్రభాతవార్త): చెన్నైలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో తెనాలి పట్టణానికి చెందిన షేక్ షబీనా అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. సోమవారం జరిగిన ఈ పోటీల్లో 84 కిలోల విభాగంలో షబీనా రజిత పతకం సాధించింది. గతంలో వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన షబీనా ఈసారి జాతీయస్థాయిలో రాణించటంతో, క్రీడాభిమానులు, స్నేహితులు, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు సత్కరించి అభినందనలు తెలిపారు. జాతీయస్థాయిలో తెనాలి పట్టణానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని, అద్భుతమైన విజయాలను సొంతం చేసుకోవాలని, వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉచితవైద్య శిబిరాలను సద్వినియోగించుకోండి:

### మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ

తెనాలి మున్సిపాలిటీ జూన్9(ప్రభాతవార్త): ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఐతానగర్ లో, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ వారి సౌజన్యంతో, స్వర్గీయ నన్నపనేని బుచ్చయ్య సుశీల దంపతుల జ్ఞాపకార్థం, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఉచిత క్యాన్సర్ వ్యాధి నివారణ అవగాహన వైద్య శిబిరంనకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకొని ఆరోగ్యాన్ని



కాపాడుకోవాలని, నిర్లక్ష్యం వహించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా మహిళల ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి తెనాలి పట్టణం మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వైద్య చికిత్స పొందారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత


నగరం, జూన్ 8, ప్రభాతవార్త: యోగాతో శరీరం ,మనసు రెండిటికీ ఎన్నో రకమైన అద్భుతాలు జరుగుతాయని నగరం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మాధురి అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వద్ద యోగ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాని నేర్చుకోవాలని యోగాతో మానసిక ఆందోళన తగ్గుతుందని దీనివల్ల అనేక రోగాలను జయించవచ్చు అని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న బిజీ జీవితంలో యోగాతో ప్రశాంతత కలుగుతుందని, క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంచుకోవచ్చు అని తెలియజేశారు. ప్రతి



ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకుని యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి


కొల్లూరు, జూన్ 9 (ప్రభాతవార్త) : బాల్య వివాహాల నిర్మూలనకు అధికారులతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. మంగళవారం కొల్లూరు 1 అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ సునీత ఆధ్వర్యంలో కిశోర వికాసం ముగింపు కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు బాల్య వివాహాలు విద్యాబోధన తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో సునీత మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలను తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. బాల్య వివాహాల జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎక్కువగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. బాలికలపై దృష్టి సారించి మహిళ పోలీసు సేవలను వినియోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరగడానికి సంబంధించిన సామాజిక ఆర్థిక కారణాలు స్పష్టమైన



అంశాలను విశదీకరించాలని అన్నారు. బాలికలకు విద్యపై దృష్టి సారించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. సమావేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాలికల చేత ప్రతిజ్ఞ కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శులు కల్పన, శిరీష, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం.. ప్రజలు సద్వినియోగించుకోండి

కొల్లిపర, జూన్ 9 ప్రభాతవార్త: వేసవికాలంలో గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రదానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీహ మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాల మేరకు మందులు వాడుకోవాలన్నారు.. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ప్రతి నెలా నిర్వహించు ఎఫ్‌పీసీ క్యాంపులో



మంచంలో ఉన్నవారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్య సదుపాయం కల్పించనున్నట్లు తెలియజేసారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ప్రతి నెల తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి నాగరాజు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధరలు తగ్గించండి...ప్రజలను ఆదుకోండి

కొల్లిపర, జూన్ 9 (ప్రభాతవార్త: డీజిల్..పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించి ప్రజలపై భారం తీసివేయాలని సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి శివసాంబిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపరలో



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీజిల్..పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలంటూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ గత 12 ఏళ్ళు మోడీ పాలనలో జరిగిన వైఫల్యాన్ని యుద్ధం సాకుతో ప్రజలు కోలుకోలేని విధంగా దెబ్బతీసారన్నారు. డీజిల్..పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించి ప్రజలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోటా చంద్రశేఖర్, కొల్లిపర గోపి, పాముల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఫామాయిల్ సాగుపై రైతులకు అవగాహన

కారంపూడి, జూన్ 9 (ప్రభాతవార్త: మండల పరిధిలోని పెదకొదమగుండ్ల గ్రామంలో జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు, గురజాల ఉద్యాన అధికారి వై.మోహన్ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఆయిల్‌ఫాం సాగు, వచ్చే రాయితీ గురించి వివరించారు. బిందు సేద్యం ద్వారా కూడా ఈ పంటను సేద్యం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో కారంపూడి మండల వ్యవసాయాధికారి నరసింహారావు, గ్రామ ఉద్యాన సహాయకులు హాజర, రజియా, దస్తగిరి, ఆయిల్‌ఫామ్ ఏరియా మేనేజరు నవీన్, సిబ్బంది సాయి శివరామకృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు కావాల్సిన వారు ఏరియా మేనేజరు నవీన్‌ను 8712691619 ఫోన్ నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

## పీహెచ్‌సీలో సురక్షిత మాతృత్వ అభియాన్

కారంపూడి, జూన్ 9 (ప్రభాతవార్త: స్థానిక పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో వైద్యాధికారి డా॥ కె.లక్ష్మీమౌనిక, డా॥ ఎం.రమ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షిత గర్భిణులు, ఆరోగ్యవంతమైన తల్లులు, స్ట్రాంగర్ ఇండియా కోసం గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గర్భిణులు రక్తపరీక్ష, మూత్ర పరీక్ష, రక్తపోటు పరీక్షలు చేసుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం గురించి అవగాహన కల్పించారు. వ్యాధినిరోధక టీకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ కె.మల్లయ్య, పీఎల్ మస్తాన్‌వలి, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ర్యాలీ

కారంపూడి, జూన్ 9 (ప్రభాతవార్త: వామపక్షాల ఆధ్వర్యంలో నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కారంపూడి బస్టాండ్‌లో ర్యాలీ నిర్వహించారు. నాగులేరు వంతెన వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకోలో భారత కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యమ్రంలో మండల కార్యదర్శి షేక్ సైదా, జక్కంపూడి పద్మ, రైతు సంఘం కార్యదర్శి మేకపోతు చిన కోటిరెడ్డి, కారంపూడి పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, నూనె వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, చిన్నిబాయి, వరలక్ష్మి, హనుమంతు, మల్లమ్మ, వెంకటేశ్వర్లు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫొటోలు: 1ఎంసీఎల్9: కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, బాలికలు

## 3వ వార్డులో కిశోర వికాసం

మాచర్ల, జూన్ 9 (ప్రభాతవార్త: స్థానిక 3వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కిశోర బాలబాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత, జీవిత నైపుణ్యాలు, ఆత్మ విశ్వాసం పెంపొందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సీడీపీ టి.కృష్ణవేణి ముఖ్యఅతిథిగా హాజరై బాలికలకు విలువైన సూచనలు అందించారు. సూపర్‌వైజర్ వి.దుర్గ మాట్లాడుతూ కిశోర బాలికలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకొని విద్యలో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు విద్య ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో బాలికలు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ఎంపికల్లో 37 మంది ఎంపిక

విజయపురిసౌత్, జూన్ 9 (ప్రభాతవార్త: స్థానిక న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. టీవీఎస్ బ్రేక్స్ కంపెనీకి కళాశాల విద్యార్థులు 37 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అకడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా॥ నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ బి.నరసింహారావు, టీపీఓ వైవీ రాజారెడ్డి, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు అభినందించారు.

## మీ భూమి - మీ హక్కు ద్వారా శాశ్వత భద్రత: ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, జూన్ 9 (ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీ భూమి - మీ హక్కు కార్యక్రమం రైతులకు శాశ్వత భద్రతను కల్పిస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల మండలం ముత్యాలంపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రశాంతత నెలకొనాలంటే భూ వివాదాలకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఫిర్యాదుల్లో దాదాపు 75 శాతం భూములకు సంబంధించినవేనని తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గత పాలనలో భూరికార్డుల్లో జరిగిన అవకతవకల కారణంగా అనేకమంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కొందరి ఆస్తులను ఇతరుల పేర్లతో నమోదు చేసి రుణాలు పొందిన ఘటనలు ఉదా చోటు చేసుకున్నాయన్నారు. రీసర్వే వల్ల భవిష్యత్తులో భూముల కొనుగోలు సమయంలో టైటిల్ క్లియర్‌గా ఉందో లేదో సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని, అందువల్ల రైతులు సర్వే జరిగే సమయంలో తప్పనిసరిగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటికే జమ్మలమడక, రాయవరం, తాళ్లపల్లి, నాగులవరం, కంభంపాడు తదితర గ్రామాల్లో సుమారు 8600 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు కిరణ్‌కుమార్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గుండాల శ్రీనివాసరావు, హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసపూరిత పాలనకు రెండేళ్లు

- కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల, జూన్ 9 (ప్రభాతవార్త: మహాత్మాగాంధీ సాక్షిగా, ఎన్నికల ముందు ప్రజాక్షేత్రంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలను వంచించిన చంద్రబాబు నాయుడు మోసపూరిత పాలనకు రెండేళ్లు నిండాయని పల్నాడు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటుకు నిరసనగా మాచర్ల పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి నల్ల బెలూన్లను గాల్లోకి ఎగురవేసి నిరసన వ్యక్తం చేశారు.

**సూపర్‌సిక్స్ కాదు.. సూపర్ మోసం!**

ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పేరుతో మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులను చంద్రబాబునాయుడు నమ్మించి గొంతు కోశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టి ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డ నిధి పథకం ఎటుపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగభృతి ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని, మహిళలకు ఆర్థిక భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

**రెడ్‌బుక్ రాజ్యాంగం – రాజకీయ కక్ష సాధింపు**

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సాగిన సంక్షేమ పాలనను పూర్తిగా పక్కన పెట్టేసి, రెడ్ బుక్ రాజ్యాంగం తో రాజకీయ కక్ష సాధింపు చర్యలకే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తు ఉందని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చేతకాని ప్రభుత్వం, కేవలం ప్రచార ఆర్భాటాలు, రంగుల ప్రకటనలతో కాలం గడుపుతోందని విమర్శించారు. గ్రామగ్రామాన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామన్నారు. విస్తృత స్థాయిలో అవగాహన, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ ముఖ్య నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దుర్గిలో జిల్లా వ్యవసాయాధికారి పర్యటన

మాచర్ల, జూన్ 9 (ప్రభాతవార్త: దుర్గి మండలంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు మంగళవారం పర్యటించారు. ఇందులో భాగంగా రైతులకు ఫార్మర్ యాప్ గురించి అవగాహన కల్పించారు. కచ్చితంగా ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, యాప్ పనితీరును వివరించారు. యాప్ ద్వారానే మందు కట్టలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. డీలర్లకు యాప్ గురించి అవగాహన కల్పించారు. శ్రీలక్ష్మి నరసింహ ట్రేడర్స్ మందుల దుకాణంలో తనిఖీలో నిర్ధారించిన లైసెన్స్ ఫాం 0 ఇంక్యూబేషన్ లేనందున 180 టన్నుల ఎరువును స్టాప్ సేల్ చేశారు. సుమారు 60 లక్షల విలువ చేసే ఎరువుల అమ్మకాన్ని నిలిపివేసినట్లు ఆయన పేర్కొన్నారు.


## కష్టకాలంలో ప్రమాదబీమా ఆసరాగా నిలుస్తోంది: ఎమ్మెల్యే



మాచర్ల, జూన్ 9 (ప్రభాతవార్త: పార్టీ కార్యకర్తల కష్టకాలంలో వారి కుటుంబానికి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన దేవళ్ల అమరలింగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా రూ.5 లక్షల నగదు చెక్కును ఆదివారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మంజుల అంజి, తిరుమలకొండ జమలయ్య, తమ్మిశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేకి సిద్ధంగా ఉండాలి

పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని, అందుకు



సంబంధించి బిఎల్వోలు సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన బిఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటి సర్వే ప్రారంభమయ్యేలోపు ప్రతి బిఎల్వో తమకు కేటాయించిన ఓటర్ల జాబితా మ్యాపింగ్‌ను పూర్తి చేయాలన్నారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్నటువంటి బిఎల్వోల నుంచి వివరణ కోరారు. నూరుశాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాల్సిందేన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా మ్యాపింగ్ శాతాన్ని స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. తక్కువ శాతం పూర్తయిన బిఎల్వోలపై ఆగ్రహ ం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు సర్ మ మ్యాపింగ్ 65.42శాతం మాత్రమే పూర్తయినట్లు చెప్పారు. పెదకాకాని మండలంలో-64.41శాతం, చేబ్రోలు మండలంలో-62.68శాతం, పొన్నూరు అర్బన్ పరిధిలో-68.46శాతం, పొన్నూరు రూరల్ పరిధిలో-66.89శాతం పూర్తయిందన్నారు. మిగిలిన పోలింగ్ శాతాన్ని కూడా బిఎల్వోలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నల్లపు మౌనిక, కంప్యూటర్ ఆపరేటర్స్ సయ్యద్ లాల్, షేక్ సిరాజుద్దిన్ తదితరులున్నారు.

## వైద్యశాలల నిర్వాహకులు హానికర చెత్తను విడిగా అందజేయాలి

పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త: పట్టణంలోని వైద్యశాలల నిర్వాహకులు తప్పనిసరిగా హానికర చెత్తను విడిగా అందజేయాలని మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు కోరారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో ప్రైవేట్ వైద్యశాలలను సందర్శించి



అక్కిడి సిబ్బందికి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. తడి, పొడి, హానికర, ప్రత్యేక వ్యవర్థాల చెత్తను విడివిడిగా అందజేయాలన్నారు. వైద్యశాలల నుంచి వచ్చే హానికర చెత్త అయిన సిరంజులు, సెలెన్ ఖాళీ బాటిళ్ళు, తదితరలను విడిగా అందించాలన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుక ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సిరంజులను కాలువల్లో వేయడం ద్వారా పారిశుద్ధ్య కార్మికులు కాలువలు శుభ్రపరిచే సమయంలో వారికి హాని కలిగించే అవకాశం ఉందన్నారు. రోడ్లపై వేసినా పాదచారులకు, బాటసారులకు అవి గుచ్చుకొని ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చెత్త సేకరణకు సంబంధించిన అంశంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది, నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోలు-డీజిల్ ధరలు రద్దు చేయాలి

పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు-డీజిల్ ధరలను రద్దు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు స్థానిక ఐలాండ్ సెంటర్‌లో పెరిగి పెట్రోలు-డీజిల్ ధరలకు నిరసన తెలిపారు. గత నెలలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం కేవలం 11రోజుల్లోనే పెట్రోలు, డీజిల్ ధరలను పది రూపాయల మేరకు పెంచిందన్నారు. దీని ద్వారా ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు ఎంతో




ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆటో డ్రైవర్లు జీవనోపాధిని కోల్పోయారన్నారు. పెరిగిన పెట్రోలు-డీజిల్, గ్యాస్ ధరల వల్ల ప్రజానీకం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్రం ప్రభుత ్వం కళ్ళు తెరచి పెంచిన డీజిల్-పెట్రోలు దరలను అదుపు చేయాలని కోరారు. సమావేశంలో ఆరేటి రామారావు, మిక్కిలిబాబూరావు, జి.వెంకయ్యచారి, మోదుకూరి రామకృష్ణ, ఎం.శివనాంచారయ్య, బాజి, రాంబాబు, ఆంజనేయులు, తిరుపతి, వెంకయ్య సీతారామయ్య, నాజర్, వలి, అంకేష్:, నాగరాజు, ప్రసాద్ తదితరులు న్నారు.

## విద్యావ్యవస్థలో ఒకటి-రెండు తరగతులు పునాది వంటివి

పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త: విద్యావ్యవస్థలో ఒకటి, రెండు తరగతులు పునాది వంటివని, పునాది ఎంత బలంగా ఉంటే భవిష్యత్తులో పై తరగతుల్లో రాణిస్తారని విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు బి.లింగేశ్వరరెడ్డి సూచించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ఉపాధ్యాయులు శిక్షణా తరగతుల శిబిరాన్ని లింగేశ్వరరెడ్డి సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు



జిఎఫ్ఎల్ఎన్ అమలు కోసం కృషి చేయాలని, విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు అభ్యాసాలు ఎక్కువ చేసేలా ప్రోత్స హించాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. గణితం, ఆంగ్లంలలో విద్యార్థులు ఇష్టంగా అభ్యసించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ ఏడాది కాకుమాను, పొన్నూరు మండలాల్లో మొదటి తరగతిలో విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా పెరిగాయన్నారు. అందుకు మండల విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయుల కృషి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు దూపం రాజు, కొల్లి విజయభాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.తులసిరాణి, డిఆర్పీలు శ్రీనివాసమూర్తి, కోటేశ్వరరావు, సద్గుణరావు, లక్ష్మీనారాయణ, దీక్ష కోఆర్డినేటర్లు బి.హనుమంతప్రసాద్, పి.రవికుమార్, సిఆర్ఎంటిలు, పిటిఐలు పాల్గొన్నారు.

## బిఎల్వోలందరూ సర్వే మెటీరియల్ తీసుకోవాలి

పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) ఓటర్ల జాబితాను పకడ్బందీగా, పారదర్శకంగా మార్చడానికి నిర్వహించే సమగ్ర తనిఖీ మరియు సవరణ కార్యక్రమాన్ని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) అంటారని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ చెప్పారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహించే ఇంటింటి సర్వేకి సంబంధించిన కిట్లను బిఎల్వోలకు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మాట్లాడుతూ చనిపోయిన, డూప్లికేట్ ఓటర్ల పేర్లను తొలగించి, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం ఈ



ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఓటర్ల జాబితాలో మరణించినవారి పేర్లు, నకిలీ ఓట్లు, ఒకే వ్యక్తికి వేర్వేరు చోట్ల ఉన్న ఓట్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. 18సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి, వారి పేర్లను కొత్తగా నమోదు చేయాలన్నారు. బిఎల్వోలు ప్రతి ఇంటికి తిరిగి, ఓటరు వివరాల సమగ్రతను పరిశీలించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి, అర్హులైన త్రి ఒక్కరికీ ఓటు హక్కు దక్కేలా చూడడానికి ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత కీలకమన్నారు. బిఎల్వోలకు ఇచ్చిన కిట్‌లో 17రకాల వస్తువులు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. బిఎల్వోలకు ఈ వారంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. శిక్షణలో పొందిన అనుభవాలను ఇంటింటికి తిరిగి సేకరించాలన్నారు. తద్వారా ఓటర్ల జాబితా పక్కాగా తయారీకి మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ షేక్ కరీముల్లా, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ నల్లపు మౌనిక, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్ లాల్, షేక్ సిరాజుద్దీన్ తదితరులున్నారు.

## న్యాయవాదులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

పొన్నూరు, జూన్ 9, ప్రభాతవార్త: న్యాయవాద వృత్తిలో విజయాన్ని సాధించాలంటే కఠోర శ్రమ, నిరంతర అధ్యయనం, పరిశోధనతో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం అత్యవసరమని విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న న్యాయవాదుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. న్యాయ వ్యవస్థ దేశంలో సమర్థవంతంగా పనిచేస్తోందని, దానిలో భాగస్వాములైన యువ న్యాయవాదులు ప్రజలకు



మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. న్యాయ విద్యార్థులకు ప్రధానంగా రెండు అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఒకటి న్యాయమూర్తులుగా ఎదగడం, మరొకటి కార్పొరేట్ రంగంలో న్యాయ నిపుణులుగా సేవలందించడమన్నారు. న్యాయమూర్తిగా ఎదగడం కష్టసాధ్యమైన మార్గమైనప్పటికీ, విజయవంతమైతే వందలాది మందికి న్యాయం చేసే అవకాశం లభిస్తుందన్నారు. న్యాయపరమైన అంశాల్లో పట్టు సాధించడానికి తాను కూడా విస్తృతంగా అధ్యయనం చేయాల్సి వచ్చిందన్నారు. సమావేశాలకు సరైన సిద్ధతతో వెళ్ళకపోతే ఎవరూ పట్టించుకోరని, కృషి ద్వారానే గౌరవం లభిస్తుందన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు(ఏఐ)న్యాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందన్నారు. ఏఐఎల్‌యూ అఖిల భారత కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్ర ప్రసాద్, ఏఐఎల్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, నర్రా శ్రీనివాసరావు, విశ్రాంత జడ్జి జీవి కృష్ణయ్య, తుమ్మేటి రమేష్, తుమ్మల శ్రీకుమార్, సీవీఎల్ఎన్ మూర్తి, బైరపునేని నరేష్, విశ్రాంత జిల్లా జడ్జి యు.సత్యారావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన న్యాయవాదులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసంతో మహిళా సాధికారత సాధ్యం

రేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, సాధికారతకు కిశోరి వికాసం కార్యక్రమాలు ఉపయోగపడుతున్నాయని రేపల్లె ఐసిడిఎస్ సిడిపివో ఎం.సుచిత్ర చెప్పారు. మంగళవారం పట్టణంలోని త్రిబుల్ ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కిశోరి వికాసం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా లక్ష్యాలతో బాలికలు ప్రగతి సాధించవచ్చని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. ఆడ పిల్లల పెంకం, విద్యాభివృద్ధికి తల్లులు విశేషంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించాలని సుచిత్ర కోరారు. నెల రోజుల పాటు నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమం సందర్భంగా ఆయా పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హిమబిందు, నాగలక్ష్మి, రాధిక, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్ల నమోదుపై అప్రమత్తంగా ఉండాలి


రేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:రాబోయే ఎన్నికల కోసం ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, నూతన ఓటర్ల నమోదు వంటి కీలకమైన అంశాలపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ పత్తిపాటి సీతారామ యోగిని, పాలపాటి రాజ్యలక్ష్మి మెమోరియల్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతం కోసం




రేపల్లె నియోజకవర్గంలోని బూత్ లెవల్ ఏజంట్ల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు. ఓట్లు గల్లంతు కాకుండా చూడటంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగ మోహన్ కృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు రెండేళ్ళ వెన్నుపోటు పాలనలో అన్ని వర్గాలకు నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ మోసపూరిత హామీలను గమనిస్తున్న ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత వైకాపా శ్రేణులదేనన్నారు. బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని చెప్పారు. పార్టీ ప్రోగ్రాం టాస్క్ ఫోర్స్ టీమ్ ప్రతినిధి అవుతు శ్రీనివాసరెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, రేపల్లె నియోజకవర్గ పరిశీలకుడు అడపా శేషు ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు బి.శ్రీనివాసరావు, చిత్రాల ఓబేదు, కరేటి శేషగిరిరావు, సిహెచ్.బాలాజీ, ఎస్.ప్రభుకిరణ్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా

రేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్లు తొలగింపుతో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రేపల్లె విద్యుత్‌శాఖ ఎఇ కార్యాలయం ఎదుట విద్యుత్ వినియోగదారులు ధర్నా చేశారు. 100 కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతం నుండి ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించడం అన్యాయమని ఆందోళన వెలుబుచ్చారు. విద్యుత్ లోవోల్టేజీ సమస్య ఏర్పడిందని, ఫ్యాన్లు తిరగడంలేదని, నీటి మోటార్లు పనిచేయడం లేదని వినియోగదారులు పేర్కొన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎఇ, ఎడిఇలకు



వినతిపత్రాలు సమరి ్పంచారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీనివ్వడంతో ధర్నా ముగించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ కె.రవికుమార్, నాంచారమ్మ, రాంబాబు, వెంకటేశ్వరమ్మ, కె.గోపి, ఆశీర్వాదం, s.రమేష్, డి.ఆగస్టీన్, వై.నవీన్, కె.మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో వామపక్షాల రాస్తారోకో

రేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లె బస్టాండ్ సెంటరు వద్ద రాస్తారోకో నిర్వహించారు. సామాన్య ప్రజలపై ఆర్థిక భారం ఏర్పడుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడంలేదని ఆందోళన వెలుబుచ్చారు. కృష్ణా, గోదావరి కేజీ బేసిన్‌లో గ్యాస్ నిల్వలను 50 శాతం వాటాగా రాష్ట్రానికి ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, సిపిఐ సీనియర్ నాయకుడు కన్నెగంటి రమేష్, సిపిఐఎంఎల్ నాయకురాలు ఎం.శోభారాణి, కొప్పుల గోపి, సిహెచ్.లక్ష్మణ్, ఎం.ఈశ్వరరావు, కె.ఆశీర్వాదం, కె.రమేష్, డి.ఆగస్టీన్, వై.నవీన్, కె.మరియదాస్ తదితరులు పాల్గొన్నారు. రేపల్లె మండలంలోని పేటేరులో వామపక్ష కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మర్రివాడ వెంకట్రావు, కౌతరపు సీతారామయ్య, జానం భాస్కరరావు, జగ్గారపు కోటేశ్వరరావు, గోలి వీరరాఘవయ్య, డి.హేమాద్రి కోటేశ్వరరావు, కె.రాఘవ, చందోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. భట్టి ప్రోలు-చావలి రోడ్‌లో వామపక్షాల నాయకులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు జి.బాలాజీ, సిపిఎం భట్టి ప్రోలు మండల కార్యదర్శి పి.మనోజ్ కుమార్, ఎం.సత్యనారాయణ, జి.నాగరాజు, బి.నాగమల్లేశ్వరరావు, అహరోను, డి.సత్యనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కోడిపందాలలో 11 మంది అరెస్ట్


రేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:మండలంలోని రావిఅనంతవరంలో కోడిపందాల స్థావరంపై దాడులు నిర్వహించి 11 మందిని అరెస్ట్ చేసినట్లు రేపల్లె పట్టణ సిఐ బి.అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. రెండు కోడిపుంజులు, రూ.23,800 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## టైప్ పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

రేపల్లె, జూన్ 9, ప్రభాతవార్త:రాష్ట్రంలో టైప్ రైటింగ్ పరీక్షల ఫీజు గడువు ఈ నెల 21వ తేదీ వరకు పొడిగించారని ఎపిటిఎస్ఐఎ గౌరవాధ్యక్షుడు సి.వి.మోహన్‌రావు మంగళవారం తెలిపారు. ఈ నెల 4వ తేదీతో ఫీజుల చెల్లింపు గడువు ముగిసినప్పటికీ ఎండల తీవ్రత, విద్యార్థులకు అవసరమైన ధృవపత్రాలు పొందేందుకు విద్యా సంస్థల సెలవులను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బిటెట్ కార్యదర్శి రెండు వారాల పాటు పొడిగిస్తూ అవకాశం కల్పించారని ఆయన వెల్లడించారు. అపరాధ రుసుంతో ఈ నెల 24వ తేదీ, తత్కాల్ విధానంలో ఈ నెల 28వ తేదీ వరకు ఫీజులు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని మోహన్‌రావు కోరారు.

## గుంటూరు జయరావు సేవలు ఎనలేనివి

గుంటూరు విద్య జూన్ 9 ప్రభాతవార్త: దివంగతులు గుంటూరు జయరావు సామాజిక సాంఘిక సేవలు ఎనలేనివనీ మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు అన్నారు. నల్లపాడు ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ నందు మంగళవారం దివంగతులు గుంటూరు జయరావు ఆదరణ ప్రార్ధన కూడిక వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నక్కా ఆనంద్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నక్కా ఆనందబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గుంటూరు జయరావు నల్లపాడు పంచాయతీ ఎస్సీ కాలనీ మెంబర్ గా పని చేసిన రోజులలో ఎస్సీ కాలనీ అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయడం ఎంతైనా అభినందనీయమని పేర్కొన్నారు. అజరామరమైన కీర్తి, అపారమైన ప్రేమ, అంతులేని ఆప్యాయత,



అందరి యెడల ఆదరణ అన్నీ కలగలసిన అరుదైన వ్యక్తిత్వం గుంటూరు జయరావుకి సొంతం అని కీర్తించారు. అనంతరం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు జయరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నల్లపాడు ఏ ఈ ఎల్ సి సంఘ డెలిగేట్ గుంటూరు పరిశుద్ధరావు మాట్లాడుతూ మా తండ్రి గుంటూరు జయరావు ఎంతో సమాజ స్ఫూర్తితో సమాజ చైతన్య సంఘాన్ని 35 సంవత్సరాల క్రితమే ఎంతో ముందు చూపుతో వ్యవస్థీకరించారని ఇప్పుడు ఆ సంఘం సమాజ సేవలో ముందుకు వెళ్తూ అన్ని అంశాలలో కూడా పాలి భాగస్తులుగా ఆ సంఘం నిలవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆదరణ కూడికకు విచ్చేసిన సంఘస్తులు, బంధువులు, ఆప్తులు, వివిధ పార్టీల నాయకులు, శ్రేయోభిలాషులు జయరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదరణ ప్రార్థన కూడికను నల్లపాడు స్థానిక ఏఈఎల్ సి సంఘ కాపరి చేబ్రోలు రవి, ఇతర సంఘ కాపరులు జై విద్యాసాగర్, కర్రా జోసెఫ్, సూరే కోటేశ్వరరావు, అంకిరెడ్డిపాలెం సంఘ కాపరి గుంటూరు ప్రకాష్, పాస్టరమ్మ లు జే సలోమి, అన్నామణి లు భక్తి ప్రవక్తుల మధ్య నడిపించారు. ఈ కార్యక్రమంలో పుల్లగూర ఆనంద్ బాబు, శానం రవి, గుంటూరు అబ్రహం ఉదయ్, సూరి హరీష్, కర్రా హనోక్, బెంజిమెన్, కర్రా ఫ్రాంక్లిన్, కెసిపి సిమెంట్ డీలర్ బిల్లా రాజేష్, విప్పర్ల విజయ్ భాస్కర్, గుంటూరు రత్నబాబు, గుంటూరు చైతన్య, గుంటూరు ప్రకాష్ బాబు, పచ్చల సత్యాన్వేష్, గోగులమూడి సుందర్ రావు, మేరుగా దేవదాస్, , దాసరి దేవరాజ్, కర్రీ చైతన్య, తాడిగిరి లోక, మేరీ, సూర్య శకుంతల, ఎల్ఐసి ఏజెంట్లు పి సుబ్బారావు, ఎస్ జగదీష్, సి హెచ్ శ్నిపారెడ్డి, పి నాగేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు సొంగ వెంకటరమణ గడ్డం కిరణ్ గడ్డం ప్రవీణ్ పాల్గొన్నారు.

10-6Pg5.qxdo/p:10-6Pg5.qxd 1/1/02 5:57 AM Page 1



# అప్పీలు విచారణకు 43యేళ్లా?

## - అలహాబాద్ హైకోర్టుపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, జూన్ 9:** అలహాబాద్ హైకోర్టు ఒక హత్య కేసు పరిష్కారంలో అసాధారణంగా 43ఏళ్ల ఆలస్యం చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది భారతదేశంలో నిరంతరంగా పేరుకుపోతున్న న్యాయపరమైన కేసుల సమస్యను ఎత్తి చూపుతోంది. నాలుగు దశాబ్దాలుగా నేరారోపణ నీడలో ఉన్న విజయ్ సింగ్ దాఖలు చేసిన అప్పీలును విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సుదీర్ఘ ఆలస్యాలు కేవలం పాటలకు గురిచేస్తున్నాయని, పేరుకు పోతున్న కేసులను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టును సుప్రీంకోర్టు ప్రశ్నించింది. తన సొంత సోదరుడిని హత్య చేసినందుకు కాన్పూర్ సెషన్స్ కోర్టులో దోషిగా నిర్ధారించబడిన విజయ్ సింగ్, తన శిక్షను సవాలు చేస్తూ దాఖలు చేసిన అప్పీల్ పై తీర్పు ఇవ్వడానికి అలహాబాద్ హైకోర్టు దాదాపు 43 ఏళ్లు తీసు కోవడంతో, నాలుగు దశాబ్దాలకు పైగా బెయిల్‌పైనే ఉన్నాడు. 1983 నవంబర్‌లో తన సోదరుడిని కాల్చి చంపినప్పుడు 28 ఏళ్ల యువకుడైన విజయ్, నత్తనడకన సాగే న్యాయ వ్యవస్థ కారణంగా ఇప్పుడు డెబ్బై ఏళ్ల వృద్ధుడిగా ఉన్నాడు. అతని క్రిమినల్ అప్పీలును పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యాన్ని "ఆందోళనకరమైన పరిస్థితి"గా అభివర్ణిస్తూ, అలహాబాద్ హైకోర్టులో న్యాయ పంపిణీ వ్యవస్థను అధ్యయనం చేయడానికి, పెండింగ్ కేసులను పరిష్కరించడానికి ఎలాంటి విస్తృత చర్యలు తీసుకోవచ్చునని సుప్రీంకోర్టు అభ్యర్థన పంపింది. విజయ్ తన అప్పీల్ ఫలితం కోసం ఎదురుచూస్తూ, కేవలం మూడు నెలలు మాత్రమే కస్టడీలో గడిపి, దాదాపు 43 ఏళ్లపాటు బెయిల్‌పైనే ఉన్నాడని ధర్మాసనం పేర్కొంది. దోషిగా నిర్ధారించబడటానికి వ్యతిరేకంగా చేసిన అప్పీలును హైకోర్టు ఫిబ్రవరి 9న కొట్టివేసిన తర్వాత ఆయన దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉన్నంత కాలం బెయిల్‌పైనే ఉండేలా నిర్ణయించింది. అలహాబాద్ హైకోర్టులో త్వరిత గతిన విచారణ జరిపేలా ఆదేశాలు కోరుతూ వ్యాజ్యదారులు తరచుగా సుప్రీంకోర్టును ఆశ్రయి స్తుంటారని ఎత్తి చూపుతూ, పాత కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే, న్యాయవాది జోహెబ్ హుస్సేన్ నుండి సూచనలు కోరింది. మూడు దశాబ్దాలకు పైగా పెండింగ్‌లో ఉన్న ప్రాసిక్యూషన్ అప్పీళ్లను కొట్టివేయడం ద్వారా పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించవచ్చని దవే సూచించారు, కేవలం కేసులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్నాయనే కారణంతో వాటిని కొట్టివేయడానికి తీర్పు ప్రక్రియ ప్రాథమిక సూత్రాలు అనుమతించవని ధర్మాసనం పేర్కొంది. అటువంటి విధానం ప్రజా ప్రయోజనాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని, అలాగే తమ వాదనలు వినిపించే అవకాశాన్ని కక్షిదారులకు దూరం చేస్తుందని హెచ్చరించింది. సుదీర్ఘ జాప్యాన్ని ఎత్తి చూపుతూ, విజయ్ సుప్రీంకోర్టులో తన అప్పీల్‌లో, తనకు ఇప్పుడు 72 ఏళ్లు వచ్చాయని, తన జీవితంలో ఎక్కువ భాగం ఒక నేరారోపణ నీడలోనే గడిపానని సమర్పించారు. "నాలుగు దశాబ్దాలకు పైగా, యవ్వనంలో, మధ్య వయస్సులో, ఇప్పుడు వృద్ధాప్యంలో కూడా, ఆయన ఈ నేరారోపణ నీడలోనే జీవించారు," అని పిటిషన్‌లో పేర్కొన్నారు. క్రిమినల్ అప్పీలు హైకోర్టులో 40 ఏళ్లపాటు పెండింగ్‌లో ఉండి, విచారణకు వచ్చి కొట్టివేయబడింది.




# కాక్రోచ్ పార్టీకి పోటీగా ఇష్క్ కరో పార్టీ

## - ప్రకటించిన సుప్రీం మాజీ జడ్జి కట్జూ - పేదరికం, నిరుద్యోగంపై పోరాడుతాం - టిఎంసి ఎంపి మహువా మొయిత్రాను ఆహ్వానించిన జస్టిస్ మార్కండేయ

**న్యూఢిల్లీ, జూన్ 9:** గత కొన్ని వారాలుగా 'కాక్రోచ్ జనతా పార్టీ' (సిజెపి) వార్తల్లో నిలిచిన తర్వాత, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మార్కండేయ కట్జూ 'ఇష్క్ కరో పార్టీ (ఐకెపి) అనే ఒక కొత్త పార్టీని స్థాపించారు. "దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి చేపట్టే ఒక ప్రయత్నం" అని కట్జూ పేర్కొన్నారు.తన కొత్త పార్టీలో చేరాలని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాకు కట్జూ ఆహ్వానం పంపారు. మరోవైపు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిర్వహించిన నీట్ వంటి పోటీ పరీక్షలలో లోపాల కారణంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడిని 'మూర్ఖుడు' అని పేర్కొంటూ కట్జూ తన 'ఎక్స్' ఖాతాలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని కేవలం ఒక జోక్ గానో లేదా "అబ్బాయిలు, అమ్మాయిల మధ్య ప్రేమను ప్రోత్సహించే వాలెంటైన్స్ డే లాంటిది"గానో ప్రజలు పొరబడే అవకాశం ఉందని జస్టిస్ కట్జూ 'ఎక్స్'లో పేర్కొన్నారు. "కానీ అది పూర్తిగా అపోహ మాత్రమే" అని ఆయన అన్నారు. ప్రజల మధ్య 'ఐక్యత' ద్వారా భారతదేశంలోని పేదరికం, పిల్లలలో పోషకాహార లోపం, నిరుద్యోగం, ఇతర సమస్యలను నిర్మూలించవచ్చని ఆయన తెలిపారు."కులం, మతం, జాతి వంటి భేదాలు లేకుండా మన ప్రజలందరి పట్ల మనం ప్రేమను (ఇష్క్) కలిగి ఉండాలి. అప్పుడే ఆధునిక దృక్పథం కలిగిన నాయకుల నేతృత్వంలో, ప్రజల దయనీయ పరిస్థితుల నుండి విముక్తి కోసం మనం ఒక బలమైన ప్రజా పోరాటాన్ని (జన్ సంఘర్ష్) నిర్వహించగలము" అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు. రాజకీయ నాయకులు కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నారని, ప్రజల పట్ల వారికి "నిజమైన శ్రద్ధ" లేదని ఆయన ఆరోపించారు. "ఈ దుస్థితిని ఎదుర్కోవడం, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడం ఐకెపి లక్ష్యం. కులం, మతం, జాతి వంటి భేదాలు లేకుండా మన ప్రజలందరి పట్ల మనం ప్రేమను (ఇష్క్) కలిగి ఉండాలి" అని ఆయన అన్నారు.

దీప్కేపై కట్జు విమర్శలు: ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జూన్ 6న బొద్దింకల జనతా పార్టీ తన మొదటి నిరసనను చేపట్టిన నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాతో ఎలాంటి మార్పు రాదని చెబుతూ, ఆ పార్టీ సిద్ధాంతాన్ని, దాని వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై కట్జు విమర్శలు గుప్పించారు. "భారత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నది అభిజిత్ దీప్కే ప్రధాన డిమాండ్లలో ఒకటి కావడమే అతను ఒక మూర్ఖుడని చెప్పడానికి స్పష్టమైన నిదర్శనం. కానీ ఆయన రాజీనామా చేస్తే, ఆయన స్థానంలో మరో మంత్రిని నియమిస్తారు.



# మహాయుతిలో శివసేన షిండేకు అవమానం!

**ముంబయి,జూన్ 9:** మహారాష్ట్ర అధికార మహాయుతి కూటమిలో అంతర్గత విభేదాలు మరోసారి రోడ్డున పడ్డాయి. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన ఒక హైప్రొఫైల్ కార్యక్రమ ఆహ్వాన పత్రిక వివాదం కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మహారాష్ట్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన 20 అడుగుల ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఏక్‌నాథ్ షిండేను ఆహ్వానించకపోవడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ విమానాశ్రయ ప్రాజెక్టును పర్యవేక్షించే సీఐడీసీవో సంస్థ నేరుగా షిండే మంత్రిత్వ శాఖ పరిధిలోనే పని చేస్తుండటం గమనార్హం. అదానీ ఎయిర్‌పోర్ట్ అథారిటీ, సీఐడీసీవో సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గణేశ్ నాయక్, అదితి తత్కరేలు పాల్గొన్నప్పటికీ డిప్యూటీ సీఎంలు ఏక్‌నాథ్ షిండే, సునేత్రా పవార్‌లను కనీసం సంప్రదించకుండా, ఆహ్వాన జాబితా నుంచి పూర్తిగా పక్కన పెట్టడం కలకలం సృష్టించింది. దీనిపై షిండే నేతృత్వంలోని శివసేన వర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి పనిచేస్తున్నారని, ప్రాజెక్టు క్రెడిట్ షిండేకు దక్కకుండా చేసేందుకే ఈ కుట్ర పన్నారని రాష్ట్ర మంత్రి సంజయ్ శిర్సాత్ బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కారు. మరోవైపు ఈ వివాదం ప్రతిపక్షాలకు మంచి అస్త్రంగా మారింది. శివసేన నేత అంబాదాస్ దాన్వే అధికార కూటమిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# అఫ్ఘానిస్థాన్‌పై పాక్ దాడి

## ఆ దేశ సార్వభౌమాధికారంపై పోరాటం

### ఐక్యరాజ్యసమితిలో భారత్‌ప్రతినిధి హారీష్ పర్వతనేని ధ్వజం

**న్యూయార్కు, జూన్ 9:** ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ సైన్యం జరిపిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఈ చర్య ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన స్పష్టమైన దాడి అని, ఇది ఆ దేశంతో పాటు యావత్ ప్రాంతీయ శాంతికి పెను ముప్పు అని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస సర్వసభ్య సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి, అంబాసిడర్ హారీశ్ పర్వతనేని మాట్లాడుతూ పాకిస్థాన్ దాడుల్లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆఫ్ఘనిస్థాన్ లోని ఐక్యరాజ్యసమితి సహాయ మిషన్ (యూఎన్ఏఎంఏ) నివేదికలను ఆయన ఉటంకించారు. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 372 మంది పౌరులు మరణించారని, మరో 397 మంది గాయపడ్డారని తెలిపారు. వీరిలో అత్యధికులు పవిత్ర రంజాన్ మాసంలోనే లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడుల్లో మరణించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఇదే సమావేశంలో ఐక్యరాజ్యసమితి నివేదికల విశ్వసనీయతను పాకిస్థాన్ ప్రశ్నించడాన్ని భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. బహుళ పక్షవాదం, ఐక్యరాజ్యసమితి పట్ల మద్దతు అనేది ఎవరి ఇష్టానుసారం వారు ఎంచుకునే మెనూ కాదు. మీకు నచ్చినప్పుడు దాన్ని స్వీకరించి, నచ్చనప్పుడు తిరస్కరించడం కుదరదని పర్వతనేని పాకిస్థాన్‌కు తీవ్ర స్థాయిలో హితవుపలికారు. ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి, స్థిరత్వం కోసం యూఎన్ఏఎంఏ చేస్తున్న కృషికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాలను, ముఖ్యంగా అంతర్జాతీయ మానవతా చట్టాలను గౌరవించాలని, పౌరుల రక్షణను నిర్ధారించాలని ఐరాస సెక్రటరీ జనరల్ చేసిన పిలుపును భారత్ సమర్థిస్తోందని పర్వతనేని తెలిపారు.ఈ దాడులపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి జవాబుదారీతనాన్ని నిర్ధారించాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని యూఎన్ఏఎంఏ చేసిన డిమాండ్‌కు భారత్ మద్దతు తెలుపుతోందని ఆయన వివరించారు. ఇటువంటి దారుణమైన హింసాత్మక చర్యలు ఆమోదయోగ్యం కావని భారత్ స్పష్టం చేసింది.

# హెచ్1బి వీసా ఫీజును రద్దుచేసిన బోస్టన్ కోర్టు!




**బోస్టన్,జూన్ 9:** అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న భారతీయ టెక్ నిపుణులతో పాటు ఇతర విదేశీ నిపుణులకు భారీ ఊరట లభించింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్1బీ వీసాలపై విధించిన లక్ష డాలర్లు సుమారు రూ. 95.8 లక్షలు భారీ ఫీజును అమెరికా ఫెడరల్ కోర్టు రద్దు చేసింది. ఈ ఫీజు పెంపు చట్టవిరుద్ధమైన పన్ను కిందకు వస్తుందని, కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు ఇలాంటి పన్ను విధించలేరని బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు స్పష్టం చేసింది. ట్రంప్ సర్కారుగత ఏడాది ప్రకటించిన ఈ ఫీజును సవాలు చేస్తూ డెమొక్రాటిక్ పార్టీకి చెందిన 20 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ కోర్టులో దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సోరోకిన్ తీర్పు ఇచ్చారు. "చట్టం ద్వారా కాంగ్రెస్ అధికారం ఇస్తే తప్ప, పన్ను విధించే అధికారం అధ్యక్షుడికి లేదు. హెచ్1బీ పిటిషన్లపై విధించిన ఈ ఫీజు కాంగ్రెస్ అనుమతి లేని పన్ను అని కోర్టు నిర్ధారించింది. అందువల్ల ఈ విధానాన్ని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటిస్తూ, పూర్తిగా రద్దు చేస్తున్నాం" అని తీర్పులో వెల్లడించారు. ఈ ఫీజు పెంపు వల్ల హెచ్1బీ వీసా దరఖాస్తులు భారీగా పడిపోయినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. 2026 ఆర్థిక సంవత్సరంలో 3,43,981గా ఉన్న హెచ్1బీ రిజిస్ట్రేషన్లు, 2027 ఆర్థిక సంవత్సరానికి 2,11,600కి పడిపోయాయి. దాదాపు 38.5 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నాటికి కేవలం 85 మంది మాత్రమే లక్ష డాలర్ల ఫీజు చెల్లించినట్లు ప్రభుత్వం మార్చిలో కోర్టుకు తెలిపింది. సాధారణంగా హెచ్1బీ వీసా కోసం కంపెనీలు 2,000 నుంచి 5,000 డాలర్ల వరకు ఫీజు చెల్లిస్తాయి. అమెరికన్ ఉద్యోగుల స్థానంలో తక్కువ జీతాలకు విదేశీయులను నియమించుకోవడానికి హెచ్1బీ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ట్రంప్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ విధానం వల్ల దేశ ఆర్థిక, జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతోందని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇమ్మిగ్రేషన్ వ్యవస్థను మెరుగుపరిచే క్రమంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయని, కేవలం భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నది కాదని రూబియో వివరించారు. దేశంలో వలసల సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ఇరాన్‌పై నిరంతర దాడులు చేస్తే ఇజ్రాయెల్ ఒంటరికాక తప్పదు!

## నెతన్యాహుకు ట్రంప్ హెచ్చరికలు

**వాషింగ్టన్, జూన్ 9:** ఇరాన్‌పై నిరంతరం దాడులు చేస్తూ ఉద్రిక్తతలు పెంచితే అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జరిపిన ఫోన్ సంభాషణల్లో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో అణు ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి వాషింగ్టన్ ప్రయత్నిస్తున్న తరుణంలో, ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక దాడులు అమెరికా వ్యూహాలకు అడ్డంకిగా మారడమే ఈ హెచ్చరికకు ప్రధాన కారణం. వారాంతంలో లెబనాన్‌లోని హిజ్బుల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ దాదాపు 30 బాలిస్టిక్ క్షిపణులను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించింది. దీనికి బదులుగా ఇజ్రాయెల్ కూడా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, పెట్రోకెమికల్ కేంద్రాలపై దాడులు చేసింది. ట్రంప్ జోక్యంతో ఇరుదేశాలు ప్రస్తుతానికి దాడులను నిలిపివేశాయి. ఇరాన్‌పై మరింత పెద్ద ఎత్తున దాడులు చేయాలన్న నెతన్యాహు ప్రణాళికను ట్రంప్ జోక్యం చేసుకుని విరమింపజేశారు. బీబీ (నెతన్యాహు), నువ్వు జాగ్రత్తగా ఉండాలి లేకపోతే త్వరలోనే నువ్వు ఒంటరిగా పోరాడాల్సి వస్తుందని తాను హెచ్చరించినట్లు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఇరుపక్షాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నందున ఇక యుద్ధాన్ని ఆపాలని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు నెతన్యాహు మాత్రం తమ సరిహద్దు రక్షణ కోసం, ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీయడానికి ఈ దాడులు తప్పనిసరని సమర్థించుకున్నారు. అమెరికా రక్షణ దళాలు ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడంలో సహాయపడినప్పటికీ, ఇజ్రాయెల్ చేస్తున్న ఎదురు దాడుల్లో మాత్రం నేరుగా పాల్గొనలేదు.

# జైపూర్‌లోని బాణసంచా గిడ్డంగిలో అగ్నిప్రమాదం

## చిన్నారి సహా ఏడుగురు మృతి - మరో నలుగురి పరిస్థితి విషమం



**జైపూర్, జూన్ 9:** జైపూర్‌లోని ఖోహ్ నాగోరియన్ ప్రాంతంలో మంగళవారం ఒక అక్రమ బాణసంచా గిడ్డంగిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించి, ఒక చిన్నారితో సహా ఏడుగురు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఖోహ్ నాగోరియన్‌లోని ఐటీఐ కళాశాల సమీపంలో ఉన్న అయేషా నగర్ తలై ప్రాంతంలోని ఒక గిడ్డంగిలో ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలోని బర్న్ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఆర్.కె. జైన్ మాట్లాడుతూ, నలుగురి పరిస్థితి విషమంగా ఉందని, కాలిన గాయాలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. జైపూర్ పోలీస్ కమిషనర్ సచిన్ మిట్టల్ మాట్లాడుతూ, ఆ గిడ్డంగిని బాణసంచా నిల్వ చేయడానికి ఉపయోగిస్తున్నారని, అసలు ఫ్యాక్టరీ కొద్ది దూరంలోనే ఉందని ధ్రువీకరించారు. నివాస ప్రాంతంలో గిడ్డంగిని అక్రమంగా నడుపుతున్నారని, యజమాని, ఇంటి యజమాని, బాధ్యులుగా తేలిన పోలీసులపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# అణు క్షిపణులను మొహరించిన భారత్!



**న్యూఢిల్లీ,జూన్ 9:** భారతదేశ రక్షణ, అణు ఆయుధ విధానంలో చరిత్రాత్మక మార్పు చోటుచేసుకున్నది. రక్షణ రంగ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా భారత్ ప్రయోగించేందుకు సిద్ధంగా ఉండేలా 12 అణు బాంబులను మోహరించినట్లు అంతర్జాతీయ ఆయుధాల పర్యవేక్షణ సంస్థ స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సిప్రీ తన నివేదికలో వెల్లడించింది. దశాబ్దాలుగా అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానాన్ని పక్కనబెట్టి భారత్ ఈ అడుగు వేయడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా శాంతి సమయాల్లో భారత్ తన అణుబాంబులను, వాటిని ప్రయోగించే క్షిపణులు లేదా యుద్ధ విమానాలను వేర్వేరు ప్రాంతాలలో భద్రపరుస్తుంది. కానీ ఇప్పుడు తొలిసారిగా అణుబాంబులను నేరుగా ప్రయోగించే వ్యవస్థలతో అనుసంధానించి, సైనిక స్థావరాల్లో లేదా భూగర్భ క్షిపణి కేంద్రాల్లో యుద్ధానికి సిద్ధంగా ఉంచినట్లు సిప్రి నివేదిక పేర్కొంది.

# రెబెల్ ఎమ్మెల్యేలు,ఎంపిలపై టిఎంసినేత కల్యాణ్‌బెనర్జీ ధ్వజం

**కోల్‌కత్తా, జూన్ 9:** పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుత పరిణామాలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) స్పందించింది. టీఎంసీ చీఫ్ విప్‌గా నియమితులైన కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ, గతంలో మమతా బెనర్జీ నాయకత్వాన్ని ఆకాశనికెత్తిన వారే, ఇప్పుడు పార్టీ అధికారంలో లేదనే సాకుతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కేవలం అధికారం కోసం చేస్తున్న ద్రోహమని ఆయన ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో అధికారం కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్ ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన సుమారు 20 మంది లోక్‌సభ ఎంపీలు, పార్లమెంటులో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తమను ప్రత్యేక వర్గంగా గుర్తించాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాసినట్లు రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ దస్తిదార్ ప్రకటించారు. రాష్ట్రంలో 15 ఏళ్ల టీఎంసీ పాలనకు తెరదించుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఈ ఓటమి అనంతరం పార్టీలో అసమ్మతి జ్వాలలు మిన్నంటాయి. ఇప్పటికే 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేలు పార్టీ అధికారిక శాసనసభాపక్ష నేత అభ్యర్థిని కాదని, బహిష్కరణకు గురైన నేతకు మద్దతు తెలపడం గమనార్హం. తాజాగా ఈ సంక్షోభం పార్లమెంటుకు సైతం పాకింది.

# సంక్షిప్తంగా..


## కేరళ మాజీ సిఎం విజయన్ కుమార్తె వీణకు ఇడి సమన్లు

**కొచ్చిన్, జూన్ 9:** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణకు ఈడీ సమన్లు జారీచేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటిల్ లిమిటెడ్ అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కొచ్చి కార్యాలయం ముందు హాజరవ్వాలని ఈడీ ఆదేశించింది. వీణతోపాటు సిఎంఆర్‌ఎల్‌కు సంబంధించిన మరో తొమ్మిది మందికి సమన్లు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈడీతో కీలక పత్రాలను పంచుకోవడానికి నిరాకరిస్తూ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌ను కార్పొరేట్ నేరాలను విచారించే ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించింది.

ఈ క్రమంలోనే ఈడీ దర్యాప్తును ముమ్మరం చేసింది.

ఈ దర్యాప్తులో భాగంగా ఇప్పటికే పలు డాక్యుమెంటరీ, డిజిటల్, ఆర్థిక ఆధారాలను సేకరించినట్లు అధికారులు వెల్లడించారు.

## సన్నీలియోన్‌కు సిఐడి నోటీసులు



**ముంబయి,జూన్ 9:** బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్ ఒక భారీ ఆర్థిక వివాదంలో చిక్కుకోవడం ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది. కర్ణాటకకు చెందిన శివమ్ అసోసియేట్స్ అనే సంస్థ దాదాపు రూ.2,400 కోట్ల మేర అక్రమ డిపాజిట్లు సేకరించి, ప్రజలను మోసం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ సంస్థ యజమాని శివానంద నీలణ్ణవర్‌పై ఇప్పటికే కేసులు నమోదు కాగా, ఈ అక్రమ సొమ్ము వ్యవహారంలో సన్నీ లియోన్‌కు కర్ణాటక సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. శివమ్ అసోసియేట్స్ అధినేత 2023లో ఛాంపియన్ అనే సినిమాను నిర్మించాడు. ఈ చిత్రంలో ఒక ఐటెం సాంగ్ చేసినందుకు సన్నీ లియోన్‌కు ఏకంగా రూ.1 కోటి పారితోషికం ఇచ్చినట్లు బ్యాంక్ రికార్డుల ద్వారా అధికారులు గుర్తించారు.

## హార్ముజ్ జలసంధిలో కుప్పకూలిన హెలికాప్టర్

**టెహ్రాన్, జూన్ 9:** అమెరికా సైన్యానికి చెందిన అపాచీ హెలికాప్టర్ సోమవారం హార్మూజ్ జలసంధి సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లోని ఇద్దరు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని, వారికి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ధృవీకరించారు. న్యూయార్క్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ట్రంప్, "పైలట్లు క్షేమంగా ఉన్నారు, ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక నివేదికను విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రపంచం చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన హార్మూజ్ జలసంధి అత్యంత కీలకమైన ప్రాంతం.

## అన్నామలై 'వియ్ ది లీడర్స్' ఉద్యమానికి అనూహ్య స్పందన

**చెన్నై,జూన్ 9:** తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై ప్రారంభించిన వి ది లీడర్స్ ఉద్యమానికి ప్రజాక్షేత్రంలో అనూహ్య స్పందన లభిస్తోంది. ఈనెల 5న ప్రారంభమైన ఈ ఉద్యమంలో కేవలం మూడు రోజుల వ్యవధిలోనే సుమారు 17 లక్షల మంది సభ్యులుగా చేరారని అన్నామలై ప్రకటించారు. ఈ భారీ సభ్యత్వ నమోదు ప్రస్తుతం తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమిళనాడులో సమూల రాజకీయ మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఉద్యమాన్ని చేపట్టినట్లు అన్నామలై తన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందనను బట్టి వారు మార్పును ఎంత బలంగా ఆకాంక్షిస్తున్నారో స్పష్టమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఇజ్రాయెల్ గడ్డపై ఛత్రపతి శివాజీ విగ్రహం



**టెల్ అవీవ్,జూన్ 9:** మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కీర్తిప్రతిష్టలు మరోసారి ప్రపంచవ్యాప్తం కానున్నాయి. ఇజ్రాయెల్‌లో శివాజీ మహారాజ్ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ముంబైలోని ఆ దేశ కాన్సులేట్ జనరల్ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా యూదులు శతాబ్దాలుగా హింసను ఎదుర్కొన్నప్పటికీ భారత్‌లో మాత్రం వారు ఎలాంటి వివక్ష లేకుండా సురక్షితంగా జీవించారనే చారిత్రక బంధానికి ప్రతీకగా ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. కొంకణ్ తీర ప్రాంతంలో నివసించే బెనె ఇజ్రాయెల్ అనే యూదు సమాజానికి, మరాఠా సామ్రాజ్యానికి మధ్య 17వ శతాబ్దం నుంచే బలమైన సైనిక బంధం ఉంది. యూదుల యుద్ధ నైపుణ్యాలను, వారి పట్టుదలను గుర్తించిన శివాజీ మహారాజ్ వారిని తన సైన్యంలో, నౌకాదళంలో కీలక పదవుల్లో నియమించారు.

10-6Pg6exHMNWJQE.qxdo/p:10-6Pg6exHMNWJQE.qxd 1/1/02 8:07 AM Page 1



## 'విశాఖ స్టీల్ ప్లాంటు ప్రమాదాన్ని రాజకీయం చేయడం సమంజసం కాదు'

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ స్టీల్ ప్లాంటు ప్రమాదాన్ని రాజకీయం చేయడం సమంజసం కాదని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ వ్యాఖ్యానించారు. విపత్కర పరిస్థితులకు అందరం బాధితులకు అండగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని వెల్లడించారు. ఈ ఘటన నేపథ్యంలో తిరుపతిలో జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేశామని ఆయన వివరించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ బాధితులకు వైద్యం, సహాయ చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌తోపాటు మంత్రులు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి పి.నారాయణ చెప్పారు. విశాఖ ఘటనపై వైసిపి అనవసర రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డారు. వైసిపి శవ రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని ఆ పార్టీ నేతలకు మంత్రి నారాయణ హితవు పలికారు. 2029 ఎన్నికల్లో వైసిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. గ్రీవెన్స్ సెల్‌కు 56 మంది ఫిర్యాదుదారులు వచ్చారని మంత్రి పి.నారాయణ వివరించారు. ఈ ఫిర్యాదుల్లో 60 శాతానికిపైగా రెవెన్యూ సమస్యలే ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ అవకతవకల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై సిఎం చంద్రబాబు వారానికి ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నారని వివరించారు. రెవెన్యూ అంశాల పరిష్కారానికి మంత్రుల కమిటీ పని చేస్తోందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేశారు. గ్రీవెన్స్‌కు వచ్చిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా కలెక్టర్లు, అధికారులకు పంపించామని మంత్రి నారాయణ తెలిపారు. ఇక పెన్షన్లు, మున్సిపల్ సమస్యలు, కుటుంబ వివాదాలపై కూడా ఫిర్యాదులు అందాయని వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి నేరుగా జిల్లా కలెక్టర్లతోపాటు కమిషనర్లతో మాట్లాడామని మంత్రి నారాయణ చెప్పారు.

## 'జగన్ అసత్యప్రచారాలు మానుకోవాలి'

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం వైఎస్ జగన్ అసత్యప్రచారాలు మానుకోవాలని రాజ్యసభ సభ్యుడు, టిడిపి నేత సానా సతీష్ అన్నారు. వైసిపి అధినేత జగన్ మహిళా సమస్యలపై చేసిన వ్యాఖ్యలపై సానా సతీష్ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసారు. సొంత తల్లిని, చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్, మహిళల గురించి మాట్లాడటం అత్యంత విడ్డూరంగా, నైతికత లేని చర్యగా ఉందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన కొన్ని వాస్తవాలను సానా సతీష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసిపి అధికారంలో ఉన్న కాలంలో జగన్ 11 మందిని రాజ్యసభకు నామినేట్ చేశారని, అయితే ఆ 11 సీట్లలో ఒక్కటంటే ఒక్క సీటు కూడా మహిళకు కేటాయించలేదని ఆయన ధ్వజమెత్తారు. తల్లి వైఎస్ విజయమ్మ విశాఖపట్నం లోక్‌సభ స్థానంలో ఓడిపోయేలా చేశారని, ఆ తర్వాత ఆమెతో బలవంతంగా పార్టీ నుంచి రాజీనామా చేయించారని ఆరోపించారు. పెయిడ్ మీడియా ద్వారా మహిళలపై విషపూరిత ప్రచారాలు చేయించడమే జగన్ నైజమని విమర్శించారు. "తన సొంత తల్లిని, చెల్లిని మోసం చేసిన వ్యక్తి, ఇక రాష్ట్రంలోని మహిళల సంక్షేమం గురించి ఎలా మాట్లాడగలరు?" అని సతీష్ నిలదీశారు. ఇదే సమయంలో మహానాడు వేదికగా మంత్రి నారా లోకేష్ రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు కేటాయిస్తామని ప్రకటించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం జగన్‌ను తీవ్రమైన ఆత్మరక్షణలో పడేసిందని, ఇప్పుడు ఆయనకు ఏం చేయాలో పాలుపోని నిస్సహాయ స్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు.

## నేడు విశాఖకు వైసిపి అధినేత వైఎస్ జగన్

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఈ నెల 10 బుధవారం పరామర్శించనున్నారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రిలో వైఎస్ జగన్ పరామర్శిస్తారు. బాధిత కుటుంబాలను కలువనున్నారు.

## బీహార్ బస్సు ఘటనలో మృతిచెందిన ముగ్గురి భౌతిక కాయాల నెల్లూరుకు తరలింపు

### వివరాలు వెల్లడించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నెల్లూరు(వైద్యం), జూన్ 9 ప్రభాతవార్త:** బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు యాత్రికుల భౌతిక కాయాలను వారి స్వస్థలాలకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి మృతదేహాలను ఔరంగాబాద్ నుండి పాట్నాకు తరలించిన అనంతరం, ఇండిగో విమానం 6ఇ619 ద్వారా హైదరాబాద్‌కు, అక్కడి నుంచి ఇండిగో విమానం 6ఇ6174 ద్వారా చెన్నైకి తరలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విమానం నేడు రాత్రి 10.05 గంటలకు చెన్నై టెర్మినల్1కు చేరుకోనుందని పేర్కొన్నారు. మృతదేహాలతో పాటు సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న సోమా పెంచల ప్రసాద్ ప్రయాణిస్తున్నారని తెలిపారు. చెన్నై విమానాశ్రయంలో మృతదేహా లను స్వీకరించి, అక్కడి నుంచి సురక్షితంగా నెల్లూరు జిల్లాకు తరలించి సంబంధిత కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. అలాగే ప్రమాదంలో గాయపడిన యాత్రికులకు వైద్య సేవలు, స్వస్థలాలకు తరలింపు కార్యక్రమాలను కూడా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు.

## సహకార రంగం బలోపేతానికి సహకార భూమి



**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సహకారరంగం బలోపేతానికి సహకారభూమి పత్రిక అండగా ఉంటుందని ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ గన్ని వీరాంజనేయులు కొనియాడారు. సహకారభూమి పత్రిక మూడవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను మంగళవారం విజయవాడలోని సహకారభూమి జర్నల్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో వీరాంజనేయులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారభూమి పత్రిక వ్యవస్థాపకులైన సహకారవేత్తలు, సీనియర్ జర్నలిస్టులు, సంఘాలు ఏవిధమైన ప్రయోజనాలు ఆశించకుండా సహకార ఉద్యమం సజీవంగా ఉండాలని దాని విలువలు సమాజానికి తెలియచేయాలనే లక్ష్యంతో ఈపత్రికను నిర్వహిస్తున్నారని కొనియాడారు. సహకార రంగానికి సంబంధించిన సమాచారం, చరిత్ర, విలువలు, విజయగాథలను ప్రజలకు చేరవేస్తూ ఈపత్రిక ఒక ఉద్యమంలా పనిచేస్తుందన్నారు. సహకార రంగం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, ఇందులోని విజయాలు, సవాళ్ళు ప్రజలకు తెలియచేసేందుకు ఇటువంటి పత్రికల అవసరం ఉందన్నారు. ఈపత్రికకు అన్ని విధాల మద్దతు అందించే అంశాన్ని ఆప్కాబ్, జిల్లాకేంద్రసహకారబ్యాంకులు, పిఏసిఎస్‌లస్థాయిలో పత్రిక విస్తరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆప్కాబ్ జనరల్‌బాడీ సమావేశంలో చర్చించి పత్రిక అభివృద్ధికి సహకరిస్తామని ఛైర్మన్ ప్రకటించారు. పత్రికను డిజిటల్ రూపంలోనూ అందుబాటులోకి తేవాలని, ఇందుకు రూ.50వేలు, పత్రిక కార్యాలయం నిర్వహణకు రూ.10వేలు వ్యక్తిగత విరాళం ప్రకటించిన వీరాంజనేయులు ఈమొత్తాన్ని పత్రిక నిర్వాహకులకు అందచేసారు. ఈకార్యక్రమంలో ఆపా క్యాబ్ యండి ఆర్‌వి.రామకృష్ణ, నాబార్డ్ ప్రతినిధి చంద్రమూర్తి, వెటరన్ జర్నలిస్ట్ వడ్లమూడి పద్మావతి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి చావా రవి, జర్నలిస్టులు దాసరి కేశవులు, ఇఫ్కో రవీంద్ర, జివి.రంగారెడ్డి, ప్రసాదరెడ్డి, టి.వి.నరసి ంహారావు, దుర్గరాజు స్వాతి, డి.రామారావు, వై.శ్రీనివాసరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గరివిడి పశువైద్య కళాశాలకు విసిఐ అనుమతి నో

- ఇంటర్ షిప్ విద్యార్థులకు గన్నవరం, ప్రొద్దుటూరు, తిరుపతి కళాశాలలకు తరలింపు
- త్వరలో పరిశీలనకు రానున్న వెటర్నరీ కౌన్సిల్ బృందం

**గరివిడి(విజయనగరం జిల్లా), జూన్ 9 ప్రభాతవార్త:** గరివిడి పశువైద్య కళాశాలకు ఈ ఏడాది కూడా వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యూ ఢిల్లీ) అనుమతులు లభించలేదు. గతేడాది మాదిరిగానే ఇక్కడ ఇంటర్ షిప్‌కి వెళ్లే 70 మంది విద్యార్థులకు పశు వైద్య మండలి అనుమతులతో నిర్వహిస్తున్న తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలకు విద్యార్థులను తరలించారు. గరివిడి పశువైద్య కళాశాల ఏర్పడి ఏళ్ళు గడుస్తున్నా ఇక్కడి కళాశాలలో మౌలిక సౌకర్యాలు లేమి, ఆపై తగినంత మంది బోధనా సిబ్బంది లేకపోవడంతో గత మూడు దఫాలుగా పరిశీలనకు విచ్చేసిన విసిఐ బృందం అనుమతులు మంజూరు చేయలేదు. న్యూ ఢిల్లీ నుండి వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం ఆగమనం సమయంలో తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలల నుండి డెప్యూటేషన్‌పై ప్రొఫెసర్లను తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం అధికారులు హుటాహుటిన గరివిడి కళాశాలకు పంపించడం, పరిశీలన అనంతరం మళ్ళీ ప్రొఫెసర్లను తిరిగి అదే కళాశాలలకు పంపించే నేపథ్యంలో విసిఐ బృందం అనుమతులు నిరాకరిస్తూనే ఉంది. గరివిడి పశువైద్య కళాశాలలో చదివే విద్యార్థుల భవితవ్యం దృష్ట్యా గత ఏడాది విద్యార్థులను ఇంటర్ షిప్ కోసం తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు పంపించారు. అక్కడ విద్యాభ్యాసం చేసినట్లుగా అనుమతులు కేంద్రం నుండి మంజూరు చేయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులు కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, ఇతర మంత్రులు, అధికారులతో సంభాషించి అనుమతులు పొందారు. ఈ ఏడాది కూడా గరివిడి పశువైద్య కళాశాలకు విసిఐ అనుమతులు రాకపోవడంతో అదే విధానాన్ని తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు అవలంభించి ఇక్కడి ఇంటర్ షిప్ విద్యార్థులను ఆ మూడు కళాశాలలకు పంపించారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గరివిడి పశువైద్యకళాశాలకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులు మంజూరు అయ్యేవిధంగా ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే గరివిడి కళాశాలలో విసిఐ అనుమతులు పొందేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన ప్రొఫెసర్లను పూర్తి స్థాయిలో నియమించాల్సిన అవశ్యం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రభుత్వం, తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. పశువైద్య విద్యార్థులు ప్రతీ ఏటా వేరే కళాశాలలకు ఇంటర్ షిప్‌కి వెళ్లే అవకాశం లేకుండా ప్రభుత్వం గరివిడి కళాశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం, ఉన్నతాధికారులు కృషి చేస్తారని గంపెడాశతో గరివిడి పశువైద్య విద్యార్థులు నిరీక్షిస్తూ ఉన్నారు.

# అసోం వాసుల చెంతకు వెంకన్న

- స్థలం కేటాయింపుతో త్వరలో గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణం



**తిరుమల, జూన్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయాలను హిందువులు ఉన్న ప్రతిచోటా నిర్మించాలని, ఆధ్యాత్మిక వాతావరణంతోబాటు సనాతన ధర్మాన్ని విస్తరించాలని టిటిడి భావిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు దేశవ్యాప్తంగా రాష్ట్ర రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణ కార్యక్రమం చేపడుతోంది. అసోం ప్రభుత్వం కేటాయించిన 10.33 ఎకరాల భూమిని మంగళవారం టిటిడి అధికారులు అధికారికంగా స్వాధీనం చేసుకున్నారు. అసోంలోని కామ్రూప్ జిల్లాలోని సోనాపూర్ సర్కిల్ పరిధిలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం ఈ భూమిని అసోం ప్రభుత్వం కేటాయించింది. గతంలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, టిటిడి ఉన్నతాధికారులు అసోం ప్రభుత్వ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి ఆలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టారు. చంద్రబాబు, టిటిడి పాలకమండలి కూడా అసోం ప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖలు రాశారు. ఈ నేపథ్యంలో టిటిడి ఎస్టేట్ అధికారి సువర్ణమ్మ, ఇఇ సురేంద్ర రెడ్డికి అసోం మెట్రోపాలిటన్ డిప్యూటీ కమిషనర్ ల్యాండ్ పొజెషన్ సర్టిఫికెట్ అందజేశారు. త్వరలో గువహటిలో భూమిపూజ చేసి శ్రీవారి ఆలయ నిర్మాణానం చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ ప్రక్రియ వేగవంతమై సఫలమవడం ఆనందదాయకమన్నారు. అసోం లో శ్రీవారి ఆలయ నిర్మాణం ఈశాన్య భారతం లో సనాతన ధర్మ ప్రచారానికి, ఆధ్యాత్మిక చైతన్య విస్తరణకు ఒక చారిత్రాత్మక మైలు రాయిగా నిలవనుందని ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ముఖ్యమంత్రి బిశ్వ శర్మకి, అసోం ప్రభుత్వానికి టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర టిటిడి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించాలి

## తిరుపతిలో వామపక్ష పార్టీల రాస్తారోకో

**తిరుపతి, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్రోల్, డీజిల్, సిఎన్‌జీ, వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు మంగళవారం తిరుపతిలో రాస్తారోకో నిర్వహించారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎస్‌యుసిఐ పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి పూర్ణకుంభం సర్కిల్ వద్దకు చేరుకుని రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి కే. వేణుగోపాల్, సిపిఐ నగర కార్యదర్శి జె. విశ్వనాథ్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.రామానాయుడు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి వెంకటరత్నం, సుసి పార్టీ కార్యదర్శి హరీష్ ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ధరల నియంత్రణ, ఉపాధి కల్పన, ప్రజా సంక్షేమం పేరుతో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా నేడు సామాన్య ప్రజల జీవనం మరింత భారంగా మారిందని అన్నారు. "ఒకే దేశం – ఒకే పన్ను" అంటూ జీఎస్టీని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌ను మాత్రం జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాదని, రైతుల సాగు ఖర్చులు, రవాణా వ్యయం, కూరగాయలు, పండ్లు, పాలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి ప్రధాన కారణమవుతోందని తెలిపారు. దీంతో ప్రతి కుటుంబంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో విఫలమయ్యాయని విమర్శించారు. వంటగ్యాస్ ధరలను తగ్గించి సబ్సిడీని పునరుద్ధరించాలని, ఆటో డ్రైవర్లు, రవాణా కార్మికులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.మాధవ్, పి. సాయిలక్ష్మి ్మ, పి. బుజ్జి, పార్థసారథి, కేఆర్ఎస్ వాసు, సిపిఐ నాయకులు రాధాకృష్ణ, ఎన్.డి. రవి, చంద్రశేఖర్ రెడ్డి, శివ, నదియా, మంజుల, చలపతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో నూతన అన్నప్రసాద, లడ్డూపోటు

**ఇంద్రకీలాద్రి, జూన్ 9 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో నిర్మాణంలో వున్న నూతన అన్నప్రసాద భవనం, లడ్డూ పోటు భవనాలను ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు మంగళవారం పరిశీలించారు. ఇఇ ఎల్ రమాదేవిని అడిగి పనుల పురోగతి తెలుసుకున్నారు. గడువులోగా పనులు పూర్తవ్వాలని ఆదేశించారు. దుర్గమ్మ ఆలయంలో పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు భక్తులకందించే ఏర్పాట్లు ఖచ్చితంగా అమలు చేయాలని ఇఓ వికె శీనా నాయక్ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చారు. మంగళవారం ఆయన ఆలయ ప్రాంగణంలో పరిశీలన చేశారు. శివాలయం నుండి పూజా మండపం వద్దకు వచ్చే దారిలో అపరిశుభ్రత వుండడంతో వెంటనే పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఆలయంలోని పలు ప్రాంతాల్లో వున్న మంచినీటి పంపులను పరిశీలించి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చండీహోమం యాగశాల వద్ద భక్తులకు పలు సౌకర్యాలు కల్పించాలని, నిరంతరం ఆలయంలో దుర్గమ్మవారి నామస్మరణ వినిపంచేలా చర్యలు తీసుకోవాలని, రు.500 టికెట్ భక్తులకు లడ్డూ ప్రసాదం ఉచితంగా అందుకునే ఏర్పాటుపై మైక్‌లో సూచనలందించాలని ఆదేశాలిచ్చారు.

**వేదపాఠశాలలో ప్రవేశాలకు ఆసక్తులకు ఆహ్వానం:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరంకి వేదపాఠశాలలో వేదం, స్మార్త కోర్సుల్లో చేరగోరు విద్యార్దులకు 2026-27 విద్యా సంవత్సరానికి నూతన ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఋగ్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం, ఆపస్తంబ పౌరోహిత్య, స్మార్త విద్య కోర్సులు బోధిస్తామన్నారు. విధిగా ఉపనయనం జరిగి నిత్య సంధ్యావందనం చేస్తూ, తెలుగు చదవగలిగిన బాలురకు ప్రవేశార్హతలన్నారు. అలాగే 10 నుండి 12 వయస్సు విద్యార్దులకు వేదవిద్య ప్రవేశానికి, 10 నుండి 13 వయస్సు విద్యార్దులకు స్మార్త విద్యకు అర్హులన్నారు. విద్యార్దులకు ఉచిత భోజనం, వసతి, వస్త్రాలు, వైద్య సదుపాయాలతో పాటు కోర్సు పూర్తి చేసి తుది పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి యోగ్యతాపత్రంతో పాటు రు.3లక్షల స్టైఫండ్ అందిస్తామన్నారు.



ఇఓ, ఛైర్మన్లు నిర్మాణంలో వున్న భవనాలు పరిశీలిస్తున్న దృశ్యం

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన గుండా కృష్ణ కార్తీక్ మంగళవారం రు.1,01,116ల విరాళమందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## నెల్లూరులో వివాహిత దారుణ హత్య

**నెల్లూరు క్రైం, జూన్ 9 ప్రభాతవార్త:** నగర శివారులోని పడారుపల్లి చెరువు కట్ట వద్ద మంగళవారం జరిగిన దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివాహేతర సంబంధం నేపథ్యంలో చోటుచేసుకున్న గొడవ, ఒక మహిళ ప్రాణాలను బలితీసుకుంది. తనను మోసం చేసిందన్న అనుమానంతో ప్రియుడే అత్యంత దారుణంగా ఆమెను కత్తితో పొడిచి చంపాడు. సేకరించిన సమాచారం మేరకు కనుపర్తిపాడు గ్రామానికి చెందిన రేవంతి (35)కి, సుమన్ అనే వ్యక్తితో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. అయితే, భర్తతో వచ్చిన మనస్పర్ధల కారణంగా ఆమె గత కొంత కాలంగా పిల్లలతో కలిసి కనుపర్తిపాడులోనే ఒంటరిగా నివాసం ఉంటోంది. ఈ క్రమంలో స్థానికుడైన కడప శ్రీకాంత్ అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాలక్రమంలో వివాహేతర సంబంధానికి దారితీసింది. కొంతకాలం సజావుగా సాగిన వీరి బంధంలో రెండు నెలలుగా విభేదాలు మొదలయ్యాయి. రేవంతి మరో వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడుతోందని, ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చిందని శ్రీకాంత్ అనుమానించేవాడు. ఈ విషయమై వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగు తుండేవి. తనను మోసం చేస్తోందన్న కోపంతో రేవంతిని అంతం చేయాలని శ్రీకాంత్ పథకం రచించాడు. మంగళవారం రేవంతి, శ్రీకాంత్ ఇద్దరూ నెల్లూరు నగరానికి కలిసి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో, పడారుపల్లి చెరువు కట్ట సమీపానికి రాగానే మళ్లీ ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కత్తితో శ్రీకాంత్ రేవంతిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. హత్య అనంతరం నిందితుడు శ్రీకాంత్ నేరుగా వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తాను రేవంతిని హత్య చేసినట్లు అంగీకరిస్తూ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా

**విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త :** నిత్యం ఎన్నో సమస్యలతో సతమత మవుతున్న ప్రజలు మానసిక ఒత్తిడి ని అధిమించేందుకు ప్రతిరోజూ 45 నిముషాలపాటు యోగాసనాలు వేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా సూచించారు. విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో మంగళవారం యోగాభ్యాసనలో ప్రజలు, అధికారులతో కలసి కలెక్టర్ పాల్గొని యోగాసనాలు వేసారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను బాగస్వామ్యం చేసుకోవాలన్నారు. యోగాసాధన వల్ల మానసిక ఒత్తిడిని అధిగమించటంతోపాటు, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతా యన్నారు.

## వృద్ధురాలికి తిరుపతి కలెక్టర్ సాయం



**తిరుపతి, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రానికి చెందిన శారదమ్మ(75) దిక్కు తోచని స్థితిలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వేంకటేశ్వర్‌ను కలసింది. ఆ వృద్ధురాలి దీనస్థితిని గమనించిన కలెక్టర్ కొడుకుస్థానంలో సాయమందించారు. తనకు ఆశ్రయం కల్పించాలని కోరగా వెనువెంటనే మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ఆమెకు ఆశ్రయం కల్పించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన పి.శారదమ్మ తన భర్తతో కలసి బళ్ళారి పట్టణంలోని ఆలయ పరిసరాల్లో చిన్నపాటి పనులు చేసుకుంటూ జీవనం గడుపుకునేది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. శారదమ్మ తన భర్త మరణించిన అనంతరం జీవనోపాధి లేక ఒంటరిగా మిగిలిపోయింది. దిక్కు తోచని స్థితిలో వేంకటేశ్వర స్వామి దిక్కని తలచి తిరుపతి నగరం చేరుకుంది. వృద్ధురాలి దయనీయ స్థితిని చూసిన పలువురు స్థానికులు జిల్లా కలెక్టర్ ను కలిసి తన పరిస్థితిని వివరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ను కలిసిన వృద్ధురాలు తన భర్త మరణానంతరం తన ఇద్దరు పిల్లలు తనకు ఆశ్రయం కల్పించలేదని, దుర్భర పరిస్థితిలో తిరుపతి చేరుకున్నానని తెలిపింది. అనంతరం తిరుపతిలోని పలు వృద్ధాశ్రమాలను ఆశ్రయించగా తనకు ఆశ్రయం కల్పించడానికి వృద్ధాశ్రమాలు తిరస్కరించాయని తెలిపారు. పేద ప్రజల కష్టానికి చలించే జిల్లా కలెక్టర్ ఉన్నారని స్థానిక ప్రజల సూచనలతో తిరుపతి జిల్లా సచివాలయానికి చేరుకున్నానని, తనకు ఆశ్రయం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు ఆమె విన్నవించుకుంది. వృద్ధురాలి నిస్సహాయ పరిస్థితి, కన్నీటిని చూసిన జిల్లా కలెక్టర్ చలించి మానవతా దృక్పథంతో సహాయక చర్యలకు పూనుకున్నారు. వెంటనే బీ.టి.ఆర్. కాలనీలో ఉన్న రాష్ట్రీయ సేవా సమితి ప్రతినిధులను సంప్రదించి వృద్ధురాలిని వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రయం, వైద్యం, అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టాలని దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తక్షణమే ఆమెను రాష్ట్రీయ సేవా సమితి వృద్ధాశ్రమంలో చేర్పించారు. తనకు ఆశ్రయం కల్పించిన జిల్లా కలెక్టర్‌కు అధికారులకు ధన్యవాదాలు తెలిపింది. వృద్ధులు నిరాశ్రయుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

### 140 కేజీల గంజాయి, లారీ స్వాధీనం



**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త:** విజయవాడ పటమట పోలీసులు, రాష్ట్ర ఈగల్ బృందం సంయుక్తంగా మంగళవారం జరిపిన తనిఖీలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న లారీతో పాటు, రూ.70 లక్షల విలువైన 140 కేజీల గంజాయిని విజయవాడ పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు విజయవాడ, పటమట పోలీస్ స్టేషన్ పరిదిలోని నిడమానూరు ప్రాంతంలో పటమట ఇన్స్పెక్టర్పవన్ కిషోర్, ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రవీంద్ర గారు వారి వారి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఒక లారీని ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో గంజాయి కలిగిన బ్యాగులను గుర్తించి డ్రైవరు ను అదుపులోనికి తీసుకున్నట్లు డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్,ఈగల్ ఎస్.పి. నగేష్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తమిళనాడు, ధర్మపురి జిల్లా, హరూర్ ఏరియాకు చెందిన సెల్వం (39), పట్టుకోనంపట్టి ఏరియాకు చెందిన టి.ప్రదీప్ (36)ఇద్దరూ తమిళనాడులోని ఒక సరుకు రవాణా సంస్థలో లారీ డ్రైవర్లు గా పనిచేస్తున్నారు, వీరు ఒరిస్సాలో స్టీల్ కాయిల్స్ లోడ్ వేసుకుని వస్తుండగా శ్రీకాకుళం జిల్లా సమీపంలో ఒక వ్యక్తి సెల్వంతో మాట్లాడి గంజాయిని కోయంబత్తూరుకు రవాణా చేస్తే 30 వేల రూపాయలను ఇస్తామని చెప్పగా ఆ డబ్బులకు ఆశ పడిన డ్రైవర్ సెల్వం తనతోపాటు వస్తున్న మరో డ్రైవర్ ప్రదీప్ లారీలో లోడ్ వేయించి ఇద్దరూ ఒకరి వెనకాల మరొక లారీని నడుపుకుంటూ కోయంబత్తూరు వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున నిడమానూరులో పోలీసులు లారీని ఆపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. ఇద్దరు నింధితులను అదుపులోకి తీసుకుని సుమారు 7 లక్షల రూపాయల విలువైన గంజాయిని, గంజాయి తరలించడానికి ఉపయోగించిన ఒక లారీని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు డిసిపి తెలిపారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న ఒరిస్సా, గజపతి జిల్లాకు చెందిన ఆరూప్ సింగ్ (24), రాజేష్ కుమార్ సింగ్ (25), కేరళ, మళప్పురం జిల్లా కు చెందిన మొహమ్మద్ సోహెల్ (27) పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి., ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్, ఈగల్ టీంల పర్యవేక్షణలో గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, సరఫరాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు వారు డి.సి.పి. తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏ.డి.సి.పి. ఎన్.బి.ఎం. మురళి కృష్ణ గారు, సెంట్రల్ ఏ.సి.పి. దామోదర్, పటమట ఇన్స్పెక్టర్ పవన్ కిషోర్, ఈగల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## 53 కిలోల గంజాయి పట్టివేత

### నిందితుడు అరెస్టు.. కారు, మొబైల్ సీజ్



**నల్లమాడ జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా నల్లమాడ మండల పరిధిలోని పులగం పల్లి వద్ద మంగళవారం కారు లో అక్రమంగా తరలిస్తున్న 53కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు డీఎస్పీ శివనారాయణ, సిఐ శ్రీనివాసులు తెలిపారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డి.ఎస్.పి శివన్నారాయణ ఆదేశాల మేరకు తమ ఆధ్వర్యంలో నల్లమడ ఎస్సై సతీష్, సిబ్బందితో కలిసి మంగళవారం పులగంపల్లి క్రాస్‌లో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేశారు. కదిరి నుంచి ఓడిసి వైపు అనుమానస్పదంగా వెళుతున్న హుండాయ్ ఏపీ 39 ఎన్ఏ 7507 నెంబరు గల కారును తనిఖీ చేయగా కార్ డిక్కీలో 24 ప్యాకెట్లలో 53 కిలోల గంజాయి దాచి ఉండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారు డ్రైవింగ్ చేస్తూ గంజాయి తరలిస్తున్న నల్లమాడ మండలం సి రెడ్డివారిపల్లికి చెందిన బి వెంకటరమణను అదుపులోకి తీసుకొని కారు, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో సిరెడ్డివారిపల్లికి చెందిన మల్లికార్జున ఆదేశాల మేరకు వెంకటరమణ గంజాయిని తరలిస్తున్నట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు వారు తెలిపారు. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నందున తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని సిఐ వివరించారు.

10-6Pg8exHMNWJQE.qxd:10-6Pg8exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1



# విశాఖ, టేకులోడు ఎంజెపి స్కూళ్లలో ఉచిత నీట్, ఐఐటి శిక్షణా కేంద్రాలు


● ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల్లో అమ్మకాలు పెంచండి ● రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత



**తిరుపతి, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి హాస్టళ్లు, గురుకులాల నిర్వహణలో విమర్శలకు తావివ్వకుండా నిర్వహించాలని రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల్లో అమ్మకాలు పెంచా లని, చేనేతలకు, హస్త కళాకారులకు రోజూ ఉపాధి కల్పించాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టంచేశారు. మంగళవారం తిరుపతి పద్మావతి అతిథి గృహంలో బిసి సంక్షేమ, ఆప్కో, లేపాక్షి అధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. కొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుందన్నారు. విద్యార్థులు హాస్టళ్లలో చేరేలోగా, తరగతి గదులను, విశ్రాంతి గదులను, మరుగుదొడ్లను, బాత్ రూమ్ లను శుభ్రం చేయాలన్నారు. హాస్టళ్లు, గురుకులాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టళ్లు, గురుకుల్లాల్లో చేరే విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. బిసి బిడ్డలకు ఉన్నత విద్య అందించాలన్నది సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ లక్ష్యసాధనలో భాగంగా బిసి హాస్టళ్లు, గురుకులాల్లో అత్యధిక మంది విద్యార్థులను చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిసి విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలన్న లక్ష్యంలో భాగంగా ఐఐటీ, నీట్‌కు ఉచిత శిక్షణ అందజేయనున్నా మన్నారు. విశాఖ, టేకులోడు ఎంజేపీ స్కూళ్లలో రెండు ఉచిత నీట్, ఐఐటీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. బాలురకు, బాలిక లకు వేర్వేరుగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించ నున్నామని, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ శిక్షణా తరగతులు ప్రారంభించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. గతేడాది బిసిహాస్టళ్ల వార్డెన్లపై విపరీతమైన ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయని మంత్రి సవిత అసహనం వ్యక్తం చేశారు. ఇది క్షమించరాని నేరమన్నారు. భవిష్యత్తులో బిసి హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై ఎటువంటి ఆరోపణలు వస్తే సహించేది లేదన్నారు. సంబంధిత వార్డెన్లు, ప్రిన్సిపాళ్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హాస్టళ్లు, గురుకులాల్లో మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల సంస్థల నేపథ్యంలో వార్డెన్లు, ఎంజేపీ గురుకులాల ప్రిన్సిపాల్లు అమరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికార పార్టీ నాయకులతో పాటు ప్రతిపక్షాలు సైతం హాస్టళ్లను, గురుకులాలను సందర్శించి నిర్వహణ బాగోలేదంటూ మీడియాకు వెల్లడించే ప్రమాదముందని హెచ్చరించారు. త్వరలో మెస్ ఛార్జీలు పెంచనున్నామని, బాధ్యతాయుతంగా మెలగాలని వార్డెన్లు, ప్రిన్సిపాళ్ల కు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చేనేత, హస్తకళల అధికారులతో మంత్రి సవిత కీలక భేటీ నిర్వహించారు. తిరుపతి జిల్లాలో ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల్లో అమ్మకాలు పెంచేలా చర్యలు తీసువాలని ఆదేశించారు. లేపాక్షి షో రూమ్‌ల నిర్వహణకు తరంగా అనే యాప్ అనే ఆధారాత వ్యవస్థను సిద్ధం చేశామ్నారు. ఏరోజుఅమ్మకాలను ఆరోజే ఈనాటి నుండే చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిబిసిడబ్ల్యుఒ భరత్ రెడ్డి, చేనేత, జౌళి శాఖ, లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.

# భోగాపురంతో ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర

● కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జూన్ 9 ప్రభాతవార్త:** కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో జెండా మోసి విజయంలో కీలక భూమిక పోషించిన కూటమి లోని ప్రతీ కార్యకర్తకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం రాపాక గ్రామంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్‌తో కలసి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. వెంకటరాయునిగూడెంలో రూ.10.45 కోట్లతో ఎంఎస్ ఎంఇ పార్క్ శంకుస్థాపన అనంతరం రాపాకలో రూ.2.20 కోట్లతో సిమెంటు రోడ్లు, వెల్‌నెస్ సెంటర్, రైతులకు విత్తనాల పంపిణీ, త్రాగునీటి సరఫరా యూనిట్‌లను ప్రారంభించారు.

అనం తరం సభా వేదిక వద్దకు చేరుకుని ఆముదాల వలస నియోజకవర్గానికి చెందిన బెల్లాన త్రినాధరావుకు 2,28,900 కొంచాడ రాజారావు 38,402 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. కూటమి పాలన రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన సభలో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. తాను నేటికి కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రెండేళ్లు పూర్తయిందని అలాంటి రోజున తనకు ప్రత్యేకమైన రాపాక గ్రామం రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్నికల హామీలను పూర్తి చేసుకుంటూ ప్రజారంజక పాలన చేరువ చేస్తూ దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. ఫించనులు, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం పథకం, అన్నదాత సుఖీభవ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయుక్తంగా నిలచాయని అన్నారు. వలసలు వెళ్ళే జిల్లా రూపుమాపి వలసలు వచ్చే జిల్లాగా శ్రీకాకుళంను మార్చుతామని రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ఇప్పటికే లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చామని, వి.ఆర్.గూడెం ఏం.ఎస్.ఏం.ఈ పార్కులో సైతం మంచి కంపెనీలు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.

ఉత్తరాంధ్రను.. ఉత్తమాంధ్రగా మార్చే భోగాపురం విమానాశ్రయంకు మన జిల్లా తక్కువ దూరం లోనే ఉన్న నేపథ్యంలో ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని అన్నారు. ఈ రెండేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేశామని రైల్వే జోన్, శ్రీకాకుళం నుండి తిరుపతికి రైలు, నేరడి ప్రాజెక్ట్, కేంద్రీయ విద్యాలయ, పొందూరు ఖాదీకి జిఐ ట్యాగ్, ఇంకా అనేకం ఉన్నాయని అన్నారు.

భవిష్యత్‌లో శ్రీకాకుళం నుండి హైదరాబాద్, వారణాశి, గుజరాత్, చెన్నైలకు సైతం రైళ్లు నడిపే ఆలోచన ఉన్నట్టు స్పష్టం చేశారు. పొందూరు ప్రజల కోరిక మేరకు హంసఫర్, ప్రశాంతి రైళ్ల పొందూరు స్టేషన్‌లో సైతం ఆగేలా తన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తున్న నేపథ్యంలో వైసిపి మళ్ళీ దానిని చిందరవందర చెయ్యాలని చూస్తోందని ప్రజలు మళ్ళీ వాళ్ళకు అవకాశం ఇవ్వకూడదని అన్నారు.


విశాఖ స్టీల్ ప్లాంట్ ఘటన దురదృష్టకరమని తెలిపిన రామ్మోహన్ నాయుడు మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు పూర్తిగా ఆదుకొనే బాధ్యత తీసుకున్నామని అన్నారు. మెగా డీఎస్సీపై కూడా ఆ పార్టీ నేతల్లో ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వాటిని నిశితంగా గమనించి తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

## బాలికపై బాలుడు అత్యాచారం

**చంద్రగిరి, జూన్ 9 ప్రభాతవార్త:** 8 ఏళ్ళ బాలికపై 16 ఏళ్ళ బాలుడు అత్యాచార ఘాతుకానికి పాల్పడిన దుర్ఘటన మంగళవారం తిరుపతి జిల్లా చంద్రగిరిలో చోటు చేసుకున్నది. స్థానిక ఓ కాలనీకి చెందిన బాలికను అదే కాలనీకి సమీపంలోని కాలనీకి చెందిన ఓ బాలుడు గంజాయి మత్తుకు బానిసై అత్యాచారానికి ఒడిగట్టాడు. బాలిక తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు తిరుపతి రుయాకు తరలించారు. బాలిక అత్యాచారానికి గురైనట్లు వైద్యులు వెళ్ళడించడంతో బాధిత బాలిక తల్లిదండ్రులు నిందితుడిని ప్రశ్నించగా అసభ్యపదజాలంతో దూషించి, మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ బెదిరించినట్లు తెలిసింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సిఐ సురేష్‌కుమార్ హుటాహుటిన స్పందించి నిందితుడిని అరెస్ట్ చేసి, ఫోక్సో కేసు నమోదు చేశారు. కేసు విచారణ చేస్తున్నారు. బాలికపై అత్యాచార ఉదంతం సామాజిక మాధ్యమాలలో వెలుగు చూడటంతో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ స్పందించారు. బాధిత కుటుంబాన్ని ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా చంద్రగిరి పోలీసుల ద్వారా వాస్తవాలను తెలుసుకుని బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని ఓదార్పునిచ్చారు.

పబ్లిసిటీ స్టంట్లు... రహదారుల్లో ఫీట్లు



# ఇంధనం ఆదా.. ధనం వృధా

**ఏలూరు, జూన్ 9 ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో:** "రెడీ.. స్టార్ట్... కెమెరా... యాక్షన్... మన ప్రతినిధి గేటు దాటగానే ఒక కెమెరా మాన్ సిద్ధంగా ఉన్నాడు.. అక్కడ మిస్ అయితే యూ టర్న్‌లో రెండు కెమెరాలు పెట్టాను, అక్కడ కూడా క్వాలిటీ మిస్ అయితే జీబ్రా క్రాసింగ్ పక్కనే 4కే కెమెరాలతో ఇద్దరు రెడీగా ఉన్నారు.. అక్కడా అనుకున్నట్టు రాకపోతే డ్రోన్ కెమెరా ఎలాగు పైనుంచి కవర్ చేస్తుంది." ఇదేమైనా సినిమా షూటింగా... ఇన్ని కెమెరాలు ఎందుకు బుజ్జే అని తనికెళ్ళ భరణి మాదిరి అమాయకంగా అడగవద్దు.. ఇంధనం ఎలా పొదుపు చేయడంలో లక్షలాదిమందికి ఆదర్శం కావాలి.. అధిష్టానానికి అర్థమవ్వాలి. అదేంటీ ఆ రెండు కిలోమీటర్లు కారు మీద పోతే ఖర్చు రెండొందలు కూడా అవ్వదు కదా ఇపుడు ఈ షూటింగ్ ఖర్చు పదివేల పైమాటే కదా అంటే.. అదంతే. చదవడానికి హాస్యంగానో, ఆశ్చర్యంగానో అనిపించినా జరుగుతున్నది అదే. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు మే నెలలో ఈ తంతు మొదలైంది. ఇది ఏ ఒక్క పార్టీనో, ప్రదేశంలోనో కాదు దేశమంతా ఇదే నడుస్తుంది. సోషల్ మీడియాలో నాయకుల, ఉన్నతాధికారుల వాల్స్ మీద, రీల్స్ లోనూ, స్టేటస్‌లోనూ ఇవే ఇపుడు హల్చల్ చేస్తున్నాయి. వేలు ఖర్చు చేసైనా వందల రూపాయుల ఇంధనం మిగులుస్తున్నారు. అధిష్టానం దగ్గర అధిక స్కోరు కొట్టేయడానికా అన్నట్టు మొన్నటికిమొన్న ఓ మంత్రి వర్షంలో సైతం సైకిలు తొక్కుతూ పారాహుషార్ అంటూ రయ్యిన వెళ్ళిపోతున్నారు పాపం ఆ వీడియో కవర్ చేయడానికి కెమెరామెన్‌లు నానా యాతన పడినట్లు సమాచారం. ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో ఓ జిల్లా స్థాయి అధికారిణికి సైకిలు తొక్కుతుండగా అదుపుతప్పి తృటిలో ప్రమాదం తప్పగా, మరొక ఉన్నత శాఖ మంత్రి చుట్టూ జనాన్ని పెట్టుకుని హడావిడిగా సైకిల్ తొక్కి ఆర్భాటం చేసారు.

**ఇంధన పొదుపు పేరుతో ప్రచార ఆర్భాటం?:** ఇంధన పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంచాలనే ఉద్దేశంతో సైకిల్ యాత్రలు నిర్వహించడం అభినందనీయమైన చర్యే. అయితే, ఇటువంటి కార్యక్రమాలు వాస్తవ ఫలితాలను సాధించడంపై దృష్టి పెట్టకుండా ప్రచార సాధనాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది ప్రజాప్రతినిధులు, అధికారులు సైకిళ్లు తొక్కుతూ ఫోటోలకు పోజులివ్వడం, ఆ చిత్రాలను విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల అసలు లక్ష్యం కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకరోజు సైకిల్ తొక్కడం ద్వారా ఇంధన వినియోగంలో గణనీయమైన మార్పు రాకపోయినా, ప్రజల్లో స్ఫూర్తిని నింపే నిరంతర చర్యలు చేపడితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. ఇంధన పొదుపు కోసం ప్రజలను ప్రోత్సహించాలంటే ప్రభుత్వాలు ప్రజా రవాణాను మరింత బలోపేతం చేయడం, సైకిల్ ట్రాక్‌ల నిర్మాణం, పాదచారులకు అనుకూలమైన మౌలిక వసతులు కల్పించడం, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతీకాత్మక కార్యక్రమాలు సందేశాన్ని చేరవేయడంలో ఉపయోగపడతాయి. అయితే అవి కేవలం కెమెరాల ముందే పరిమితమైతే ప్రజల్లో ఆశించిన స్థాయిలో విశ్వాసాన్ని కలిగించలేవు. ప్రచారానికి మించి ఆచరణకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఇంధన పొదుపు ఉద్యమం నిజమైన ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటుంది. ఇంధన పొదుపు పేరుతో నిర్వహించే కొన్ని ప్రచార కార్యక్రమాల కోసం వినియోగించే వనరులు, ఖర్చు చేసే నిధులు, మీడియా ప్రచారం, భద్రతా ఏర్పాట్లు, వాహనాల రాకపోకలు వంటి అంశాలను పరిశీలిస్తే, ఇంధన వ్యయం కంటే కార్యక్రమానికి అయ్యే వ్యయమే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

## తిరుమల సమాచారం



## కల్పవృక్ష వాహనంపై వేణుగోపాలస్వామి

**తిరుమల, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లా కార్వేటినగరంలో రుక్మిణి- సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి వైభవాలతో కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం స్వామి కాళీయమర్ధనుడి అలంకారంలో కల్పవృక్ష వాహనంపై విచ్చేసి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. గ్రామ వీధుల్లో స్వామివారి వాహనసేవ అత్యంత వైభవోపేతంగా సాగింది. వాహనం ముందుగా భక్తబృందాలు చెక్కభజనలు, కోలాటాలు నిర్వహిస్తూ గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. మంగళవాయిద్యాల నినాదాల మధ్య స్వామివారి ఊరేగింపు కనులపండువగా సాగగా, భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ చెంగల్రాయులు, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## బంగారుగాజు అప్పగింత

**తిరుమల, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఓ భక్తుడు పోగొట్టుకున్న బంగారు గాజును టిటిడి సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు. కుప్పం భక్తుడు గణేశ్ తిరుమలలో గదిని పొందిన తరువాత ఖాళీచేసి అప్రమత్తంగా సుమారు రెండు లక్షల విలువైన బంగారు గాజును మరచిపోయాడు. టిటిడి సిబ్బంది గుర్తించి తిరిగి అప్పగించారు. పద్మావతి ఏరియాలో సన్నిధానం గది నంబర్ 9లో లభించిన ఈ బంగారు ఆభరణాన్ని భక్తుడికి పద్మావతి సూపరింటెండెంట్ డి.భాస్కర్, మేనేజర్ కామేష్ సిబ్బంది, సెక్యూరిటీ అధ్వర్యంలో అందజేశారు. భక్తుడు టిటిడి ఉద్యోగులకు, పారిశుద్ధ్యం సిబ్బందికి విజిలెన్స్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 5 లక్షలకు చేరిన యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** యోగాంధ్ర 2026 రిజిస్ట్రేషన్లు ఐదు లక్షలకు చేరుకున్నాయి. ఈ నెల 7 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా 3 రోజుల వ్యవధిలోనే ఐదు లక్షలకు చేరుకోవడం విశేషం. తొలి రోజు 25వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. సోమవారం నుంచి ఈ సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. యోగాసనాల్లో కోటి మందిని భాగస్వాములను చేయాలని సిఎం చంద్రబాబు జారీ చేసిన ఆదేశాలు అనుసరించి యోగాంధ్ర పోర్టల్ ద్వారా ఈ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం కనిపిస్తోన్న సానుకూల వాతావరణం ప్రకారం త్వరలోనే కోటి మంది పేర్లు యోగాంధ్ర పోర్టల్ లో నమోదు కాబోతున్నాయి. రాష్ట్రంలో అత్యధికంగా గుంటూరు జిల్లాలో 98వేల మంది పేర్లు నమోదు చేసుకున్నారు. ఆ తరువాత నెల్లూరు, నంద్యాల, కర్నూలు, పల్నాడు జిల్లాలో ఎక్కువ మంది పేర్లు నమోదయ్యాయని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. యోగా అసోసియేషన్ల ద్వారా, గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా, ఇతర మద్దతుల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.

**లక్ష్యానికి మించి ట్రైనర్ల పేర్లు నమోదు:** యోగాంధ్ర కార్యక్రమానికి యోగా మాస్టర్ ట్రైనర్లలో 5,600 మంది పేర్లు నమోదు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ సంఖ్య ఇప్పటికే 6,939కు చేరుకోవడం గమనార్హం. వైఎస్సార్ కడప జిల్లాలో 412, అనకాపల్లి 379, అనంతపురం 342, కర్నూలు జిల్లాలో 310 మంది యోగా మాస్టర్ ట్రైనర్ల పేర్లు యోగాంధ్ర పోర్టల్‌లో నమోదయ్యాయి. వాస్తవానికి ప్రతి జిల్లాకు 200 మంది చొప్పున పేర్లు నమోదుచేయించాలని ప్రభుత్వం జిల్లాలకు సూచించింది. మరోవైపు యోగా ట్రైనర్ల కేటగిరిలో 2.5 లక్షల మందిని చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఇప్పటికే 1.88 లక్షల మంది పేర్లు యోగాంధ్ర పోర్టల్ లో నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 9,013 మంది తమ పేర్లు నమోదు చేయించుకున్నారు. ప్రభుత్వం ఖరారుచేసిన ప్రణాళికలు అనుసరించి జిల్లాల్లో యోగాసనాల కార్యక్రమాలు, థీమ్ బేస్డ్, రకరకాల పోటీలు, ఇతర కార్యక్రమాలు యధావిధిగా జరుగుతున్నాయి.




## 21న యోగాంధ్రకు బాబా రాందేవ్

● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఈ నెల 21న జరిగే రాష్ట్ర స్తాయి యోగాంధ్ర 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పతంజలి రాందేవ్ బాబాను ఆహ్వానించినట్లు రాష్ట్ర, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే 25 వేల మందిని గ్రూపులుగా విభజించి రాందేవ్ బృందానికి చెందిన వారితోపాటు వివిధ యోగా అసోసియేషన్ల ప్రతినిధులు ఆసనాలు వేయిస్తారని చెప్పారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి యోగా అండ్ నేచురోపతి ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, ఆయుష్ అధికారులు మర్యాదపూర్వకంగా హారిద్వార్ వెళ్లి బాబా రాందేవ్‌ను నేరుగా ఆహ్వానించబోతున్నారని తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ, జిల్లాల వారీగా పురోగతి, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఈ నెల 21న రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. వీరు కూడా యోగాసనాలు చేస్తారని చెప్పారు. రాందేవ్ రాకతో యోగాకు మరింత ప్రాచుర్యంపెరుగుతుందని యోగాంధ్ర ఖ్యాతిని పెంచుతుందని వెల్లడించారు.

### విజయవాడకు వచ్చిన రాందేవ్ ప్రతినిధులు!

యోగాంధ్ర కర్యాక్రమానికి రాందేవ్ హాజరువతుండడంతో సన్నాహక ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం ఆయన ప్రతినిధుల బృందం విజయవాడకు చేరుకుంది. ఈ బృందం మంగళగిరిలోని రాష్ట్ర ఆర్యోగ కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ యోగాంధ్ర 2026 కింద రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాల గురించి రాందేవ్ బృందానికి వివరించారు.

యోగాంధ్ర 2026 కింద చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని రాందేవ్ బృందం కొనియాడింది.

# ఎంపానల్ ద్వారా ముడి పదార్థాల కొనుగోలు

● రైస్‌మిల్లర్ల సమావేశంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి



**తిరుమల, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి నూతనంగా ప్రవేశపెడుతున్న ఎంపానల్ వ్యవస్థ ద్వారా ముడి పదార్థాల కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలను మరింత పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఈ విధానం ద్వారా భక్తులకు అందించే అన్నప్రసాదం నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అన్న ప్రసాదాల నాణ్యతపై భక్తుల ప్రశంసిస్తున్నారు. వేంకటేశ్వరస్వామివారి దర్శ నార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు అందించడమే ప్రధాన లక్ష్యమని అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ఉద్ఘాటించారు. తిరుమలలో పద్మావతి అతిథి గృహం సుధర్మ సమావేశ మందిరంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన రైస్, దాల్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ముడి దినుసుల సరఫరాలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఇటీవల భక్తుల నుంచి నిర్వహించిన అభిప్రాయ సేకరణలో దాదాపు 98 శాతానికి పైగా భక్తులు గతంతో పోల్చితే ప్రస్తుతం అందిస్తున్న అన్నప్రసాదం రుచి, నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని పేర్కొన్నారని తెలిపారు. సోమవారం రాత్రి రైస్ మిల్లర్లు స్వయంగా అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకోగా, అధిక శాతం మంది భక్తులు అన్నప్రసాద నాణ్యత, రుచిపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. అభిప్రాయ సేకరణలో కొందరు భక్తులు అన్నప్రసాదంతో పాటు అదనంగా పప్పును కూడా వడ్డిస్తే మరింత బాగుంటుందని సూచించారని తెలిపారు. ఈ సూచనను సానుకూలంగా పరిగణించి, అందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆదేశించారు. టిటిడికి అవసరమైన వివిధ రకాల పప్పు దినుసులను కూడా దాల్ అసోసియేషన్ ద్వారా సరఫరా చేసే అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. టిటిడి నియమ నిబంధనలకు అనుగుణంగా భక్తులకు అత్యుత్తమ నాణ్యత గల ఆహార పదార్థాలు అందించే దిశగా విధివిధానాలు రూపొందిస్తున్నామని అదనపు ఇఒచెప్పారు. ఈ సమావేశంలో వేర్ హౌజ్ డిప్యూటీ ఇఒ పద్మావతి, ప్రొక్యూర్‌మెంట్ విభాగాధిపతి ఉమాశంకర్, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి కెఎల్‌ఎన్ శాస్త్రి, రైస్‌మిల్లర్లు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



## తాజా పండ్ల అలంకరణలో గంగమ్మ అభయం

**తిరుపతి, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర అనంతరం నాల్గవ మంగళవారం తాజా పండ్ల అలంకరణలో అభయ మిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకము జరిపించారు. అలంకరణ దాతలు జితేంద్ర, రావూరి వెంకటస్వామి, కంచి లోకనాద రెడ్డి కుటుంబం సహకారముతో గంగమ్మను ఆలయాన్ని వివిధ రకాల పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఆలయ ఇఒ ఎ.జయకుమార్, సభ్యులు భక్తులకు దర్శనం చేయించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### మరు పొంగళ్ళుతో గంగమ్మ ఆలయం సందడి



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మరు పొంగళ్ళు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన భక్తులు పొంగళ్ళు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. కళాకారులు వివిధ పురాణ, జానపద, ఆధ్యాత్మిక పాత్రల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నేరేళ్లమ్మ ఆలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర గంగమ్మ ఆలయం వరకు ఘనంగా సాగింది. ఆలయ పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్ ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి కళాకారులు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, కళాకారులు, రామకృష్ణారెడ్డి, భాస్కరాచారి, మేకల గంగయ్య, సిద్ధవరం వెంకటాద్రి, వాసుదేవ రెడ్డి, కన్నప్ప గారి కేశవులు, చంద్రబాబు నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్

# 1800 233 2447

**విజయవాడ, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో లింగ నిర్ధారణకు సంబంధించిన ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ జి వీరపాండియన్ వెల్లడించారు. ఆడ శిశువుల సంరక్షణ, మహిళా భ్రూణ హత్యల నివారణ కోసం అమలులో ఉన్న ప్రీకన్సెప్షన్ అండ్ ప్రీనాటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 233 2447 నెంబరును ప్రారంభించిందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భంలో ఉన్న శిశువు ఆడా, మగా అని చెప్పడం, తెలుసుకోవడం, అడగడం, ప్రోత్సహించడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.

అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ చేయడం, ప్రకటనలు ఇవ్వడం, మధ్యవర్తిత్వం చేయడం వంటి చర్యలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలు, ఆడ శిశువు అని తెలుసుకుని గర్భస్రావాలు చేయించడం, పిసి అండ్ పియన్‌డిటి చట్టం అమలులో ఉల్లంఘనలు వంటి విషయాలపై పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదులు చేయొచ్చని తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదునూ గోప్యంగా పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ముక్కోణపు సిరీస్‌లో భారత్-ఎ శుభారంభం



తిలక్, రుతురాజ్ సూపర్

**దంబుల్లా:** శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్-ఎ శుభారంభం చేసింది. ఉత్కంఠ భరిత పోరులో అతిథ్య శ్రీలంక-ఎపై 8 పరుగుల స్వల్ప తేడాతో గెలుపొందింది. 49వ ఓవర్‌లో అర్షద్ ఖాన్ అద్భుత బౌలింగ్‌లో శ్రీలంకను కట్టడి చేశాడు. రెండు వికెట్లతో పాటు ఓ రనౌట్‌తో గెలుపును భారత్ వైపు మరల్చాడు. ఒత్తిడిలోనూ అద్భుత లైన్ లండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసిన అర్షద్ కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చాడు.

టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన భారత్-ఎ ఆరంభంలో తడబడింది. స్టార్టింగ్‌లో వరుసగా బౌండరీలు బాదుతూ ఊపుమీద కనిపించిన వైభవ్.. కేవలం 12 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(2) కూడా నిరాశపరచడంతో భారత్-ఎ 16 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ప్రియాన్స్ ఆర్య(32 బంతుల్లో 32) క్రీజ్‌లో ఉన్నంత సేపు ధాటిగా ఆడాడు. బంతికో పరుగు చొప్పు 32 రన్స్ చేశాడు. కానీ దురదృష్టవశాత్తూ 13వ ఓవర్ వద్ద రనౌట్ కావడంతో భారత్ 69 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

**కెప్టెన్ తిలక్, రుతురాజ్ క్లాస్**

ఈ దశలో రుతురాజ్ గైక్వాడ్(114 బంతుల్లో 101; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు)తో కెప్టెన్ తిలక్ వర్మ(97 బంతుల్లో 60; 2 ఫోర్లు, ఓ సిక్స్) జతకూడిన తర్వాత ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకున్నారు. పిచ్ కండిషన్స్ అర్థం చేసుకుంటూ మొదట్లో కాస్త నెమ్మదిగా బ్యాటింగ్ స్టార్ట్ చేసిన రుతురాజ్.. ఆ తర్వాత కెప్టెన్ తిలక్ వర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను బిల్డ్ చేశాడు. స్కోరును చూస్తుండగానే 100, 150, 200 దాటించారు. శ్రీలంక బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ రుతురాజ్ సెంచరీ పూర్తి చేశాడు. నాలుగో వికెట్‌కు 150 పరుగుల భారీ భాగస్వామ్యం అందించి అవుటయ్యాడు. కాసేపటికే అద్భుతమైన హాఫ్ సెంచరీతో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ కూడా మొహమ్మద్ షిరాజ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయి వెనుదిరిగాడు.

**స్లాగ్ ఓవర్లలో సూర్యాంశ్, బదోనీ మెరుపులు**

స్లాగ్ ఓవర్లలో ఆయూష్ బదోనీ(18 బంతుల్లో 24), సూర్యాంశ్ షెడ్జ(14 బంతుల్లో 26) లంక బౌలర్లపై బ్యాట్ ఝులిపించారు. ఈ ఇద్దరూ వేగంగా ఆడుతూ స్కోరు బోర్డును పరిగెత్తించారు. దీంతో భారత్-ఎ నిర్ణీత 50 ఓవర్లు ముగిసేసరికి 6 వికెట్లు కోల్పోయి 277 పరుగులు చేసింది.

**ఆరంభంలో లంకేయుల అదుర్స్**

278పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన శ్రీలంక-ఏ48.5ఓవర్లలో 269 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ అవిష్క ఫెర్నాండో(45), ఫస్ట్ డౌన్ సదీర సమరవిక్రమ(46) రాణించారు. కెప్టెన్ సహన్ అరాచ్చిగే(72 బంతుల్లో 74) ధాటిగా ఆడుతూ లంకకు గెలుపు ఆశలు కలిగించారు. ఈ దశలో కంబోజ్ అద్భుత బంతితో సహన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి చేయడంతో లంక మిడిలార్డర్ పూర్తిగా చేతులెత్తేసింది. వనుజా సహన్ మెరుపులతో లంక విజయానికి చేరువయింది.

చివరి రెండు ఓవర్లలో పది పరుగులు చేయాల్సిన దశలో అర్షద్ ఖాన్ మ్యాచ్ స్వరూపాన్నే పూర్తిగా మార్చేశాడు. ఒత్తిడిలోనూ అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేసిన అర్షద్.. ఆ ఓవర్లో కేవలం ఒక్కటంటే ఒక్క పరుగు మాత్రమే ఇచ్చి.. 2 కీలక వికెట్లు పడగొట్టడంతో పాటు ఒక రనౌట్ చేసి లంక పతనాన్ని శాసించాడు. దీంతో భారత్-ఎ జట్టు 8 పరుగుల తేడాతో సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది.

# 24 యేళ్ల నిరీక్షణకు తెరపడేనా?

**హాట్ ఫేవరెట్లలో ఒకటిగా బ్రెజిల్ *గ్రూప్-సిలో గట్టి పోటీ *ప్రమాదకర జట్టుగా మొరాకో**

*ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న మెగా ఈవెంట్ రానే వచ్చింది. రేపటి నుంచి సాకర్ ప్రపంచకప్ ఆరంభం కానుంది. ఆడుతున్నది 48 జట్లే అయినా... మిలియన్ల మంది చూపంతా దీనిపైనే. జూలై 19 వరకు ఈ సాకర్ సంబరం ఫుట్‌బాల్ అభిమానులను ఉర్రూతలూగించనుంది. ఫిఫా ప్రపంచకప్‌లో పలు మేటి జట్లున్నా అందరి చూపు సాంబా టీమ్‌పైనే.అత్యధికంగా 5సార్లు సాకర్ ప్రపంచకప్‌ను బ్రెజిల్ అందుకుంది. చివరిసారి 2002లో ప్రపంచకప్ విజేతగా నిలిచింది. దాదాపు 24 ఏళ్లుగా బ్రెజిల్ ను ట్రోఫీ ఊరిస్తోంది. ఈసారి సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని సాంబా టీమ్ ఫోకస్ పెట్టింది.*



(వార్త క్రీడా విభాగం)

ఫిఫా ప్రపంచకప్ గ్రూప్-సిలో బ్రెజిల్ జట్టు పోటీపడుతోంది. ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో ఆసక్తికర గ్రూపుల్లో ఇది ఒకటి. అయిదుసార్లు ఛాంపియన్ బ్రెజిల్ ఇందులో ఉండడమేకారణం. గ్రూస్-సిలోని మిగతా జట్లు మొరాకో, హైతి, స్కాట్లాండ్. 2022లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన మొరాకోను తక్కువ అంచనా వేయలేం. కూనలు స్కాట్లాండ్, హైతి కూడా తమదైన రోజున సంచలనాలు సృష్టించగలవు.

ఫిఫా ర్యాంకింగ్స్ ఆరో స్థానంలో ఉన్న బ్రెజిల్.. గ్రూపులో హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నది. అయితే ఈసారి ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీలో బ్రెజిల్ కష్టపడాల్సి వచ్చింది. మెగా టోర్నీకి అర్హత సాధిస్తుందా లేదా అన్న అనుమానాల నేపథ్యంలో.. కోచ్ మార్పు ఆ జట్టుకు ఎంతో మేలు చేసింది. కార్లో అన్సెలోటి బాధ్యతలు స్వీకరించాక.. ఆఖరి నాలుగు క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల్లో మూడు గెలిచిన బ్రెజిల్ ప్రపంచకప్‌నకు అర్హత సాధించింది. జట్టు ప్రపంచకప్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేస్తుందని అభిమానులు ఆశలు పెట్టుకున్నారు.

**స్టార్ అట్రాక్షన్‌గా నెయ్‌మార్**

మార్కినోస్ సారథ్యంలోని బ్రెజిల్ గ్రూపులో అగ్రస్థానంలో నిలిచేఅవకాశాలు మెండుగా ఉన్నాయి. బలమైన జట్టుగా ఎదిగిన మొరాకో నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశముంది. హైతి, స్కాట్లాండ్‌ల నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురు కాకపోవచ్చు. అయితే టోర్నీ ముంగిట స్టార్ ఆటగాడు నెయ్‌మార్ గాయపడడం ఆ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బే. తొలి కొన్ని మ్యాచ్‌లకు నెయ్‌మార్ అందుబాటులో ఉండడం లేదు. అయినా బ్రెజిల్ యువ ఆటగాళ్లతో కళకళలాడుతోంది. విన్సియస్ జూనియర్, మార్కినోస్, నెయ్‌మార్, రాఫినా, ఎండ్రిక్, మార్టినెలిబ్రెజిల్ జట్టులో కీలక ఆటగాళ్లు. ప్రస్తుత ప్రపంచకప్‌లో సాంబా జట్టు ఎక్కువ మంది యువ ఆటగాళ్లతో బరిలో దిగుతున్నా.. అభిమానుల ఆశలు మాత్రం వెటరన్ స్టార్ నెయ్‌మార్‌పైనే ఉన్నాయి.

**మొరాకో నుంచి అసలు పోటీ**

మొరాకో ప్రమాదకర జట్టుగా ఎదిగింది. 2018 వరకు నాలుగుసార్లు మాత్రమే ప్రపంచకప్‌నకు అర్హత సాధించిన మొరాకో... 2022లో అంచనాలను తలకిందులు చేస్తూ సంచలన ప్రదర్శనతో ఆశ్చర్యంలో ముంచెత్తింది. క్వార్టర్‌ఫైనల్లో బలమైన పోర్చుగల్‌కు షాకిస్తూ.. సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. ఫిఫా ప్రపంచకప్‌లో సెమీస్ చేరిన తొలి ఆఫ్రికా జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈసారి కూడా క్వాలిఫికేషన్‌లో మెరుగైన ప్రదర్శన చేసి, గ్రూప్ విజేతగా నిలిచిన మొరాకోపై మంచి అంచనాలే ఉన్నాయి. మొరాకో జట్టులో అచ్రాఫ్ హాకిమి, బ్రహీమ్ దియాజ్, సొఫ్యాన్ అమ్రాబాత్ కీలక ఆటగాళ్లుగా ఉన్నారు.

## ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20లకు టీమిండియాలో కీలక మార్పు

# సిరాజ్ ఔట్, ప్రసిద్ధ్ కృష్ణ ఇన్





**ముంబై:** ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్ కోసం ప్రకటించిన టీమిండియా జట్టులో కీలక మార్పు జరిగింది. హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ మహ్మద్ సిరాజ్‌కు విశ్రాంతి కల్పించింది. అతని స్థానంలో టీ20లకు ప్రసిద్ధ్ కృష్ణను ఎంపిక చేసింది. సుదీర్ఘ అంతర్జాతీయ సీజన్ ముందున్న నేపథ్యంలో సిరాజ్‌పై వర్క్‌లోడ్ తగ్గించేందుకు అతనికి విశ్రాంతి కల్పించినట్లు బీసీసీఐ వెల్లడించింది. రెండు సిరీస్‌లకు సిరాజ్ స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణ ఆడనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా, తిలక్ వైస్ కెప్టెన్‌గా జట్టును ముందుకు నడిపించనున్నారు.యువఆటగాళ్లకు అవకాశం దక్కింది.

**షెడ్యూల్ విడుదల**

ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ కూడా విడుదలైంది. జూన్ 26న ఐర్లాండ్‌తో మొదటి టీ20 మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూన్ 28న రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. ఐర్లాండ్ పర్యటన ముగిసిన వెంటనే జూలై 1 నుంచి ఇంగ్లాండ్‌తో అసలైన సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో భాగంగా ఇంగ్లాండ్ జట్టుతో టీమిండియా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది.

**భారత పూర్తి జట్టు**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ.

# ఆసీస్ ఓపెన్ టైటిల్‌పై సింధూ ఫోకస్



**సిడ్నీ:** ఈ సీజన్లో అయిదు నెలలు పూర్తయినా భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధూ టైటిల్ సాధించడంలో విఫలమవుతోంది. సింగపూర్, థాయ్‌లాండ్ ఓపెన్లలో క్వార్టర్స్‌లో ఓడిన సింధు.. ఇండోనేసియా ఓపెన్లో రెండో రౌండ్లో ఇంటిముఖం పట్టింది. దీంతో మంగళవారం ప్రారంభమైన ఆసీస్ ఓపెన్లో మరోసారి టైటిల్ కోసం సింధు బరిలో దిగుతోంది.

ఈ టోర్నీలో ఆమె ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో లూసియా కాస్టిల్లో (పెరూ)తో సింధూ తలపడనుంది. మరో తొలి రౌండ్ పోరులో హాన్ గ్జియాన్ (చైనా)తో ఇషారాణి బారువా పోటీపడనుంది. చియాన్ (చైనీస్ తైపీ)తో తన్వీ శర్మ.. ఒకుహార (జపాన్)తో అన్మోల్.. వాంగ్ లింగ్ (మలేసియా)తో ఆకర్షి కశ్యప్ పోటీపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో మో జాకీ (ఇండోనేసియా)తో ప్రణయ్, జస్టిన్ హో (మలేసియా)తో కిరణ్ జార్జ్ తొలి రౌండ్ మ్యాచ్‌లు ఆడతారు. పురుషుల డబుల్స్‌లో హరిహరన్ అర్జున్, అచ్యుతాదిత్య రావుఅర్జున్ రెడ్డి, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిలతనీషా క్రాస్టో జోడీ ఈ టోర్నీలో తలపడతాయి.

# ఒత్తిడిలోనే పసిడి, వెండి ఫ్యూచర్లు స్పాట్‌గోల్డ్ ఔన్స్‌కు 4300 డాలర్లు




**న్యూఢిల్లీ,జూన్ 9:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ కఠిన ద్రవ్య విధానాన్ని కొనసాగించే అవకాశాలను పెంచుతున్న నేపథ్యంలో సమీప కాలంలో బంగారం ధరలు ఒత్తిడిలోనే కొనసాగే అవకాశం ఉందని కోటక్ సెక్యూరిటీస్ అంచనావేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో పశ్చిమ ఆసియాలో భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గినప్పటికీ, పెట్టుబడిదారులు ఇప్పుడు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు మరియు ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశంపై దృష్టి సారించారు. మంగళవారం స్పాట్ గోల్డ్ ఔన్సుకు 4,300 డాలర్లకు పైగా స్థిరంగా కొనసాగింది. ముడి చమురు ధరలు తగ్గడం, ఇంధన ఆధారిత ద్రవ్యోల్బణ ఆందోళనలు సడలడం బంగారానికి మద్దతు ఇచ్చాయి. అమెరికా కార్మిక మార్కెట్ బలంగా ఉండటంతో డాలర్ మరియు ట్రెజరీ బాండ్ యీల్డ్స్ పెరిగాయి. ఫెడ్ వడ్డీ రేట్లను ఎక్కువ కాలం ఉన్నత స్థాయిలో కొనసాగించే అవకాశాలపై అంచనాలు బలపడ్డాయి. ప్రస్తుతం మార్కెట్లు డిసెంబర్‌లో వడ్డీ రేటు పెంపుకు సుమారు 70 శాతం అవకాశాన్ని అంచనా వేస్తున్నాయి.కోటక్ సెక్యూరిటీస్ ప్రకారం, ఎంసీఎక్స్ గోల్డ్ ఆగస్టు ఫ్యూచర్స్‌కు రూ.1,53,649 వద్ద కీలక మద్దతు ఉంది. ఈ స్థాయి కంటే దిగువకు పడితే ధరలు రూ.1,53,092 వరకు, ఆ తర్వాత రూ.1,51,290 వరకు తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, పైస్థాయిలో రూ.1,55,451 వద్ద ప్రతిఘటన ఉండగా,తదుపరి ప్రతిఘటన స్థాయిలు రూ.1,56,008 మరియు రూ.1,57,810గా ఉన్నాయి. స్పాట్ గోల్డ్‌కు ఔన్సుకు 4,296.5 డాలర్లు, 4,274.8 డాలర్లు, 4,204.8 డాలర్ల వద్ద మద్దతు ఉండగా, 4,366.5 డాలర్లు, 4,388.2 డాలర్లు, 4,458.2 డాలర్ల వద్ద ప్రతిఘటన కనిపిస్తుందని తెలిపింది. వెండి ధరలు మెరుగైన మార్కెట్ సెంటిమెంట్ కారణంగా ఔన్సుకు 68 డాలర్లకు పైగా చేరాయి. మద్దతు స్థాయిలు బలహీనపడితే వెండి ధరలు కూడా ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని కోటక్ సెక్యూరిటీస్ హెచ్చరించింది. స్పాట్ సిల్వర్‌కు 67.18 డాలర్లు, 66.43 డాలర్లు, 64.01 డాలర్ల వద్ద మద్దతు ఉండగా, 69.60 డాలర్లు, 70.35 డాలర్లు, 72.77 డాలర్ల వద్ద ప్రతిఘటన ఉండొచ్చునిఅంచనావేసింది. ఎంసీఎక్స్ సిల్వర్ జూలై ఫ్యూచర్స్‌కు రూ.2,42,937, రూ.2,40,928, రూ.2,34,422 వద్ద మద్దతు స్థాయిలు ఉండగా, రూ.2,49,442, రూ.2,51,452, రూ.2,57,958 వద్ద ప్రతిఘటన స్థాయిలున్నట్లు అంచనావేసింది.

## ధరల పెంపుతోనే ఆయిల్ కంపెనీలకు నష్టాల రికవరీ

**న్యూఢిల్లీ, జూన్ 9:**పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన ఇంధన కొరత వల్ల చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఈ 78 రోజుల్లో ఎదురయిన రూ.1.23 లక్షలకోట్ల భర్తీకోసం కేంద్రం పెట్రోలు,డీజిల్‌పై సుంకాలను రద్దుచేసింది. కస్టమర్లపై ఎక్కువ భారం పడకుండా ముందు ఆయిల్‌కంపెనీలకు ఈ సుంకాల రద్దుతో కొంతమేర నష్టం రికవరీచేసిందనినిపుణులు పేర్కొంటున్నారు. గతనెల చివరినాటి వరకూ ఉన్న డేటానుచూస్తే ఆయిల్‌మార్కెటింగ్ కంపెనీలు రోజుకు రూ.600 కోట్లమేర నష్టం భరిస్తున్నట్లు తేలింది. నాలుగుసార్లు పెట్రోలు, డీజిల్‌ధరలు పెంచడంవల్ల ఈ నష్టం కొంతమేర భర్తీ అయిందని తెలుస్తోంది. పెట్రోడీజిల్ ధరలను పెంచడంవల్లనే ఎదురవుతున్న రూ.1.23లక్షల కోట్లనష్టాన్ని భర్తీచేయగలిగామని పెట్రోలియం కార్యదర్శి సుజాత శర్మ అన్నారు. ఇంధన ధరలు పెంపునకు ముందు రోజుకు రూ.1000 కోట్లు నష్టం ఓఎంసిలు ఎదుర్కొన్నట్లు తేలింది. మేచివరివారంలోనే ఇంధన ధరలను లీటరుకు రూ.2.7 చొప్పున పెంచింది. ఈచర్య మార్కెటింగ్‌కంపెనీల నష్టాలను 44శాతం మేర తగ్గించగలిగింది. నాలుగుదశలుగా మే 15,19,23,25 తేదీల్లో పెట్రోలు డీజిల్‌లపై ధరలు పెంచారు.హార్ముజ్‌లో సమస్యలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్నా భారత్ ఇంధన సరఫరాకు ఎలాంటి ఇబ్బందులువేలని సుజాత శర్మ వెల్లడించారు. ఫిబ్రవరి8 నుంచి ప్రారంభం అయిన పశ్చిమాసియా ఉద్రిక్తతలవల్ల భారత్‌లో వివిధ రంగాలపై ప్రభావం పడిందన్నారు. అయితేప్రభుత్వ చర్యలవల్ల నష్టాల భారం రోజుకు రూ.750క ఓట్లకు తగ్గాయని అన్నారు. ఇక గ్యాస్‌సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరాఘాటంగా పెంచాలని ఆయిల్‌కంపెనీలకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

# టెక్నాలజీ,బ్యాంకింగ్ షేర్ల మద్దతు లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, జూన్ 9:** అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, ముడి చమురు ధరల తగ్గుదల, బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్లతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు మంగళవారం తిరిగి లాభాల బాట పట్టాయి.ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 93 డాలర్ల దిగువకు చేరింది. దీంతో ద్రవ్యోల్బణం, భారత దిగుమతి వ్యయాలపై ఉన్న ఆందోళనలు తగ్గాయి.ప్రపంచ మార్కెట్లలో టెక్నాలజీ షేర్లు కోలుకోవడంతో పెట్టుబడిదారుల సెంటిమెంట్ మెరుగుపడింది. మరోవైపు, విదేశీ కరెన్సీ నిధుల సమీకరణకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫారెక్స్ స్వాప్ కార్యాచరణ బ్యాంకింగ్ రంగానికి ఊతమివ్వడంతోబ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లలో కొనుగోళ్లు పెరిగాయి.

రోజంతా లాభాల్లో ట్రేడైన మార్కెట్లో సెన్సెక్స్ 394.50 పాయింట్లు పెరిగి 73,918.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 119.10 పాయింట్లు లాభపడి 23,242.10 వద్ద స్థిరపడింది. గత రెండు సెషన్లలో నిఫ్టీ 1.25 శాతం క్షీణించింది. నిఫ్టీ పెరుగుదలకు ప్రధానంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.11, ఐసీఐసీఐ బ్యాంక్ 1.98, యాక్సిస్ బ్యాంక్ 1.92 షేర్లు మద్దతు ఇచ్చాయి.బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 1.24 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.39 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈలో 2,782 షేర్లు లాభపడగా, 1,423 షేర్లు నష్టపోయాయి. 207 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. విదేశీ మారక మార్కెట్లో రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలహీనపడింది. రూపాయి విలువ డాలర్‌కు 95.41 వద్ద ట్రేడైంది.ఎంసీఎక్స్‌లో ఆగస్టు 2026 గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు 0.01 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,54,789కు చేరాయి. అమెరికా 10 ఏళ్ల బాండ్ యీల్డ్ 4.558 శాతానికి చేరింది.బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.74 డాలర్లు లేదా 1.85 శాతం తగ్గి 92.51 డాలర్లకు చేరింది.

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరు 5.25 పెరిగిది. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ కంపెనీలో 0.30 వాటా కొనుగోలు చేసింది. యాపిల్ ఐఓఎస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్లు ప్రకటించడంతో రెడింగ్టన్ షేరు 4.69 పెరిగింది.ఆయే ఫైనాన్స్ 15మిలియన్ డాలర్ల వరకు ఎన్సీడీల ద్వారా నిధుల సమీకరణకు అనుమతి ఇవ్వడంతో షేరు 8.68 ఎగిసింది. జేఎన్కే ఇండియా యూఏఈ సంస్థ నుంచి రూ.100300 కోట్ల మధ్య విలువైన భారీ ఆర్డర్ పొందడంతో 15.70 లాభపడింది.

గ్రాసిమ్ ఇండస్ట్రీస్ కర్ణాటకలో లయోసెల్ ఫైబర్ సామర్థ్య విస్తరణకు రూ.3,094 కోట్ల పెట్టుబడి ప్రకటించడంతో 1.49పెరిగింది. అవాంటెల్‌కు డీఆర్డీవో నుంచి రూ.9.94 కోట్ల ఆర్డర్ లభించడంతో 4.35 పెరిగింది.


వీఏ టెక్ వాబాగ్ యూఏఈలో అజ్మాన్ సెవేజ్ బయోరిఫైనరీ ప్రాజెక్టు కాంట్రాక్టు దక్కించుకోవడంతో 2.72లాభపడింది. హెక్సాగన్ న్యూట్రిషన్ ఐపీఓకు భారీ స్పందన లభించింది. జూన్ 9 సాయంత్రం 4:25 గంటల వరకు ఈ ఇష్యూకు 52.89 రెట్లు సబ్‌స్క్రిప్షన్ నమోదైంది. మొత్తం 2.16 కోట్ల షేర్లకు గాను 114.24 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. షేరు ధర బ్యాండ్‌ను రూ.4245 మధ్య నిర్ణయించారు.

## భారత్ ఆర్థికవృద్ధి 6.4శాతం మాత్రమే: ఫిట్చ్ రేటింగ్స్

**ముంబయి,జూన్ 9:** అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ ఫిట్చ్ రేటింగ్స్ భారత్ జిడిపి వృద్ధిరేటును తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.7 నుంచి 6.4శాతంగా మాత్రమే ఉంటుందని తెలిపింది.అమెరికా ఇరాన్ యుద్ధం ఆర్థికవ్యవస్థను కొంతమేర ఒత్తిడికి గురిచేసిందని, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో ఆర్థికవృద్ధి మందగమనంతో ఉందని ఫిట్చ్ వెల్లడించింది. 2027 ఆర్థికసంవత్సరంలో కూడా 7.4శాతంనుంచి తగ్గుతుందని అంచనావేసింది.ధరల పెరుగుదల,వాస్తవరాబడుల్లో కోత, వినియోగదారుల వ్యయంలో క్షీణత వంటివి కొంతకారణం అయ్యాయి. జిడిపి వృద్ధి 2027లో 6.4శాతంగా మాత్రమే ఉంటుందని ఫిట్చ్ అంచనావేసింది. దేశీయ డిమాండ్ ఒక్కటే వృద్ధికి ఆస్కారంగా నిలిచింది. దిగుమతులు తగ్గినట్లయితే ఆర్థికవృద్ధి పెరుగుదలకు కొంత దోహదంచేసినట్లవుతుంది. బాహ్య డిమాండ్‌నుంచి వచ్చే వృద్ధికూడా కొంతమేర జిడిపికి కీలకం అవుతుందని ఫిట్చ్ రేటింగ్స్ తన జూన్ గ్లోబల్ ఎకనమిక్ ఔట్‌లుక్‌లో వెల్లడించింది.గతవారంలో ఆర్‌బిఐ కూడా భారత్ వృద్ధిరేటును ప్రస్తుత ఆర్తిక సంవత్సరంలో 6.6శాతంగ ఆమాత్రమే ఉంటుందని వెల్లడించింది. ద్రవ్యోల్బణం కూడా 5.1శాతంగా పెరుగుతుందని తెలిపిన సంగతి తెలిసిందే.కేవలం పశ్చిమాసియా ఉద్రిక్తతలవల్లనే ఇంధన ధరలు ఇటీవలి కాలంలో 4నుంచి 5శాతంవరకూ పెరిగాయని,దీనివల్ల ధరల పెరుగుదల ఆర్థిక వృద్ధికి బ్రేకులు వేసినట్లు అభిప్రాయపడింది.వినియోగ వ్యయం పెరిగితే, ఇంధన ధరలు కొంతమేర సద్దుమణిగిన పక్షంలో పెట్టుబడులు పెరిగి వృద్ధిరేటు6.7శాతంగా ఉంటుందని అంచనావేసింది. 2029 ఆర్థికసంవత్సరానికి మాత్రం 6.4శాతం వృద్ధి ఉండవచ్చని కూడా ఫిట్చ్ రేటింగ్స్ ప్రకటించింది.

## రూపాయి స్థిరీకరణ చర్యలతో 65 బిలియన్ డాలర్ల రాక

**ముంబయి,జూన్9:**రిజర్వుబ్యాంకు ఇటీవలికాలంలో రూపాయి కట్టడికి చేపట్టిన కార్యాచరణ కారణంగా భారత్‌కు 55నుంచి 65 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరిగాయని తెలుస్తోంది. రూపాయి స్థిరీకరణతోపాటు దేశ చెల్లింపుల సమతుల్యతను మిగులులోకి తీసుకురావడంద్వారా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నదని ఎస్‌బిఐ రీసెర్చి నివేదిక ఉటంకించింది. ఆర్బీఐ సమన్వయంతో చేపట్టిన కార్యా చరణతో రూపాయి స్థిరపడిందని, డెట్‌మార్కెట్‌కు ఊతం ఇచ్చిందని, విదేశీ మూలధన వనరులు స్థిరంగా సమకూరేవిధంగా ఆర్బీఐ చర్యలు ఉన్నాయని ఎస్బీఐ ఎకోరాప్ నివేదికలో ఉటంకించింది. చూన్‌నెల మానిటరీ పాలసీ సమీక్షను చూస్తే ఆర్బీఐ విదేశీ మూలధన వనరులు సమీకరించడానికి అనేక చర్యలు చేపట్టింది. పెట్టుబడులపరిమితులను పెంచింది. దీనివల్ల దేశ బ్యాలెన్స్‌ఆఫ్ పేమెంట్స్ పటిష్టం అయినట్లు ఎస్‌బిఐ నివేదికలో ప్రస్తావించింది. రాయితీలతోకూడిన ఫోరెక్స్ స్వాప్‌వల్ల విదేశీ వాణిజ్య రుణాలకు ప్రోత్సాహకాలు కూడా ఇచ్చినట్లయింది. బ్యాంకులు కూడా మూడు, ఐదేళ్లకాలానికి ఎఫ్‌సిఎన్ఆర్ బి డిపాజిట్లుసేకరించుకునేందుకు వెసులుబాటు ఇచ్చింది. 55నుంచి 65బిలియన్‌డాలర్ల రాకవల్ల 2027 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ వ్యవస్థలోకి డిపాజిట్ల వృద్ధి మరింత పెరుగుతుందనిఎకోరాప్ నివేదికలో ప్రస్తావించింది. 14.5 నుంచి 15వాతం వరకూ డిపాజిట్ల వృద్ధి ఉంటుంది.




## ఒక్కరోజులోనే ఈక్విటీలనుంచి 4566.03 కోట్ల ఎఫ్‌పిఐలు వెనక్కి!



**ముంబై, జూన్ 9:** భారతీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు వరుసగా పదో ట్రేడింగ్ రోజున పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రభుత్వ సెక్యూరిటీల పెట్టుబడి పరిమితులపై సడలింపులు ప్రకటించినప్పటికీ, మంగళవారం ఒక్కరోజే ఎఫ్‌పీఐలు రూ.4,566.03 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.ఇక దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు మాత్రం కొనుగోళ్లను కొనసాగిస్తూ రూ.6,159.48 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు. జూన్ నెలలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐలు రూ.56,384 కోట్ల మేర నికరంగా పెట్టుబడులను ఉపసంహరించుకోగా, 2026 సంవత్సరంలో మొత్తం విక్రయాల విలువ రూ.2.81 లక్షల కోట్లకు చేరింది.2026లో ఫిబ్రవరి నెల మినహా ప్రతి నెలలోనూ ఎఫ్‌పీఐలు భారతీయ షేర్లను నికరంగా విక్రయించారు. జనవరిలో రూ.35,962 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతో రూ.22,615 కోట్ల పెట్టుబడులు పెట్టారు. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ మార్కెట్లలో రిస్క్ పెరగడంతో ఎఫ్‌పీఐలు మళ్లీ విక్రయాల బాట పట్టారు. మార్చిలో రికార్డు స్థాయిలో రూ.1.18 లక్షల కోట్ల ఈక్విటీలను విక్రయించగా, ఏప్రిల్‌లో రూ.60,847 కోట్ల మేర వాటాలను అమ్మేశారు.ఇదిలా ఉండగా, భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడదారుల ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు రాష్ట్ర అభివృద్ధి రుణపత్రాల్లో పెట్టుబడి పరిమితులను ఇటీవల ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14